

తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌ను బతికిద్దాం

- దోకాబాజీ పార్టీలను పాతరేద్దాం : సీఎల్పీ నేత భట్టివిక్రమార్క

నవతెలంగాణ - హసన్ పర్తి/హన్మకొండ చౌరస్తా

నాలుగున్నర కోట్ల ప్రజల ఆకాంక్షను బతికించి తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని మళ్లీ అధికారంలోకి తీసుకువచ్చి బతికించుకోవాలని సీఎల్పి నేత మల్లు భట్టివిక్రమార్క పిలుపునిచ్చారు. హాత్ సే హాత్ జోడీ భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్ర సోమవారం ఎల్కతుర్తి మండలం బావుపేట మీదుగా హసన్ పర్తి మండలం ఎల్లాపుర్ శివారు నుండి ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఎల్లాపూర్ బస్టాండులో కాంగ్రెస్ నాయకులు భట్టివిక్రమార్క గజమాలతో సత్కరించి డప్పు చప్పుళ్లతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బస్టాండులో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి భట్టి పూలమాల వేసి టీపీసీసీ రూపొందించిన భూరక్షక్ పోర్టల్ ను ప్రారంభించారు. అనంతరం హసన్ పర్తి బస్టాండులో ఏర్పాటు చేసిన రోడ్ షోలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పేదప్రజల కళ్ళల్లో ఆనందం చూడొచ్చన్నారు. పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ పథకాలే పేదల బతుకులు భారోసానిస్తున్నాయన్నారు. బీఆర్ఎస్, బీజేపీలు అధికారంలోకి వచ్చిన తరువాతే పేదల బతుకులు రోడ్డున పడ్డాయి అన్నారు. మిగులు బడ్జెట్ లో ఉన్న తెలంగాణను అప్పులపాలు చేసిన ఘనత బీఆర్ఎస్ ది కాదా అని ప్రశ్నించారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాతనే పెట్రో డీజిల్, వంట గ్యాస్ ధరలను పెంచడంతో పెదాలపైనిత్యావసర వస్తువుల భారం పెరగలేదా అని దుయ్యబట్టారు. కెసిఆర్ పేదలకు ఇచ్చిన హామీల ఏమయ్యాయని ప్రశ్నించారు. తెలంగాణ వస్తె దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానన్నాడు అని దళితుడికి మూడెకరాల, ఇంటికి ఉద్యోగం, దళిత బంధు ఏమయ్యాయి అని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తె నిరుద్యోగ భృతి, స్వంత స్థలంలో ఇల్లు కట్టుకుంటే రూ.5 లక్షల ఆర్థిక సహాయం, ధరణి పోర్టల్ ఎత్తివేసి భూసమస్యలు లేకుండా ప్రతి రైతుకూ ఇబ్బందులు లేకుండా చేస్తామని భట్టి హామీ ఇచ్చారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో అధికారంలో ఉన్న పార్టీలను బొందపెట్టి తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ కు పట్టం కట్టాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాయిని రాజేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి నమిండ్ల శ్రీనివాస్, చుంచు రవీందర్, మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, కాంగ్రెస్ నాయకులు ఇనిగాల వెంకట్రామిరెడ్డి, వరద రాజేశ్వరరావు, సర్పంచ్ లు చిర్ర సుమలత విజయ్, జోరుక పూల, అరెల్లి వెంకటస్వామి, తిరుపతి, చంటి రెడ్డి, మొగిలి, సురేష్, రామ్రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తపట్నాయక్

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా/హన్మకొండ/సుబేదారి

ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తపట్నాయక్ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా వ్యాప్తంగా విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశాలు నిర్వహించారు. అనంతరం వివిధ పాఠశాలలను జిల్లా అధికారులు సందర్శించారు. జీపీఎస్ లష్కరబజార్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలను కలెక్టర్ సందర్శించి మాట్లాడారు. పాఠశాల చక్కటి అభివద్ధిలో కొనసాగుతుందని జిల్లావ్యాప్తంగానే కాకుండా దేశవ్యాప్తంగా ఈ పాఠశాల అభివద్ధి ప్రశంసించబడుతుందని అన్నారు. అంకితభావంతో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ సిబ్బందిని అభినందించారు. వార్షికోత్సవం ఘనంగా నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. పాఠశాల అవసరాలు ఏవైనా ఉంటే పరిష్కరిస్తామని తెలిపారు. సమగ్ర అభివద్ధిని సాధించి అన్ని అంశాల్లో ప్రథమ స్థానం పొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉప్పలయ్య కమ్యూనిటీ మొబిలైజేషన్ కోఆర్డినేటర్, బోయినపల్లి రాధా పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులు పరిష్కరించాలి

హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి లో వస్తున్న ధరకాస్తులను ఆలస్యం చేయకుండా వెంటనే పరిశీలించి పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సంభందిత జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లాలోని వివిధ శాఖలకు సంబంధించి వచ్చిన దరఖాస్తులను అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణితో కలిసి కలెక్టర్ స్వీకరించారు. వీటిపై తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆయా శాఖల అధికారులకు సూచించారు. ప్రజావాణి లో మొత్తం 72 ధరకాస్తులు వచ్చాయని తెలియజేశారు. టుబిహెచ్‌కే డిస్ట్రిక్ట్ నోడల్ ఆఫీసర్ -05, ఏసీపీ కాజిపేట్ -01, ఏడి సర్వే ల్యాండ్ రికార్డ్ -01, కమిషనర్ జిడబ్ల్యుఎంసీ-07, తదితర శాఖల నుంచి దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. డీఎంహెచ్ఓ సాంబశివ రావు, ఎస్‌సి కార్పొరేషన్ ఈడి మాధవిలత, మార్కెటింగ్ అధికారి సురేఖ, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి : జిల్లా ఎస్పి

నవతెలంగాణ-భూపాలపల్లి

శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యత ఇవ్వాలని బాధితులకు అండగా ఉంటూ ఫిర్యాదుల పై వెంటనే చట్ట పరంగా చర్యలు తీసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి జె సురేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం లో ప్రజాదివాస్ సందర్భంగా జిల్లాలోని వివిధ మండలాల నుండి వచ్చిన 13 పిర్యాదులను ఎస్పీ స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పోలీసు శాఖ పరిధి ప్రతి అంశాన్ని చట్ట పరిదిలో పరిష్కరించడంతో పాటు బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు. బాధితులకు ఖచ్చితంగా న్యాయం జరుగుతుందని భరోసా కల్పించారు. చట్టవ్యతిరేకంగా వ్యవహరిస్తూ, శాంతిభద్రతల పరిస్థితులకు భంగం కలిగించేవారి పట్ల, మహిళలకూ వ్యతిరేకంగా జరిగే నేరాల పట్ల చట్ట పరంగా కఠినంగా వ్యవహరించాలని పోలీసు అధికారులను ఆదేశించారు.

వినతులకు సత్వరమే పరిష్కారం : ఐటీడీఏ పీఓ అంకిత్

నవతెలంగాణ-ఏటురునాగారం ఐటిడిఏ

ఐటీడీఏ పరిధిలోని గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి వారిని అభివద్ధి చేసేందుకు కషి చేస్తున్నట్లు ఐటీడీఏ పీఓ అంకిత్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయంలో గిరిజన దర్బార్‌లో వినతులను స్వీకరించారు. మంగపేట మండలం మల్లూరు నర్సింహస్వామి గుట్ట కింద గల ప్రాంతంలో నాయకపోడు తెగలము తాము, తల్లిదండ్రులు, పూర్వికులు జీవించామని, మాకు చెందిన భూములకు తమకు ఇప్పించాలని గిరిజన రైతులు పెద్ద సతీష్, పుల్లయ్య, రామారావు, ఆదినారాయణ పీఓను వేడుకున్నారు. తనకు ఆసరా పింఛన్ మంజూరు అయ్యిందని, ఎంపీడీఓ కార్యాలయంలో తప్పుడు బ్యాంక్ అకౌంట్ నంబర్ ఇవ్వడం వల్ల ఆసరా పింఛన్ డబ్బులు అకౌంట్‌లో జమ కావడం లేదని, సరైన అకౌంట్ నంబర్ ఇచ్చినప్పటికీ పింఛన్ పడటం లేదని బాధితుడు పూనెం బాబు విన్నవించారు. ఫోరం ఫర్ గుడ్ అవర్నెస్ అను సంస్థ అడవులు అంతరించిపోవడం వల్ల వర్షాలు రావడం లేదని, వాతావరణం దెబ్బతింటుందని పోడు భూములకు పట్టాలు ఇవ్వొద్దని హైకోర్టులో కేసువేసిందని, దానిని సవాల్ చేస్తూ తుడుందెబ్బ పిల్‌వేసి పోడు భూములకు పట్టాలు ఇవ్వడం వల్ల జరిగే లాభాలను కోర్టుకు వివరించామని, అందుకు అయిన ఖర్చు రూ.45వేలు ఇప్పించాలని పీఓను తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కబ్బాక శ్రావణ్‌కుమార్ తెలిపారు. గోవిందరావుపేట మండలం బాలాజీనగర్ గ్రామ రైతులకు చెందిన భూముల్లో గిరివికాస్ పథకం కింద బోరు మంజూరు చేయాలని 2019-20లో ఆర్జి పెట్టుకున్నామని, గ్రౌండ్ వాటర్ సర్వే కూడా చేశారని, ఇప్పటి వరకు బోరు మంజూరు చేయలేదని రైతులు భూక్య సేవానాయక్, లాకవత్ వినోద్, భూక్య విమల, సమ్మక్క, లాకవత్ స్వాతి, భూక్య అమర్‌సింగ్, భూక్య బొందమ్మ, బాదావత్ శీల, పాడ్య రాజు, నాగరాజు, రాజు కోరారు. కన్నాయిగూడెంమండలంలో వివిధ గ్రామాల్లో గిరివికాస్ పథకం ద్వారా వ్యవసాయ బోర్లకు ఆన్‌లైన్, సర్వేలు జరిగాయని, వెంటనే బోర్లు నిర్మించాలని, అలాగే బోర్లు వేసి విద్యుత్ మోటార్లు ఇవ్వని వారు 9 మంది ఉన్నారని, వారికి కూడా బోర్లు ఇవ్వాలని తుడుందెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడెం బాబు పీఓను కోరారు. ఐలాపురం గ్రామపంచాయతీకి మంచినీటి సౌకర్యం కోసం కరెంటు లైన్ ఇప్పించాలని మంచినీరు లేక 45 కుటుంబాలు ఇబ్బంది పడుతున్నాయని సర్పంచ్ మల్లేల రాజేశ్వరి, మాజీ సర్పంచ్‌మల్లెల లక్ష్మయ్య పీఓకు విన్నవించారు. ఐటీడీఏ పరిధిలో ఉపాధి కల్పించాలని మంగపేట మండలం చెరుపల్లి గ్రామానికి చెందిన అన్నెబోయిన పద్మ పీఓను వేడుకున్నారు. భర్త మతి చెందాడని, కుటుంబ భారంగా మారిందన్నారు. గిరివికాస్ కింద గత ఏడాది ఫిబ్రవరిలో దరఖాస్తు చేసుకున్నానని ఇప్పటి వరకు బోరు మంజూరు ఇవ్వలేదని, బోరువేయాలని వాజేడు మండలం క్రిష్టాపురం గ్రామానికి చెందిన యాలం చిట్టిబాబు, పూనెం లకుమయ్య వేడుకున్నారు. గిరిజన దర్బార్‌లో వచ్చిన వినతులు పరిశీలించి ఆయా సెక్టార్ అధికారుల ద్వారా పరిష్కరించే విధంగా చూస్తామని పీఓ అన్నారు. 19 దరఖాస్తులను పరిశీలించి గిరిజనల సమస్యను తీర్చేవిధంగా దష్టి పెడుతామన్నారు. కార్యక్రమంలో డీడీ పోచం, ఎస్ఓ రాజ్‌కుమార్, ఈఈ హేమలత, పీహెచ్ఓలు భారతి, రమణ, డిప్యూటీడీఎంహెచ్ క్రాంతి, సీడీపీఓ హేమలత, ఏఓ దామోదరస్వామి తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక



1 హన్మకొండ,వరంగల్, జయశంకర్, ములుగు, జనగామ, మహబూబాబాద్

మంగళవారం 25 ఏప్రిల్ 2023

గుండె పోటుతో విలేకరి తల్లి మృతి

నవతెలంగాణ - హసన్ పర్తి

హసన్ పర్తి మండల సీనియర్ విలేకరి అహ్మద్ తల్లి నూర్జహాన్ (75) సోమవారం తెల్లవారు జామున గుండె పోటుతో మృతి చెందింది. మృతుని కుటుంబానికి పలువురు రాజకీయ పార్టీల నాయకులు, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ కమిటీ మెంబర్లు, మండల విలేఖరులు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. నూర్జహాన్ మృతి వారి కుటుంబానికి తీరని లోటని పేర్కొన్నారు.

హన్మకొండలో వడగండ్లతో భారీ నష్టం

- 21,040 ఎకరాల్లో దెబ్బతిన్న పంటలు
- నాలుగురోజులపాటు వడగండ్లు
- వాతావరణ శాఖ ప్రకటన, రైతుల్లో ఆందోళన



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయప్రతినిధి

వచ్చే నాలుగురోజులు రాష్ట్రంలో పలుచోట్ల వడగండ్ల వర్షాలు పడే అవకాశాలున్నట్లు వాతావరణ శాఖ ప్రకటించింది. ఇప్పటికే ఉమ్మడి వరంగల్ జిల్లాలో శని, ఆదివారాల్లో పలు జిల్లాల్లో వడగండ్ల వర్షాలు కురియడంతో వరి, మొక్కజొన్న, మామిడి, కూరగాయల పంటలు, ఉద్యాన వనాలకు తీరని నష్టం వాటిల్లింది. తాజాగా వాతావరణ శాఖ ప్రకటనతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శనివారం అర్ధరాత్రి కురిసిన వడగండ్ల వర్షాలకు హన్మకొండ జిల్లాలో పలు పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. 30-40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశమున్నట్లు వాతావరణ శాఖ ప్రకటించడంతో ఉద్యానపంటలు సాగు చేస్తున్న రైతులు ముఖ్యంగా మామిడి రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. శనివారం అర్ధరాత్రి కురిసిన వడగండ్లకు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం రాశులు తడిసిపోయాయి. పలు రహదారులపై ఆరబోసిన ధాన్యం కొట్టుకుపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారు. హన్మకొండ జిల్లాలో శనివారం అర్ధరాత్రి కురిసిన వడగండ్ల వర్షాలకు 19 వేల 230 మంది రైతులు 21 వేల 40 ఎకరాల్లో వివిధ పంటలను నష్టపోయారు. ఇందులో ప్రధానంగా వరి, మొక్కజొన్న, మామిడి, కూరగాయలు దెబ్బతిన్నాయి. జిల్లాలోని భీమదేవరపల్లి, ధర్మసాగర్, ఎల్కతుర్తి, హసన్‌పర్తి, కమలాపూర్, కాజీపేట, వేలేరు, పరకాల, శాయంపేట, దామెర, నడికూడ మండలాల్లో పంటలకు అపార నష్టం సంబవించింది. జిల్లాలో వరి 11 వేల 32 మంది రైతులు 11 వేల 362 ఎకరాల్లో నష్టపోయారు. మొక్కజొన్నకు సంబంధించి 7 వేల 444 మంది రైతులు 8 వేల 466 ఎకరాల్లో నష్టం జరిగింది. మామిడికి సంబంధించి 706 మంది రైతులు 1,128 ఎకరాల్లో మామిడితోటలకు నష్టం వాటిల్లింది. కూరగాయల సాగుకు సంబంధించి 48 మంది రైతులు 84 ఎకరాల్లో రైతులు నష్టపోయారు.

మండలం	వరి		మొక్కజొన్న		మామిడి		కూరగాయలు		మొత్తం	
	రైతులు	విస్తీర్ణం	రైతులు	విస్తీర్ణం	రైతులు	విస్తీర్ణం	రైతులు	విస్తీర్ణం	రైతులు	విస్తీర్ణం
భీమదేవరపల్లి	30	55	0	0	211	320	0	0	241	375
ధర్మసాగర్	50	35	10	8	35	39	0	0	95	82
ఎల్కతుర్తి	1861	1362	87	64	143	162	12	7	2103	1595
హన్మకొండ	0	0	0	0	0	0	0	0	0	0
హసన్‌పర్తి	401	596	165	192	38	60	4	3	608	851
ఐనవోలు	0	0	0	0	0	0	0	0	0	0
కమలాపూర్	1591	2126	864	940	206	395	0	0	2661	3461
కాజీపేట	0	0	0	0	10	30	0	0	10	30
వేలేర్	70	60	22	20	150	18	0	0	107	98
ఆత్మకూరు	619	830	721	1070	18	40	14	61	1372	2001
దామెర	1045	838	1101	1135	8	12	18	13	2172	1998
నడికూడ	2335	2270	1827	2195	18	39	0	0	4180	4504
పరకాల	1675	1835	539	990	4	13	0	0	2218	2838
శాయంపేట	1355	1355	2108	1852	0	0	0	0	3463	3207
మొత్తం	11032	11362	7444	8466	706	1128	48	84	19230	21040

'బీఆర్ఎస్ 49,50 డివిజన్ల కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం'



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

రాయల్ గార్డెన్స్‌లో సోమవారం బీఆర్ఎస్ 49, 50 డివిజన్ల కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. శాసనమండలి డిప్యూటీ స్పీకర్ ఎమ్మెల్సీ బండ ప్రకాష్, చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్ పాల్గొని మాట్లాడారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలను అందిస్తున్నామన్నారు. గల్లీలకొచ్చి ముసలి కన్నీళ్లు కారుస్తున్న బీజేపీ నాయకులను దీటుగా ఎదుర్కోవాలి అని అన్నారు. 40 సంవత్సరాల గుడిసె వాసుల కలను సీఎం కేసీఆర్ సాకారం చేశారన్నారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లవలసిన బాధ్యత మన పై ఉన్నది అని అన్నారు. అమిత్ షా ఢిల్లీ నుంచి వచ్చి తెలంగాణకు ఏమైనా ఇస్తాడు అనుకుంటే ఉన్న ముస్లింల రిజర్వేషన్ రద్దు చేస్తాం అనడం దురదష్టకరం అన్నారు. కేంద్ర ప్రభుత్వం రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఇస్తామని చెప్పి పీఓహెచ్‌ను ఇస్తాం అంటున్నదని అన్నారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులను ఇవ్వడం లేదన్నారు. తెలంగాణకు ఒక్క మెడికల్ కాలేజీ ఇవ్వలేదని, ఐటిఐఆర్ ప్రాజెక్టును రద్దు చేశారు అని అన్నారు. తెలంగాణలో అమలు అవుతున్న పథకాలు అనేక రాష్ట్రాలలో అమలు చేస్తున్నారన్నారు. టీఎస్ఐపాస్‌ను భారత పరిశ్రమిక రంగంలో ఉపయోగిస్తున్నారు అని అన్నారు. అన్ని రాష్ట్రాల్లో పవర్ హాలిడేస్ ఉన్నాయన్నారు. 24గంటల నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తున్నా ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని అన్నారు. ఎల్ఐసి వంటి లాభాలు ఆర్జించే సంస్థలను ఆదాని అంబానీల కు అప్పగిస్తున్నారన్నారన్నారు. కిషన్ రెడ్డి కేంద్ర మంత్రి ఐనప్పటికి కేంద్రం నుంచి రాష్ట్రానికి రూపాయి తీసుకురాలేదు అన్నారు. బీజేపీ నాయకులకు బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని అడిగే అర్హత లేదు అని అన్నారు. అబద్దాలు వల్లించే అమిత్ షా మాటలు నమ్మే పరిస్థితిలో తెలంగాణ ప్రజాలు లేరు అని అన్నారు. దేశ ప్రజలు కేసీఆర్ నాయకత్వన్నీ కోరుకుంటున్నారన్నారు. సీఎం కేసీఆర్, కుటుంబ సభ్యుల పై సీబీఐ ఈడీ లను ఉసిగొల్పుతున్నారన్నారు. 40 సంవత్సరాల నుండి వ్యాగన్ ఫ్యాక్టరీ కావాలని డిమాండ్ చేస్తుంటే దేవాదాయశాఖ భూములను కేంద్ర ప్రభుత్వానికి అప్పగిస్తే ఇప్పటి వరకు పనులు ప్రారంభించలేదు అన్నారు. ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్, లైబ్రరీ చైర్మన్ అజీజ్ ఖాన్ గారు, కూడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి,మైనార్టీ కమిషన్ సభ్యులు దర్శన్ సింగ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తాళ్ల పెల్లి జనార్ధన్ గౌడ్, కార్పొరేటర్లు ఏనుగుల మానస రాంప్రసాద్, నెక్కొండ కవిత కిషన్, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి : కలెక్టర్ భవేశ్ మిశ్రా



నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఇల్లందు క్లబ్ హౌస్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలకు సంబంధించిన 95 దరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యతతో వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పెండింగ్ సమస్యలకు ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని సూచించారు. సిపిఓ కె.శామ్యూల్ డి ఆర్‌డిఓ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

క్షేత్రస్థాయి పునర్ పరిశీలన

జిల్లాలో డబుల్ బెడ్ రూం ఇండ్ల కేటాయింపు పై వచ్చిన 18 అభ్యంతరాలను క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టిన తరువాత ఇండ్ల కేటాయింపు పై తదుపరి నిర్ణయం తీసుకుంటామని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు. పేద ప్రజలు ఆత్మగౌరవంతో జీవించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం పూర్తి చేసి 100శాతం సబ్సీడితో పూర్తి ఉచితంగా అర్హులైన పేదలకు అందిస్తున్నామని తెలిపారు. జిల్లాలో నిర్మాణం పూర్తి చేసుకున్న 544 ఇండ్లను పారదర్శకంగా పంపిణీ చేస్తున్నామని, లాటరీ ద్వారా ఎంపిక చేసిన లబ్ధిదారుల జాబితా నోటీస్ బోర్డుపై ఏప్రిల్ 13 న అతికించి అభ్యంతరాలకు ఏప్రిల్ 21 వరకు గడువు ఇచ్చామని తెలిపారు. జిల్లాలో గడువు ముగిసే నాటికి జాబితాలో ఉన్న 18లబ్దిదారులపై అభ్యంతరాలు వచ్చాయని అన్నారు. సదరు అభ్యంతరాల పై క్షేతస్థాయి పూర్తి స్థాయిలో పునర్ పరిశీలన చేపట్టిన పిదప 18 ఇండ్ల కేటాయింపు పై తదుపరి నిర్ణయం తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.

ఏప్రిల్ 30 లోపు దరఖాస్తు చేసుకోవాలి

ఏప్రిల్ 30 లోపు భూపాలపల్లి పట్టణంలో నిర్మిస్తున్న మరో 416 డబుల్ బెడ్ రూం ఇండ్ల కోసం మీ సేవా ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు. పేద ప్రజలు ఆత్మగౌరవంతో జీవించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం పూర్తి చేసి 100% సబ్సీడితో పూర్తి ఉచితంగా పేదలకు అందిస్తున్నామని తెలిపారు. భూపాలపల్లి పట్టణంలో నిర్మాణంలో ఉన్న మరో 416 ఇండ్లను పూర్తి పారదర్శకంగా పంపిణీ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని, ఆ ఇండ్ల కోసం ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకోని వారు మీ సేవా ద్వారా ఏప్రిల్ 30 లోపు దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 2020 కంటే ముందు డబుల్ బెడ్ రూం ఇండ్ల దరఖాస్తు చేసుకున్న వారు రశీదు తో స్థానిక మున్సిపల్ కార్యాలయంలో పేరు నమోదు చేసుకోవాలని, రశీదు లేని పక్షంలో నూతనంగా మీ సేవా ద్వారా ఏప్రిల్ 30 లోపు దరఖాస్తు చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

దేశానికి ఆదర్శం తెలంగాణ రాష్ట్రం

- నేడు జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ ప్లీనరీ సభ : ఎమ్మెల్యే గండ్ర



నవతెలంగాణ-భూపాలపల్లి

అభివద్ధి సంక్షేమంలో లే తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రమణారెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఏర్పడ్డ టి.ఆర్.ఎస్ రాష్ట్రం సాధించుకున్నాక రాష్ట్రాన్ని అనేక రంగాల అభివద్ధి చేయడం జరిగిందన్నారు. దేశంలో ఉన్న ప్రతిపక్షాలు బలంగా లేనందున జాతీయ రాజకీయాల్లో వెళ్లడానికి టీఆర్ఎస్ బిఆర్ఎస్‌గా మారిందని అన్నారు. ఏప్రిల్ 27న హైదరాబాదులో పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని నేడు భూపాలపల్లి నియోజకవర్గంలో ఏ ఎస్ఆర్ గార్డెన్‌లో సుమారు 3,500 మందితో ప్రతినిధుల సభను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ మహాసభల్లో దేశ రాష్ట్ర, సంక్షేమ పథకాల విషయంలో చర్చించుకోవడం జరుగుతుందని అన్నారు. అనేక రాజకీయ తీర్మానాలు చేసి ఆమోదించుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. 25న జరిగే ప్రతినిధుల సభకు నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయిలలో పండగ వాతావరణంలా జండా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. అనంతరం ఉదయం 10 గంటలకు జిల్లా కేంద్రం ఏఎస్ఆర్ గార్డెన్‌లో జరిగే టీఆర్ఎస్ ప్లీనరీ మహాసభలకు పార్టీ నాయకులు ప్రజాసంఘాల నాయకులు,జెడ్పిటిసి ఎంపీటీసీ సర్పంచ్ పీ ఏ సిఎస్ చైర్మన్లు మండల పార్టీ అధ్యక్షులు, అందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ చైర్ పర్సన్ ఎస్ వెంకటరాణి సిద్దు, జెడ్పి వైస్ చైర్ పర్సన్ కళ్లెపు శోభ రఘుపతిరావు, బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్, ఎంపీపీ మండల లావణ్య విద్యాసాగర్ రెడ్డి, జిల్లా నాయకులు బ్యాతరాజ్ సాంబమూర్తి, గడ్డం కుమార్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి

మొగుళ్ళ పల్లి : రైతులు పండించిన వరి ధాన్యాన్ని విక్రయించడానికి ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గండ్ర రమణారెడ్డి అన్నారు. సోమవారం మండలకేంద్రంతో పాటు, కొరికిషాల గ్రామాల్లో పిఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు.రైతులు పండించిన పంటను దళారులకు అమ్మద్దని సూచించారు. ప్రభుత్వం గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు.వడ్లలో తేమ శాతం లేకుండా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని సూచించారు. అనంతరం మండలంలోని పిడిసిల్ల గ్రామంలో సర్పంచ్ నైనకంటి ప్రభాకర్ రెడ్డి తన తండ్రి నైనకంటి రంగారెడ్డి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి సర్పంచ్‌ను అభినందించారు. ఎంపిపి యార సుజాత సంజీవరెడ్డి, జెడ్పిటిసి జోరుక సదయ్య,పిఏసీఎస్ చైర్మన్ నర్సింగరావు, వైస్ ఎంపిపి రాజేశ్వర్ రావు,బిఆర్ ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు తిరుపతి రావు, స్థానిక సర్పంచ్ ధర్మారావు,సివిల్ సప్లై డిటి రజాక్,పిఏసీఎస్ వైస్ చైర్మన్, డైరెక్టర్లు, ఏ ఈ ఓ, వివిధ గ్రామాల సర్పంచ్ లు, ఎంపిటిసి లు, గ్రామ శాఖ అధ్యక్షులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


ప్లీనరీ సమావేశం విజయవంతం చేయాలి : ఎమ్మెల్యే



నవతెలంగాణ - ఐనవోలు

బీఆర్ఎస్ 23వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలోనీ లక్ష్మి గార్డెన్స్‌లో మంగళవారం నిర్వహించే నియోజక వర్గ పార్టీ ప్లీనరీ సభను విజయవంతం చేయాలని పార్టీ నేతలకు కార్యకర్తలకు బీఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ పిలు పునిచ్చారు. సోమవారం ఐనవోలు లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పార్టీ నేతలు కార్యకర్తలతో ప్లీనరీ సన్నాహక సమావేశాన్ని, వర్ధన్నపేట లో ప్లీనరీ సభ ఏర్పాట్లను ఎమ్మెల్యే పరిశీలించి మాట్లాడారు. స్వరాష్ట్రాన్ని సాధించిన ఘనత బీఆర్ఎస్ పార్టీది అన్నారు. టీఆర్ఎస్ నుండి బీఆర్ఎస్‌గా అవతరించి నేడు దేశ రాజకీయాల్లో కీలకపాత్ర పోషించబోవడం గర్వకారణం అన్నారు. నేడు జరిగే ప్లీనరీ సభకు పెద్ద ఎత్తున ప్రజా ప్రతినిదులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొ నాలని అన్నారు. ముందుగా ఉదయం 8 గంటలకు ప్రతి గ్రామంలో పార్టీ పతాకాన్ని పండుగ వాతావరణంలో ఆవిష్కరించాలని సూచించారు. మండలాల వారీగా నిర్దేశించిన జంక్షన్లలో ర్యాలీ చేపట్టాలన్నారు. ఉదయం 10 గంటలకు ప్లీనరీ సభాస్థలికి చేరుకోవాలని సుచించారు. మండలాల వారీగా,డివిజన్ల వారీగా సభా స్తలి వద్ద ఉన్న కౌంటర్ లలో వివరాలు నమోదు చేసుకోవాలని అన్నారు. ప్లీనరీలో 13 అంశాల పై తీర్మానాలు ప్రతిపాదిస్తూ చర్చించి ఆమోదించడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గం లో ఇప్పటివరకు జరిగిన అభివద్ధిపై రాబోయే రోజుల్లో చేయబోయే అభివద్ధి పై వివరిస్తార్నారు. కార్యక్రమంలో జిల్లా డీసీసీబి బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కాపాడాలి : కలెక్టర్ ఎస్ క్రిష్ణ ఆదిత్య



నవతెలంగాణ - ములుగు

బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ 2016 రూల్ ప్రకారం ప్రత్యేకమైన మిషన్‌లో నిల్వ ఉంచి దగ్ధం చేయాలని కాలుష్య నియంత్రణ తప్పనిసరి పాటిం చాలని జిల్లా కలెక్టర్ ఎస్ క్రిష్ణ ఆదిత్య అన్నారు. సోమ వారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ నియంత్రణ బోర్డ్ ఆధ్వర్యంలో హ్యాండ్ అండ్ ట్రైనింగ్ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా అదనపు కలెక్టర్లు ఇలా త్రిపాఠి, వైవి గణేష్‌తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పర్యా వరణ ఇంజనీర్ సునీత ఎన్ఐటి ప్రొఫెసర్ ఆనంద్ కిషోర్ ప్రొజెక్టర్ పై బయో మెడికల్ వేస్టేజ్ నియంత్రణకు సంబంధించిన విషయాలపై అవగాహన కల్పిం చారు. దవఖానాల్లో వ్యర్ధ పదార్థాలను ఉపయోగించిన వాటిని ప్రత్యేకమైన మిష న్‌లో నిలువ చేసి దగ్ధం చేయాలని సూచించారు. వస్తువులను నిల్వ ఉండే ప్రత్యేక మిషన్లను అమర్చుకోవాలని అన్నారు. వరంగల్ మెడికల్ కాలేజ్ తో సమన్వయం చేసుకొని వేస్టేజ్ వస్తువులను అక్కడికి తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏరియా హాస్పిటల్‌లో పశువైద్య శాలల్లో ఉన్న వ్యర్థ పదార్థాలు పర్యావరణానికి హాని కలిగిస్తాయని తెలిపారు. బయో మెడికల్ ఆథరైజేషన్ తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. 20 పడకలు కంటే ఎక్కువ ఉంటే ఆథరైజేషన్ తీసుకోవాలని అన్నారు. పెద్ద లిక్విడ్ డ్రైనేజీలో అప్పుడే వదిలేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సైంటిస్ట్ మానస ఏరియా ఆసుపత్రి సూపరిడెంట్ డాక్టర్ జగదీశ్వర్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి విజయభాస్కర్ అధికారులు పాల్గొన్నారు.



గుడిసె వాసుల కల కేసీఆర్‌తోనే సాధ్యం

- చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

గుడిస వాసుల కల కేసీఆర్‌తోనే సాధ్యం అన చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. సోమవారం 54వ డివిజన్ పోచమ్మ కుంటలో జంగా భద్రయ్య కాలనీలోని నిరుపేద కుటుంబాలకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు దాదాపు 80 మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా చీఫ్ వీఫ్ మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న లబ్ధిదారుల కోరిక నెరవేరిందని అన్నారు. డివిజన్ లో జీఓ 58ప్రకారం లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలను పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. 2ఎకరాల 25గుంటల భూమిలో 1990 లో ఇండ్లు లేని నిరుపేద కుటుంబాలు జంగా భద్రయ్య కాలనీ ఏర్పరచుకొని గుడిసెలు వేసుకున్నారాని అన్నారు. 37ఏండ్ల నుంచి స్థిర నివాసం ఏర్పాటు చేసుకుని జీవిస్తున్నరని అన్నారు. నేడు వారి కల నెరవేరిందని అన్నారు. గతంలో తాను కార్పొరేటర్ ఉన్న సమయంలో పేదల ఇండ్ల స్థలాల కోసం గత ప్రభుత్వాలతో పోరాటం కూడా చేశానని గుర్తు చేశారు. నాటి ప్రభుత్వాలు నిరుపేదలను గుర్తించకుండా నిర్వీర్యం చేసిందని అన్నారు.నేడు కేసీఆర్ నాయకత్వంలో అర్హులైన పేద కుటుంబాలకు ఇళ్ల పట్టాలు అందిస్తున్నారని అన్నారు. నిరుపేదలను ఆదుకొని పట్టాలిచ్చిన ఘనత కేసిఆర్ కే దక్కిందని అన్నారు. పట్టాలు పొందిన ప్రతీ ఒక్కరికీ గహ లక్ష్మి కింద మూడు లక్షల రూపాయలు అందజేస్తామని చెప్పారు. త్వరలో పశ్చిమ నియోజకవర్గంలో 348 పట్టాలు పంపిణీ చేయనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో 54వ డివిజన్ కార్పొరేటర్ గుంటి రజిత శ్రీనివాస్, ఆర్డీవో వాసు చంద్ర, హన్మకొండ ఎంఆర్వో రాజు కుమార్,డివిజన్ అధ్యక్షులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, నిరిపేద లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



కాళేశ్వరం ఆలయ పనులను పర్యవేక్షణ

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలం కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానానికి సీఎం కేసీఆర్ ప్రకటించిన 25 కోట్ల రూపాయలతో చేపట్టిన పనులను సోమవారం పనులపైన ఆలయ కార్యనిర్వహణాధికారి మహేష్, చైర్మన్ లింగంపల్లి శ్రీనివాసరావు, ధర్మకర్తల మండలి సభ్యులు, పంచాయితీ రాజ్ అధికారులతో కలిసి పరిశీలించారు. డార్మేటరీ, లాకర్ హాల్, అన్నదాన సత్రం, 100 రూముల బిల్డింగ్ పనులను పర్యవేక్షించారు. త్వరితగతిన పనులు పూర్తి చేసి దేవస్థానానికి అప్పగించాలని ఆదేశించారు. అనంతరం అభివధి పనులలో జాప్యం పై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ధర్మకర్తలు అడప సమ్మయ్య, కామిడి రామ్ రెడ్డి, సిద్ధాంతి భాను ప్రకాష్, శ్యామ్ సుందర్, దేవా, ప్రశాంత్ రెడ్డి, రాజయ్య, సిరుప రాజయ్య , కుంభం పద్మ, కలికోట దేవేందర్ డిఈ సాయిలు, ఏఈలు రవీందర్, అశోక్, కాంట్రాక్టర్ కుంభం శ్రీ రామ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



అనునిత్యం జనపక్షం

నవతెలంగాణ



2 జయశంకర్-భూపాలపల్లి, ములుగు, హనుమకొండ

మంగళవారం 25 ఏప్రిల్ 2023

సంక్షిప్త వార్తలు............

చర్యలు తీసుకోవాలి : డీవైఎఫ్ఐ

నవతెలంగాణ-సుబేదారి

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వేసవిలో ప్రవేటు క్లాసులు నిర్వహిస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దోగ్గెల తిరుపతి, జిల్లా నాయకులు మాటూరు సతీష్ సోమవారం ప్రజావాణి లో హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి వేసవిలో క్లాసులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు చేసిన, దానికి విరుద్ధంగా హనుమకొండలోని ప్రైవేటు జూనియర్ కళాశాలలు, స్కూల్స్ తరగతులు నిర్వహిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను దోచుకుంటున్నాయన్నారు. కోచింగ్, స్పెషల్ క్లాస్‌ల పేరుతో విద్యార్థులను తల్లిదండ్రులను ప్రలోభాలకు గురిచేస్తున్నాయని అన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వేసవిలో తరగతులు నిర్వహిస్తున్న ప్రైవేటు విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని అన్నారు.

యువైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడిగా అక్కల బాపు


నవతెలంగాణ-మల్హర్‌రావు



భారత్ ఐక్య యువజన సమాఖ్య (యువైఎఫ్ఐ) రాష్ట్ర అధ్య క్షుడిగా రెండోవసారి మండలంలోని ఇప్పలపల్లి గ్రామానికి చెందిన అక్కల బాపు యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లుగా ఎంసిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి లింగంపల్లి శ్రీనివాసరెడ్డి సోమవారం ఒక ప్రకట నలో తెలిపారు. యువైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడిగా మొదటి సారి ఎన్నికైన బాపు ప్రథమ,ద్వితీయ మహాసభలను విజయవంతంగా నిర్వహించారని, రెండోవసారి రాష్ట్ర అధ్యక్షుడిగా నియామకం చేసి నట్లు ప్రకటించారు. తన ఎన్నికకు సహకరించిన ప్రజాసంఘాల నాయకులకు, పలు సంఘాలకు బాపు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం బాపును పలువురు భినందించారు.

ఆర్ఎంపీ, పిఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడుగా కుమార్ యాదవ్

నవతెలంగాణ-మల్హర్‌రావు



తెలంగాణ ఆర్ఎంపీ, పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ భూపాలపల్లి జిల్లా ఉపాధ్యక్షుడుగా రెండోవసారి మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామానికి చెందిన చింతల కుమార్ యాదవ్ ను నియామకం చేసినట్లుగా ఆర్ఎంపీ,పిఎంపీ వెల్ఫేర్ అసోసి యేషన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి వంగ కుమార స్వామి, జిల్లా అధ్యక్షుడు కత్తి సంపత్ లు సోమవారం ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.తన ఎన్నికను సహకరించిన రాష్ట్ర, జిల్లా మరియు మండల కార్యవర్గానికి కుమార్ యాదవ్ ప్రత్యేకంగా కతజ్ఞతలు తెలిపారు. గ్రామీణ వైద్యుల సమస్యలు, ప్రభుత్వం ఆర్ఎంపీ, పిఎంపిలకు ఇవ్వాల్సిన పారా మెడికల్ శిక్షణ తరగతుల పునర్ ప్రారంభంపై తనవంతు పోరాటం చేస్తానని పేర్కొన్నారు.

ఇన్‌చార్జి ఎంపీడీవోగా శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-దామెర



దామెర మండలం ఇన్చార్జ్ ఎంపీడీవోగా ఆత్మకూరు మండల ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి బాధ్యతలను సోమవారం స్వీకరించారు. ఇక్కడ ఎంపీడీవోగా పని చేసిన వెంకటేశ్వరరావు సంగెం మండలానికి బదిలీపై వెళ్లారు.

ఉరివేసుకొని వృద్ధుడు ఆత్మహత్య

నవతెలంగాణ-మల్హర్‌రావు

కడుపునొప్పి భరించలేక మనస్తాపానికి గురై గొడిసెల రాజమల్లు (65) అనే వద్ధుడు తన దొతితో ఇంట్లో దూలానికి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండల కేంద్ర మైన తాడిచెర్లలో సోమవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. కొయ్యూర్ పోలీసులు, మతుని కుటుంబ సభ్యుల పూర్తి కథనం ప్రకారం రాజమల్లుకు కొన్ని నెలలుగా కడుపునొప్పితో బాధపడు తున్నాడని తెలిపారు. ఎన్ని మందులు వాడిన ఫలితం లేకపోవడంతో అతను మనస్తాపం చెంది తన దొతితో ఇంట్లోని దూలానికి ఉరివేసుకున్నాడు. గమనించిన మతుడి భార్య కేకలు వేయగా కుటుంబ సభ్యులు వచ్చే సరికి మృతిచెందాడు. మతుని కుమారుడు గొడిసెల సమ్మయ్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు కొయ్యూర్ ఏఎస్ఐ కుమార స్వామి తెలిపారు.

రాపెల్లికోటలో సీసీ కెమెరాల ఏర్పాటు

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని రాపలికోట గ్రామంలో సోమవారం మహాదేవపూర్ పోలీస్ వారి ఆధ్వర్యంలో గ్రామస్తుల సహకారంతో నాలుగు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఎస్సై రాజ్‌కుమార్, కానిస్టేబుల్ కిషన్, ఆనంద్, సర్పంచ్ రాజక్క సమ్మయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రగతి పత్రాలు పంపిణీ

నవతెలంగాణ-మంగపేట

రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ ద్వారా అందిస్తున్న సేవలలో భాగంగా మండలంలోని అన్ని యాజమాన్య పాఠశాలలకు సోమవారం ప్రగతి పత్రాల పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు ఎంఈఓ లకావత్ రాజేష్ కుమార్ తెలిపారు. కార్యక్రమానికి జిల్లా కామన్ ఎక్జామ్ బోర్డు చైర్మన్ ఏ.విజయమ్మ ముఖ్యఅతిథిగా హాజరై మంగపేట హై స్కూల్ విద్యార్థులకు ప్రగతి పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు పి.మేనక, ఎస్ఎంసీ చైర్మన్ ధీగొండ నర్సింహారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సమాచారం.. ఇవ్వండి బహుమతి పొందండి

నవతెలంగాణ-వెంకటాపురం

మావోయిస్టుల సమాచారాన్ని మాకు ఇవ్వండి రూ.5లక్షల నుండి రూ.20 లక్షల వరకు బహుమతి రూపంలో సొంత చేసుకోండి అంటూ సోమవారం మావోయిస్టుల కరపత్రాలను విడుదల చేశారు. ములుగు ఏజన్సీలో మావోయిస్టు యాక్షన్ టీమ్ సభ్యులు సంచరిస్తున్నట్లు ఉన్నతాధికారుల హెచ్చరికల నేపథ్యంలో వెంకటాపురం సర్కిల్ పరిధిలో పోలీసులు అప్రమత్తం అయ్యారు. ఎస్సై తిరుపతిరావు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఆలుబాకా, నూగురు, సూరవీడు, ఎదిరా గ్రామాల్లో 9మంది మావోయిస్టులకు సంబంధించిన చిత్రాలతో కూడిన గోడ పత్రికలను అంటించారు. ఈ వ్యక్తులు సంచరిస్తే సమాచారాన్ని పోలీసులకు ఇవ్వాలని గ్రామాల్లో అవగాహన కల్పించారు.

వాజేడు : ప్రభుత్వ నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ యాక్షన్ టీమ్ యొక్క కదలికల దష్ట్యా సమాచారం మాకు-బహుమతి మీకు,అనే మావోయిస్టు పార్టీ యాక్షన్ టీమ్ వాల్ పోస్టర్ లను పేరూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలలోని పుర విధులలో జన సంచార ప్రదేశాలలోఅంటించి మావోయిస్టుల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. అపరిచిత వ్యక్తులు కనిపిస్తే పోలీస్ వారికి సమాచారం అందించాలన్నారు.


అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

నవతెలంగాణ-చిట్యాల

అనుమానాస్పద స్థితిలో ఓ మహిళ మృతిచెందిన సంఘటన మండలంలోని కాల్వపల్లి గ్రామ శివారు మానేరు వాగు వద్ద జరిగింది. పోలీసులు గ్రామస్తులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మృతురాలు పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండలం సర్వారం గ్రామానికి చెందిన శ్రీరాముల కొమురమ్మ(50)గా గుర్తించినట్లు తెలిపారు. మతికి గల మృతురాలి తమ్ముడు మందుల రాజయ్య ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం తన అక్క భర్త పది సంవత్సరాల కితం మతిచెందగా మతిస్థిమితం కోల్పోయి ఇంటి నుంచి వెళ్లిపోయిందని, రెండు మూడు రోజులకు తిరిగి వస్తుందని తెలిపారు. ఈ నెల 22న ఇంటి నుండి వెళ్లిందని తెలిపారు చుట్టుపక్కల ఎంత వెతికిన జాడ తెలియలేదని పేర్కొన్నారు. సోమవారం మానేరు వాగు ప్రాంతం సమీపంలో చెట్టు కింద వడదెబ్బ తాకి మృతి చెందినట్లు తెలిసిందని అన్నారు. మృతురాలి తమ్ముడి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై కృష్ణ ప్రసాద్ తెలిపారు.


డీడీ మంకిడి ఎర్రయ్యకు పుత్రవియోగం





నవతెలంగాణ -తాడ్వాయి


మహబూబాబాద్ జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ మంకిడి ఎర్రయ్య కొడుకు మంకిడి ప్రదీప్ (24) ఆదివారం అనారోగ్యంతో కన్నుమూశారు. దీంతో మంకిడి ఎర్రయ్య కుటుంబం, బంధువులు స్నేహితులు, ఆదివాసి గ్రామాల ప్రజలు, లోక సముద్రంలో మునిగిపోయింది. ప్రదీప్ అనారోగ్యంతో ఆదివారం సాయంత్రం ఓ ప్రైవేట్ హాస్పటల్ తీసుకెళ్లగా మతి చెందాడు. మంకిడి ఎర్రయ్య ములుగు జిల్లా ఏటూరునాగారం ఐటీడీఏలో గతంలో డిటిడిఓగా, డిప్యూటీ డైరెక్టర్‌గా విధులు నిర్వహించారు. ప్రస్తుతం మహబూబాద్ జిల్లాలో ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్గా విధులు నిర్వహిస్తున్నారు. సోమవారం వారి స్వగ్రామం నర్సాపూర్ (పిఎ)లో అంత్యక్రియలు నిర్వహించారు. ఆదివాసి గ్రామాల ప్రజలు, ప్రజా ప్రతినిధులు, ఉద్యోగ సంఘాల నాయకులు, ఉన్నతాధికారులు తండూప తండలుగా కదిలారు. శోభాయమానంగా ప్రదీప్ అంతిమయాత్ర ముగిసింది. ప్రదీప్ మతదేహాన్ని ములుగు జిల్లా కలెక్టర్ కష్ణ ఆదిత్య, మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ శశాంక్, ఏటూర్ నాగారం ఐటిడిఏ పిఓ అంకిత్, ములుగు జిల్లా వైద్యాధికారి, మండల ప్రత్యేక అధికారి అల్లెం అప్పయ్య, స్థానిక తహసిల్దార్ ముల్కనూర్ శ్రీనివాస్, ములుగు జడ్పీ వైస్ చైర్మన్ బడే నాగజ్యోతి, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ వో లు కోరం క్రాంతి, మంకిడి వెంకటేశ్వర్లు, డీటిడివోలు దెబ్బకట్ల జనార్దన్, ప్రేమకళ, ఎన్పీడీసీఎల్ ములుగు జిల్లా డీఈ పులుసం నాగేశ్వరరావు, టి డబ్ల్యూ టి యు రాష్ట్ర అధ్యక్షులు పొదెం కష్ణ ప్రసాద్, ఆదివాసి ఉద్యోగుల సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు మంకిడి రవి, ఏటిడిఓ దేశ్‌రాం, మేడారం పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావు, ఆదివాసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంకిడి బుచ్చయ్య యుటిఎఫ్



జిల్లా అధ్యక్షులు గొప్ప సమ్మారావు, జీసిసి డైరెక్టర్ పులుసం పురుషోత్తం, తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్, వ్యవసాయ శాఖ అధికారి కోరిక జై సింగ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్, ఐటిడి ఏఓ దామోదర స్వామి, శ్రీనివాస్, వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు, మహిళా సంఘాల నాయకులు, ఆదివాసి గిరిజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'ఏప్రిల్ 29 చలో హైదరాబాద్ '

నవతెలంగాణ - ములుగు



సంఘటిత, అసంఘటిత రంగాలలో ఎగుమతి దిగుమతి పనులు నిర్వహిస్తున్న హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఏప్రిల్ 29న హైదరాబాద్ లేబర్ కమిషనర్ కార్యాలయం ముందు జరుగు ధర్నాను జయప్రదం చేయాలని సోమవారం పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆల్ హమాలి వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి రత్నం రాజేందర్ మాట్లాడుతూ అసంఘటిత రంగంలో బజారు ముఠా హమాలీ, ఐకేపీ గ్రామీణ హమాలీ, గోదాములలో ఎగుమతి దిగుమతులు పనులు నిర్వహిస్తున్న హమాలీలకు పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా, పెన్షన్ సౌకర్యం కల్పిస్తూ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. 55 సంవత్సరాలు నిండిన హమాలీలందరికీ నెలకు 6 వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు, వ్యవసాయ మార్కెట్ యార్డులు, ఐకేపీ హమాలీ, ఎఫ్ సి ఐ, జీసీసీ హమాలీ, బేవరేజస్ ,ఎలక్ట్రిసిటీ స్టోర్,హమాలీలకు సంక్షేమ బోర్డు సాధన లక్ష్యంగా ఏప్రిల్ 29 హైదరాబాద్ లేబర్ కమిషనరేట్ ముందు జరుగు ధర్నాలో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొమురయ్య,రఘు, బాలరాజు, చక్రపాణి, నర్సయ్య అనిల్, స్వామి, రవి, రాములు, సాంబయ్య ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

హామీలు నెరవేర్చడంలో ప్రభుత్వాలు విఫలం

- ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల శ్రీకాంత్

నవతెలంగాణ-భూపాలపల్లి



యువతకు గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం అయ్యాయని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి వేముల శ్రీకాంత్ ఆరోపించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కొమురయ్య భవన్ లో జరిగిన ఏఐవైఎఫ్ జిల్లా ముఖ్య నాయకుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని హామీ ఇచ్చి రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఆ హామీ నెరవేర్చలేదన్నారు.. కాంట్రాక్ట్ వ్యవస్థ రద్దు చేస్తానని హామీ ఇచ్చిన బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థల మొత్తం ప్రైవేట్ పరం చేస్తూ ప్రభుత్వ ఉద్యోగాలకు యువతను దూరం చేసే ప్రయత్నం చేస్తుందన్నారు.. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఈ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలన్నీ భర్తీ చేస్తానని, నిరుద్యోగులందరికీ నిరుద్యోగ భతి కింద 3016.. రూపాయలు ఇస్తానని గద్దినెక్కిన తర్వాత ఆ హామీనే మరిచిందన్నారు. జాబ్ క్యాలెండర్ రూపొందించాలని డిమాండ్ చేశారు. గత ఎనిమిది సంవత్సరాలుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యువతను మోసం చేసే ప్రయత్నాన్ని తిప్పికొడుతూ బుధవారం రోజున కలెక్టరేట్ ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు.. జిల్లాలో ఉన్న యువత అంతా పెద్ద ఎత్తున పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు తిరుపతి, వెంకటేష్, ప్రేమ్ కుమార్, రమేష్ చారి, మహేందర్, బల్లెం రాజ్ కుమార్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

ఈటెలను విమర్శించడం ఎమ్మెల్యే సీతక్కకు తగదు

- బిజేపీ జిల్లా అధ్యక్షుడు చింతలపూడి భాస్కర్‌రెడ్డి

నవతెలంగాణ - ములుగు

బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్‌ను ములుగు ఎంఎల్ఏ సీతక్క విమర్శించడం తగదని బీజేపీ ములుగు జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డి విమర్శించారు. సోమవారం ములుగులో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ సీతక్క ఎంఎల్ ఏ ఎన్నికైన తరువాత నియోజకవర్గానికి చేసింది ఏమి లేదని అన్నారు. ఆమె స్వార్థం కోసమే పార్టీ మారిందని, కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒకటేనని ఢిల్లీ లో దోస్తీ తెలంగాణాలో కుస్తీ చేస్తునట్టు నటిస్తున్నారని విమర్శించారు..తెలంగాణలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమేనని అన్నారు. నియోజకవర్గం లో ప్రజలు ఎన్నో సమస్యలతో సతమతమవుతుంటే మాట్లాడకుండా రేవంత్ రెడ్డి మెప్పు కోసమే అనవసరమైన వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. సీతక్క వైఫల్యాలపై నియోజకవర్గ ప్రజల్లోకి తీసుకెళ్తామని అన్నారు. నియోజకవర్గ కన్వీనర్ సిరికొండ బలరాం,జిల్లా అధికార ప్రతినిధి దొంతిరెడ్డి వాసుదేవ రెడ్డి, జిల్లా నాయకులు పోరిక ఉత్తమ్ కుమార్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు జీనుకల కష్ణాకర్ రావు, సీనియర్ నాయకులు అన్నపురెడ్డి ప్రమోద్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్‌కు వినతి

నవతెలంగాణ-వెంకటాపూర్



మండలం లోని రామానుజాపురం గ్రామపంచాయతీ పరిధి ఎరుకల నాంచారమ్మ జాతరకు తరలివచ్చే భక్తులకు తగిన సౌకర్యాలు కల్పించాలని కోరుతూ సోమవారం ఆలయ కమిటీ చైర్మన్ లోకిని రాజు, తెలంగాణ ఎరుకల సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కేతిరి బిక్షపతి, పల్లకొండ భాస్కర్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కష్ణ ఆదిత్యకు గ్రీవెన్స్‌లో వినతి పత్రం అందించారు. అనంతరం జాతర వాల్ పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. నాలుగు రాష్ట్రాల నుంచి తెలంగాణ రాష్ట్రంలో 33 జిల్లాల ఎరుకల కులస్తులు, చుట్టుపక్కల గ్రామాల నుంచి తరలివచ్చే త నాంచారమ్మ భక్తులకు పూర్తిస్థాయి ఏర్పాట్లు చేయడం లేదని కలెక్టర్ దష్టికి తీసుకెళ్లారు. స్పందించిన కలెక్టర్ రోడ్డు సౌకర్యం కల్పించేందుకు ఎస్టిమేట్ పంపించాల్సిందిగా పీఆర్ ఏఈ పూర్ణచందర్‌ను ఆదేశించారు. ఎరుకల సంఘం నాయకులతో కలిసి వెళ్లి నాంచారమ్మ జాతర రోడ్డును ఏఈ పరిశీలించారు. మే 5న జరిగే జాతర కోసం తాగునీటి వసతి ,రోడ్డు సౌకర్యంతో పాటు భక్తులకు కావాల్సిన ఏర్పాట్లు చేయాలని కోరగా కలెక్టర్ స్పందించడం పట్ల నాయకులు హర్షం వెలిబుచ్చారు. కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కేతరి రాజు, కెంసారం రాజు, మానుపాటి రమేష్, పాలకుర్తి సురేష్, దాసరి గంగయ్య, దాసరి సమ్మయ్యకేతిరి రమేష్, పాలకుర్తి రాజు తదితరులు ఉన్నారు.

జెడ్పీ చైర్మన్‌కు సన్మానం

నవతెలంగాణ- ములుగు



జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ ను ములుగు జిల్లా పంచాయతీ కార్యదర్శుల అధ్యక్షులు పోలు రాజు జూనియర్ పంచాయతీ కార్యదర్శుల అధ్యక్షులు పెంట రఘు ఆధ్వర్యంలో సోమవారం సన్మానించారు. జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్య, అదనపు కలెక్టర్ ఇలా త్రిపాఠిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ మాట్లాడారు. జాతీయ స్థాయిలో జిల్లాకు ఉత్తమ రెండవ ర్యాంకు ములుగు జిల్లాకు రావడం ఎంతో సంతోషకరమైన విషయం అన్నారు. అనంతరం ములుగు జిల్లా పంచాయతీ కార్యదర్శుల పోలు రాజును సన్మానించారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నాలుగు సంవత్సరాల పూర్తయిన సందర్భంగా జీవో 26 ప్రకారం సర్వీస్ పూర్తి అయినందున రెగ్యులర్ చేయాలని వినతిపత్రం అందించారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులు మహిళా అధ్యక్షురాలు తీగల రజితరావు, ఉపాధ్యక్షులు సారయ్య 9 మండల జూనియర్ పంచాయతీ అధ్యక్షులు పాల్గొన్నారు.

సేవ చేసేందుకే బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్

- వ్యవస్థాపకులు పులి దేవేందర్

నవతెలంగాణ-చిట్యాల

నిరుపేదలకు సేవ చేయడానికి బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ స్థాపించామని ఫౌండేషన్ వ్యవస్థాపకులు పులి దేవేందర్ అన్నారు. సోమవారం మండలంలోని జూకల్ జిల్లా పరిషత్ పాఠశాలలో పదవతరగతి పూర్తి చేసి, పాలిటెక్నిక్ ప్రిపేర్ అవుతున్న నిరుపేద మెరిట్ విద్యార్థులకు ఉచిత పోటీ పరీక్షల పుస్తకాలను పాఠశాల ఉపాధ్యాయులు, ఫౌండేషన్ సభ్యులు మారం స్వరూప ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా వ్యవస్థాపకులు సభ్యులు మాట్లాడుతూ ఫౌండేషన్ లో రాష్ట్ర వ్యాప్తంగా సభ్యులు ఉన్నారని అన్నారు. భవిష్యత్ లో నిరుపేద విద్యార్థుల కోసం మరిన్ని మంచి కార్యక్రమాలు చేస్తామని అన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఓ చంద్ర శేకర్ మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ సాధించి పాఠశాలకు తల్లితండ్రులకు మంచి పేరు తెచ్చి భవిష్యత్ లో స్థిరపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దావు వినోద వీరారెడ్డి జెడ్పిటిసి గొర్రె సాగర్ స్థానిక సర్పంచి పుట్టపాక మహేందర్ ఎంపీటీసీ జంబుల తిరుపతి పాఠశాల ఉపాధ్యాయులు రాధిక, మమత, స్వరూప, వీణావాని, మాధవి, రంజిత్, రఫీ, యోగానంద, చారి, సాంబారాజు పాల్గొన్నారు.

ఉచిత పోటీ పరీక్షల పుస్తకాల పంపిణీ:

మహదేవ్‌పూర్ : మండలంలోని కాళేశ్వరం జిల్లా పరిషత్ పాఠశాలలో పదవతరగతి పూర్తి చేసి, పాలిటెక్నిక్ ప్రిపేర్ అవుతున్న నిరుపేద మెరిట్ విద్యార్థులకు సోమవారం బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత పోటీ పరీక్షల పుస్తకాలను పాఠశాల ఉపాధ్యాయులు ఫౌండేషన్ సభ్యులు బత్తుల శ్రీధర్ ద్వారా అందించినట్లు ఫౌండేషన్ వ్యవస్థాపకులు పులి దేవేందర్ తెలిపారు. ఉపాధ్యాయులు ఫౌండేషన్ వ్యవస్థాపక సభ్యులు బత్తుల శ్రీధర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మణిమాల, ఉపాధ్యాయులు రామమూర్తి , సుధాకర్ , శ్రీనివాస్ , రాజేందర్ పాల్గొన్నారు.

పోటీ పరీక్షల పుస్తకాల పంపిణీ

మొగుళ్ళపల్లి : మండలంలోని మొట్లపల్లి జెడ్పిహెచ్ ఎస్ పాఠశాలలో పదవ తరగతి పూర్తి చేసి పాలిటెక్నిక్ ప్రిపేర్ అవుతున్న నిరుపేద విద్యార్థులకు బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత పోటీ పరీక్షల పుస్తకాలను ఫౌండేషన్ వ్యవస్థాపకులు పులి దేవేందర్ ఆదేశాల మేరకు పాఠశాల ఉపాధ్యాయులు, ఫౌండేషన్ సభ్యులు నాగేందర్ సోమవారం పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింహాస్వామి,ఉపాధ్యాయులు సంపత్, రవీందర్, సదానందం, మహేష్, పద్మ, ఉమ విద్యార్థులు పాల్గొన్నారు.

ఇసుక క్వారీని ఆపాలంటూ తహసీల్దార్‌కు వినతి

నవతెలంగాణ-మంగపేట

మండల కేంద్రంలోని గంపోనిగూడెం గోదాంల వద్ద ఏర్పాటు చేస్తున్న ఇసుక క్వారీ వల్ల మండల కేంద్రానికి, పొద్మూరుకు ముప్పు పొంచి ఉన్నదని ఎమ్మార్పీఎస్ నాయకులు గుగ్గిళ్ల సురేష్ మాదిగ, బేత నర్సింహారావు, దాసరి ఎల్లయ్య లంజపెల్లి సారయ్య, లంజపెల్లి ఆదినారాయణ, కిసరి సారయ్య, చిన్న లాలయ్య వెంకటేష్, బోడ పుల్లయ్య, దాసరి ఎర్ర బాబులు సోమవారం తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. 2015 నుండి గోదావరి వరదలు వచ్చినప్పుడల్లా మండల కేంద్రంలోని పొద్మురుకు చెందిన ఎస్సీ, బీసీ, మైనార్టీ ప్రజలు భయం భయంతో బిక్కు బిక్కు మంటూ బతుకుతున్నామని అన్నారు. గోదావరి వరద కోసం నిర్మించిన కరకట్టలను తొలగించి ఇసుక క్వారీ నడపడం వల్ల వచ్చే వర్షాకాలం గోదావరి దొంగలొర్రె, సీతమ్మగండి వద్ద పైకి ఎక్కి మండల కేంద్రంతో పాటు పొద్మూరు మునిగిపోయే ప్రమాదమున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఏటా గోదావరి ముంపు బాధితులకు డబుల్ బెడ్ రూం ఇళ్లు కట్టిస్తామని హామీలు ఇస్తున్న నాయకులు తర్వాత తమను మచ్చిపోతున్నారని అన్నారు. రెవిన్యూ అధికారులు ఇసుక క్వారి పనులు ఆపకపోతే బాధిత ఎస్సీ, బీసీ, మైనార్టీ ప్రజలు రోడ్డెక్కి ధర్నాలు, రాస్తారోకో చేస్తామని హెచ్చరించారు. తహసీల్దార్ కార్యాలయం ముట్టడించి నిరాహార దీక్షలు చేస్తామని హెచ్చరించారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

- కాంగ్రెస్ మహిళ నాయకులు సుగుణ, తిరుపతమ్మ

నవతెలంగాణ-భూపాలపల్లి



కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి అంగోతు సుగుణ, జిల్లా ఇన్చార్జి తిరుపతమ్మ పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన మహిళా కాంగ్రెస్ విస్తతస్థాయి సమావేశానికి మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షు రాలు గుమ్మడి శ్రీదేవి అధ్యక్షత వహించగా సుగుణ, తిరుపతమ్మ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు... కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలపై జరుగుతున్న దాడు లను చూస్తూ ఉన్నారే తప్ప ఎలాంటి చర్యలు కూడా తీసుకోవడం లేదని, మహి ళలు అన్ని రంగాలలో రాణించి ఒక శక్తిగా ముందుకు సాగాలనిదేశంలో రాష్ట్రంలో హిళలపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండించాలన్నారు.రాబోయే రోజుల్లో కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకువచ్చే విధంగా మండల కమిటీలతో పాటుగా గ్రామస్థాయి నుండి మహిళా కాంగ్రెస్ కమిటీలను వేసి పార్టీని బలోపేతం చేయాలని అన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ చేసినటువంటి అభివద్ధిని ఇంటింటికి వెళ్లి వివరించాలన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వస్తే రూ.500కే గ్యాస్ సిలిండర్, ఏకకాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ, ప్రతి పేద కుటుంబానికి ఐదు లక్షల రూపాయలు ఇంటి నిర్మాణం కోసం కాంగ్రెస్ పార్టీ ఇస్తుందని అన్నారు. మహాదేవపూర్ జెడ్పిటిసి గూడాల అరుణ, పలిమేల ఎంపీపీ బుజ్జక్క కాటారం ఎంపీటీసీ రాజేశ్వరి, ఆయా మండలాల అధ్యక్షులు మెరుగు లక్ష్మీ, చిలుపూరి కరుణ, వరుణ దేవి, జాడి మహేశ్వరీ, జాడి కీర్తి , కొండి రాజమ్మ, గంటె శ్యామల, స్రవంతి, బుచ్చక్క, సత్తమ్మ మోతే అరుణ, లతోపాటు ఆయా మండలాల కార్యదర్శులు పాల్గొన్నారు.

మండలాల మహిళా కాంగ్రెస్ కమిటీ నియామకం

నవతెలంగాణ-మహదేవపూర్/పలిమెల

పలిమెల మండల మహిళా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలుగా ఎంపీపీ బుచ్చక్క, మహాదేవపూర్ మండల మహిళా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలుగా మాజీ ఎంపీపీ బండెళ్ళ సత్యమ్మ, మొగుళ్ళ పల్లి మండల మహిళా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలుగా కరుణ శ్రిని నియమించినట్టు జిల్లా మహిళా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు శ్రీదేవి సోమారం తెలిపారు. జిల్లా మహిళా కాంగ్రెస్ ఇంఛార్జి , రాష్ట్ర మహిళా కార్యదర్శి, తిరుపతమ్మ, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ కార్యదర్శి అంగోతు సుగుణ, మహాదేవపూర్ జెడ్పిటిసి గుడాల అరుణ శ్రీనివాస్, మలహర్ మాజీ జెడ్పీటీసీ కొండా రాజమ్మ, జాడి మహేశ్వరి, స్రవంతి, మమత పాల్గొన్నారు.

స్వచ్ఛమైన తాగునీరు అందించాలన్నదే లక్ష్యం

- జిల్లా సహకార అధికారి మాలోత్ సర్దార్ సింగ్

నవతెలంగాణ-గోవిందరావుపేట



పసర గ్రామ ప్రజలకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం తరఫున మినరల్స్ తో కూడిన స్వచ్ఛమైన త్రాగునీటిని అందించాలన్నదే తమ లక్ష్యం అని జిల్లా సహకార అధికారి సర్దార్ సింగ్ మాలోత్ అన్నారు. సోమవారం మండలంలోని పసర గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కాంప్లెక్స్ లో మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవ కార్యక్రమం పీఏసీఎస్ చైర్మన్ పన్నాల ఎల్లారెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్యఅతిథిగా సర్దార్ సింగ్ హాజరై ప్లాంటును ప్రారంభించి మాట్లా డారు. 20 లీటర్ల శుద్ధి మినరల్ వాటర్‌ను ఐదు రూపాయలకే అందిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పిఎసిఎస్ సొంత నిధులతో వాటర్‌ప్లాంట్ నిర్మించి అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. చల్వాయి పసర గోవిందరావుపేట గ్రామాల్లో రైతులకు ఎరువులను కొరత లేకుండా అవసరమైన గిడ్డంగుల నిర్మాణాలు చేపట్టామన్నారు. నాబార్డ్ నిధులతో మరియు సొంత నిధులతో పిఎసిఎస్ ను మరింత అభివద్ధి పథంలో నడిపించేందుకు పాలకవర్గం కషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమములో సంఘ అధ్యక్షులు, పాలకవర్గ సభ్యులు, సంఘ కార్యదర్శి మరియు సంఘ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి : ఎంపీడీవో

నవతెలంగాణ - కాటారం

కాటారం మండలంలోని నస్తురుపల్లి గ్రామపంచాయతీలోని అంగన్వాడి పాఠశాలను ఎంపీడీవో శంకర్ నాయక్ సోమవారం తనిఖీలు నిర్వహించారు. రికార్డులను క్రమంగా నిర్వహించాలని, మెనూ ప్రకారం భోజనము, కోడిగుడ్లు, పాలు, బాలామతం ఆహారం అందించాలని అన్నారు. సిలబస్ ప్రకారం పిల్లలకు పాఠాలు, ఆటపాటాలతో ఆడించాలని తెలిపారు. అనంతరం గ్రామ నర్సరీని సందర్శించారు. నర్సరీలో మొలకెత్తిన బ్యాగు లలో లోకల్ సీడ్ , మందార, గులాబీ, మల్లె చెట్టు, గన్నేరు మొక్కలను కటింగ్ చేసి కొమ్మలను బ్యాగులలో నాటాలని తెలిపారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం నీటిని పట్టాలని సిబ్బందికి తెలిపారు. ఏపీవో వెంకన్న, పంచాయతీ కార్యదర్శి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

చెరువు మట్టిని పంట పొలాల్లో వేసుకోవాలి

- ఏపీవో అబ్దుల్ హాలీం

నవతెలంగాణ-చిట్యాల

ఉపాధి హామీ పనుల్లో చెరువులో తీసిన రేగడి మట్టిని రైతులు పంట పొలాల్లో వేసుకొని సద్వినియోపరుచుకోవాలని ఏపీవో అబ్దుల్ హాలీం అన్నారు. సోమవారం మండలంలోని నవాబుపేట గ్రామంలో ఉపాధి హామీ పనిలో భాగంగా గ్రామ చెరువులో తీస్తున్న చెరువు మట్టి పనులను ఆయన పరిశీలించి మాట్లాడారు. ఐదు వారాలుగా నడుస్తున్న 100 రోజుల కరువు పని కూలీ పనులను సద్వినం చేసుకోవాలని అన్నారు. కూలీలు చెరువులో పనిచేసే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఏదైనా ప్రమాదం జరిగితే వెంటనే అధికారులకు తెలపాలన్నారు. అందుబాటులో ఫస్ట్ ఎయిడ్ బాక్స్ ఉంటుందన్నారు. ఉపాధి పనిని కూలీలు ఉపయోగించుకోవాలన్నారు.


గొర్రెల పంపకంపై లబ్ధిదారులతో అవగాహన

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీపీ రాణి బాయ్ ఆధ్వర్యంలో వెటర్నరీ డాక్టర్ మల్లేష్ , డిఎల్పిఓ సుధీర్‌కుమార్ ఆధ్వర్యంలో గొర్రెల పంపకంపై లబ్ధిదారులతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెటర్నరీ డాక్టర్ మల్లేష్ మాట్లాడుతూ గొల్ల, కురుమ వర్గాల వారు వారి సంప్రదాయవత్తులలో సాధికారత సాధించడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందన్నారు. పశుగ్రాసం అందించడానికి గడ్డి విత్తనాలపై ప్రభుత్వం నుండి 75శాతం రాయితీతో అందిస్తుందన్నారు. యూనిట్ ధర 1,75,000 ఉండగా ప్రభుత్వం 1,31,250 చెల్లిస్తుండగా, లబ్ధిదారు రూ.43,750 భరించాల్సి ఉంటుందని తెలిపారు. 18 ఏళ్ళ పైబడిన గొల్లకురుమలు ఈ పథకానికి అర్హులని అన్నారు. గొర్రెల పెంపకం సొసైటీలో తప్పనిసరిగా సభ్యత్వం ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బుచ్చక్క రెండుమండలాల ఎంపీడీవోలు రవీందర్ నాథ్, ప్రకాష్ రెడ్డి, ఎంపీవో ప్రసాద్, మండలాల గ్రామ కార్యదర్శులు, గొర్రెల పెంపకం సొసైటీ అధ్యక్షులు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

కన్నుల పండుగగా కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

నవతెలంగాణ - శాయంపేట



మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర, శివ మార్కండేయ ఆలయ సముదాయాలలో నిర్వహిస్తున్న దశమ వార్షిక బ్రహ్మోత్సవాలు కన్నుల పండుగగా కొనసాగుతున్నాయి. సోమవారం రెండో రోజు ఉత్సవాలను భద్రకాళి ప్రధాన అర్చకులు శేషు శిష్య బందం గుమ్మడవెల్లి గణేష్ ఆత్రేయ శర్మ, వడ్లకొండ శివకుమార్ శర్మ, తూర్లపాటి సాయి చరణ్ శర్మ, ఖమ్మంవెట్టు సంతోష శర్మ, పర్చా సాయి కష్ణ ప్రసాద శర్మ డెబ్బట రామానుజ చార్య శర్మ దుర్గా సాయి శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. మాజీ ఎంపీపీ, ఎంపిటిసి బాసాని చంద్రప్రకాష్ పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బాసాని సూర్యప్రకాష్, అఖిల భారత పద్మశాలి మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు బాసాని పద్మ, రిటైర్డ్ టీచర్ వనం సదానందం, గ్రామస్తులు బాసాని చంద్రమౌళి, బాల్నే తిలక్ బాబు, భక్తులు పాల్గొన్నారు.

వేసవి సెలవులు వధా చేయకండి : ఏఎంఓ సూచన

నవతెలంగాణ-వెంకటాపురం

విద్యార్థులు వేసవి సెలవులను వధా చేయవద్దని వచ్చే తరగతులపై దష్టి సారించాలని జిల్లా పాఠశాలల పరిపాలనా అధికారి బద్ధం సుదర్శనరెడ్డి విద్యార్థులకు సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని జడ్పీఎస్సెస్ పాఠశాలలో బాటు అలుబాక జిల్లా పరిషత్,తానిపర్తి పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రుల తో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. వేసవి సెలవులను వధా చేయకుండా ప్రత్యేకంగా దష్టి సారించాలన్నారు. గణితం,సమాన్యశాస్త్రం పాఠ్యంశాలకు సంబంధించి ప్రగతి పత్రాలను విద్యార్థులకు అందజేశారు. మండల నోడల్ అధికారి శ్రీనివాసరావు, సుజాత, సీఆర్పీ లు నరసింహారావు,రాజారావు,వెంకటాపురం పాఠశాల చైర్మన్ రమేష్ తదితరులు పాల్గొన్నారు

దళారుల నమ్మి రైతన్న మోసపోవద్దు : సొసైటీ చైర్మన్

నవతెలంగాణ-ఎల్కతుర్తి

దళారుల నమ్మి రైతన్న మోసపోకూడదని సొసైటీ చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ అన్నారు. సోమవారం లోని కోతుల నడుమ, చింతలపల్లి, దామెర, సూరారం, తదితర గ్రామాల్లో సొసైటీ ఆధ్వర్యంలో చేపట్టిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎంపీపీ మేకల స్వప్న ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం అమ్ముకోవాలని రైతులకు సూచించారు. ఏ గ్రేడ్ వరి ధాన్యం క్వింటాకు 2060 రూపాయలు, బి గ్రేడ్ వరి ధాన్యానికి 2040 రూపాయలు చెల్లిస్తున్నామన్నారు. రైతు ధాన్యం అమ్మిన వారం రోజులుగా, నేరుగా రైతు ఖాతాలోనే జమ చేస్తామన్నారు. మొన్న కురిసిన అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి నగేష్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కడారి రాజు, మండల పార్టీ అధ్యక్షుడు గోడిశాల సమ్మయ్య గౌడ్, సర్పంచులు సామల జమున సురేష్ రెడ్డి, కుడితాడి అనిత రాజు, ఎంపీటీసీలు, బొంకూరి రజిత రవీందర్, చెవుల కొమురయ్య , బ్యాంకు సీఈఓ తిరుపతి హింగే శివకుమార్, తదితరులు ఉన్నారు.

నిట్ విద్యార్థుల ఆధ్వర్యంలో వైద్య శిబిరం

నవతెలంగాణ-కాజీపేట


జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్, ఇన్స్టిట్యూట్ హెల్త్ సెంటర్, జాతీయ సాంకేతిక విద్యాలయం నిట్ వరంగల్ విద్యార్థుల ఆధ్వర్యంలో ముద్దునూరు గ్రామంలో సోమవారం వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నిట్ వరంగల్ డీన్ పులి రవి కుమార్,గ్రామ సర్పంచ్ సురేందర్ రెడ్డి హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. డాక్టర్ అంచూరి కార్తీక్, డాక్టర్ కార్తీక్ చింతల, డాక్టర్ ప్రదీప్ దొడ్డ పాల్గొని ప్రజలకు సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా పులి రవికుమార్ మాట్లాడుతూ వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేసి 200 మందికి పైగా గ్రామస్తులకు ఆరోగ్య పరీక్ష నిర్వహించి మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

ఆరుగంటపల్లిలో రెండో విడత కంటి వెలుగు

నవతెలంగాణ-వాజేడు

మురుమూరు గ్రామపంచాయతీలో ఆరుగంటపల్లి గ్రామం లో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంపీపీ శ్యామల శారద,సర్పంచి పూసం నరేష్, వైస్ సర్పంచ్ కోటేశ్వరరావు, వైద్య సిబ్బంది కోటిరెడ్డి,చిన్న వెంకటేశ్వర్లు, కన్యాకుమారి,రాజేశ్వరి,ఆశా కార్యకర్తలు మరియు అంగన్వాడి టీచర్ పాల్గొన్నారు.


నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

3
జనగామ, మహబూబాబాద్, వరంగల్
మంగళవారం 25.04.2023


నేలకొరిగిన పంట అంచనా 125 ఎకరాలు

నవతెలంగాణ-లింగాలగణపురం



నిన్న కురిసిన ఈదురు గాలుల వడగళ్ల వర్షానికి పలు గ్రామాలలో సుమారు 125 ఎకరాల పంటలు నేలకొరిగాయని ఏవో వెంకటేశ్వర్లు తెలిపారు. మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు తహసీల్దార్ అంజయ్యతో కలిసి పటేల్ గూడెం, కుందారం, నవాబుపేట, లింగాలఘనపురం,గుమ్మడవెల్లి,నేలపోగుల గ్రామాల్లో సోమవారం పర్యటించి పంటనష్టం అంచన వేశారు. నిన్న కురిసిన వడగండ్ల వానకు నేలకొరిగిన పంటలను పరిశీలించడం జరిగింది. మండలంలో 125 ఎకరాల వరి పంట నేలకొరిగినట్లుగా గుర్తించడం జరిగింది. అంచనా నివేదికలను జిల్లా ఉన్నతాధికారులకు అందజేస్తామని పేర్కొన్నారు.

బీఆర్ఎస్ ప్లీనరీ సమావేశాన్ని విజయవంతం చేయాలి


నవతెలంగాణ-పర్వతగిరి



వర్ధన్నపేటలో ఈనెల 25న జరిగే ప్లీనరీ సమావేశాన్ని పూర్తి స్థాయిలో జయప్రదం చేయాలని జెడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ సర్వర్ పిలుపు నిచ్చారు. మండలంలోని ఏబీతండా, చింత నెక్కొండ, బట్టు తండా గ్రామాలలో సోమవారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి వర్ధన్నపేటలో జరిగే ప్లీనరీ సమావేశం కొరకు గులాబీ చొక్కాలు జెండాగద్దెల గురించి సర్పంచ్‌లు మాలోతు ప్రమీల గోపి, గటిక సుష్మ మహేష్, భట్టు అమ్మి వీరన్న నాయక్, వార్డు సభ్యులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

భట్టి విక్రమార్కతో కొమ్మూరి చర్చలు


నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



కాంగ్రెస్ పార్టీ నాయకులు, సిఎల్పి లీడర్ భట్టి విక్రమార్కను సోమవారం కలిసిన మాజీ శాసనసభ్యులు, పిసిసి సభ్యులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి చర్చించారు. పీపుల్ మార్చ్ పేరుతో భట్టి చేపట్టిన పాద యాత్ర ఈ నెల 28న జనగామ నియోజకవర్గంలో ప్రవేశిస్తున్నందున ఆయనను కలిసి చర్చించారు. పాదయాత్రను విజయవంతం చేయడం కోసం అవసరమైన సలహాలను,సూచనలను అడిగి తెలుసుకున్నారు. హసన్‌పర్తిలో కలుసుకొని పాదయాత్రలో పాల్గొన్నట్లు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి తెలిపారు. జనగామ నియోజకవర్గంలో చేపట్టే పీపుల్స్ పాదయాత్రలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆయన వెంట చీటాకోడూర్ పిఏసిఎస్ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి, హన్మంతాపూర్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్, హర్షద్, దాసరి క్రాంతి తదితరులున్నారు.

నీటి నిలువపై అవగాహన


నవతెలంగాణ-తరిగొప్పుల



రైతులు వ్యవసాయ క్షేత్రంలో నీటి నిలువ చేయడం వల్ల జరిగే ప్రయోజనాల పై లోడి సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో మనోస్ యూనిదస్ సౌజన్యంతో డైరెక్టర్ విజయపాల్‌రెడ్డి ఆదేశానుసారం మండలంలోని బోత్తలపర్రె గ్రామంలో రైతులకి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ యం.బాలశౌరి పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు వ్యవసాయ క్షేత్రంలో నీటి నిలువ ఉండేలా చేసి భూ సారాన్ని కాపాడుకుని అధిక దిగుబడి పంటలు పండించడం పై పలు సూచనలు చేశారు. రసాయనాలు వాడి వ్యవసాయం చేస్తే కలిగే నష్టాలు, సేంద్రియ పద్ధతుల్లో వ్యవసాయం చేస్తే కలిగే ఉపయోగాలు గురించి రైతులకి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కోడం సత్యనారయణ, రవీందర్, బిచ్చు, తిరుమల, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం

నవతెలంగాణ-తరిగొప్పుల



మండల పరిధిలోని బొంతగట్టునాగారం గ్రామ శివారులో గల ఏడు పోచమ్మల వద్ద పిఏసిఎస్ ఆధ్వర్యంలో యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పిఏసిఎస్ చైర్మన్, డిసిసి డైరెక్టర్ కేసిరెడ్డి ఉపేందర్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను దళారుల చేతుల్లో పెట్టి మోసపోవద్దు అనే ఉద్దేశంతో ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో తమ ధాన్యం అమ్ముకొని లాభాలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ హరిప్రసాద్, ఎంపీటీసీలు మధుసూదన్ రెడ్డి, జూమ్లాల్ నాయక్, బారాస మండల అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి, యువత అధ్యక్షుడు సుధీర్, సర్పంచులు ప్రభుదాస్, రవి, జిల్లా నాయకులు కిష్టయ్య గౌడ్ రాజేశ్వర్ గౌడ్, లింగం, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రాల ఏర్పాటు

తొర్రూరు డీఎస్పీ రఘు


నవతెలంగాణ-పెద్దవంగర



వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకే జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తొర్రూరు డీఎస్పి రఘు అన్నారు. మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఆదేశాలతో స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎంపీపీ ఈదురు రాజేశ్వరి ఐలయ్య, జెడ్పీటీసీ శ్రీరామ్ జ్యోతిర్మయి సుధీర్, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మతో కలిసి సోమవారం ప్రారంభించారు. అనంతరం డీఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖ ప్రజలకు సేవలు అందించడంలో ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. వేసవికాలంలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రజల దాహార్తిని తీర్చేందుకు యువత చలివేంద్రాలను ఏర్పాటు చేయడానికి ముందుకు రావాలన్నారు. ఈకార్యక్రమంలో సీఐ సత్యనారాయణ, ఎస్సై రాజు, ఎంపీటీసీల ఫోరం మండల కన్వీనర్ ఏదునూరి శ్రీనివాస్, సీనియర్ నాయకులు శ్రీరామ్ సుధీర్, బొమ్మరబోయిన రాజు, పీఏసీఎస్ డైరెక్టర్ అనపురం రవి, ఉపసర్పంచ్ శ్రీరాం రాము, బోనగిరి లింగమూర్తి, రామచంద్రు తండా సర్పంచ్ జాటోత్ చిలకమ్మ హేమని, ఉపసర్పంచ్ జాటోత్ అమల సక్రు, ఏఎస్సై విజయ రాజు, పోలీస్ సిబ్బంది బాలాజీ, రాం నారాయణ, సురేష్, శ్రీనివాస్, రవి, మహేష్, విజయ్, స్వాతి, అనిత తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి


నవతెలంగాణ-పెద్దవంగర



ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యం విక్రయించాలని సర్పంచులు జాటోట్ చిలకమ్మ హేమని, నెమరుగొమ్ముల ప్రవీణ్ రావు అన్నారు. సోమవారం మండలంలోని రామచంద్రు తండా, వడ్డెకొత్తపల్లి గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వారు పీఏసీఎస్ డైరెక్టర్ అనపురం రవితో కలిసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ అన్నదాతలను అన్ని విధాల ఆదుకోవడానికి ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటలను దళారులకు విక్రయించి అన్నదాతలుమోసపోవద్దన్నారు. తేమ తక్కువ ఉన్న ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి గరిష్ట మద్దతు ధర 2,060 పొందాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు సాయిని ఝాన్సీ రవి, ఏపీఎం నరేంద్ర కుమార్, ఉపసర్పంచులు జాటోత్ అమల సక్రు, శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి మురళి, తంగళ్ళపల్లి మల్లికార్జున చారి, మాజీ ఎంపీటీసీ జాటోత్ వెంకన్న, నూకల అనిల్, బోజ్యా, రఘులాల్, అనపురం చంద్రమౌళి, ప్రదీప్, యాకు, బుజ్జమ్మ, రమేష్, నోడల్ ఇంచార్జి మహేష్, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు రాంపాక శేఖర్, అనపురం శ్యాం పాల్గొన్నారు.

లేబర్ కోడ్స్ రద్దుకై పోరాడుదాం : ఐఎఫ్‌టీయూ


నవతెలంగాణ-కొత్తగూడ



ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ, కార్మిక హక్కులు లేబర్ కోడ్స్ రద్దుకై మనమంతా కలిసి పోరాడదామని ఐఎఫ్‌టియు కొత్తగుడ గూడూరు గంగారం ఏరియా కమిటీ కార్యదర్శి పసునూరి రాజమల్లు పిలుపు నిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో గ్రామ గ్రామాన మేడే కార్యక్రమాన్ని నిర్వహించాలని గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు దేశంలో రాష్ట్రంలో అసంఘటిత రంగ కార్మికులు పనిచేస్తున్న కార్ఖానా పరిశ్రమలలో ఎనిమిది గంటల పని దినాన్ని అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ కార్మికులు కుమారస్వామి, శ్రీను, వీరస్వామి, మునేందర్, పాపయ్య, వీరస్వామి, హమాలీ కార్మికులు అంబటి మల్లేష్, మామిళ్ళ శ్రీను, ఈగం రవి, మురళి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలి


నవతెలంగాణ-పర్వతగిరి




వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని వడ్లకొండ గ్రామంలో ప్రతిమ రిలీఫ్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో గ్రామంలో బీపి, షుగర్ అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఉచిత ఓపి, వైద్య పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని స్థానిక సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు అమడగాని రాజుయాదవ్ తెలిపారు. గ్రామంలో సోమవారం ప్రతిమ హాస్పిటల్ ఆధ్వర్యంలో సొంత వాహనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడారు. హాస్పిటల్‌కు తీసుకెళ్లి, వైద్య పరీక్షలు నిర్వహించి, అనంతరం గ్రామానికి సొంత వాహనంలో పంపించే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. ఈ అవకాశాన్ని గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఉప్పలయ్య, గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రతిమ రిలీఫ్ హాస్పటల్ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అకాల వర్షంతో... రైతన్న అతలాకుతలం...

నవతెలంగాణ-ఖానాపురం



మండల కేంద్రంలో ఆదివారం సాయంత్రం కురిసిన అకాల వర్షానికి మండల రైతన్నలు అతలాకుతలమయ్యారు. ఎండ తీవ్రత నుండి ప్రజలకు ఉపశమనం ఇచ్చిన చల్లదనం రైతన్న పాలిట శాపంగా మారి పంటలపై ప్రతాపం చూపించింది.వడగళ్ల వర్ష గాలి దుమార తీవ్రతకు విద్యుత్ స్తంభాలు, చెట్లునేల కొరిగాయి.మండల వ్యాప్తంగా రైతుల వేసిన వరి పొలాలు చివరి దశలో ఉండడంతో పెనుగాలితో కురిసిన వడగళ్ల వర్షం తీవ్రతకు పంటలు నేలకొరకడమే కాకుండా వరి ధాన్యం నేలపాలయ్యింది.ఆరుకాలం కష్టించిన రైతులకు పంట అమ్ముకొని అప్పులు తీర్చుకునే సమయానికి వడగళ్ల వర్షం ఎదురు వచ్చి రైతులకు పెట్టుబడికి చేసిన అప్పులను మిగిల్చింది. అకాల వర్షం కౌలురైతును కోలుకోలేని దెబ్బతీసింది. ఆరు కాలం కష్టించిన రైతుకు అకాల వర్షం పంటలను నీటిపాలు చేసి రైతన్నకు కన్నీటిని మిగిల్చింది.అకాల వర్షాల వలన వ్యవసాయం చేసే రైతులు రాను రాను తగ్గు ముఖం పట్టే అవకాశం లేకపోలేదు.గత నెలలో కురి సిన వడగళ్ల వాన నుండి బయటపడ్డాం అనుకున్న రైతన్నను ప్రకృతి విలయతాండవం నుండి తప్పించుకొని పరిస్థితి లేనట్టుగా మారింది. మరో మూడు రో జులపాటు వర్షాలు ఉండడంతో రైతన్నలు, ప్రజలు బెంబేలెత్తుతున్నారు. అకాల వర్షం వలన పంట నష్ట పోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు వేడుకుంటున్నారు.నష్టపోయిన పంట పొలాలను స్థానిక ఎంపీపీ వేములపల్లి ప్రకాష్‌రావు, మండల వ్యవసాయ అధికారులు పరిశీలించి పంట నష్టం వాటిల్లిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని హామీ ఇచ్చారు.



బోడ పూలునాయక్, ఖానాపురం

30 ఎకరాలు కౌలుకు తీసుకొని వరి పంట వేశాను. సుమారుగా 10 లక్షలు అప్పు తెచ్చి పెట్టుబడి పెట్టాను. పంట చేతికి వచ్చే సమయానికి గాలికి, వడగండ్ల వాన తాకిడికి వరి ధాన్యం రాలి భూమి మీద పడిపోయింది. తెచ్చిన అప్పు మిగిలింది చివరికి చావే దిక్కుగా మారింది.ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలి.




భోగ శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి

అకాల వర్షంతో నష్టపోయిన పంటల వివరాలు నమోదు చేయాలని ప్రభుత్వం నుండి ఎటువంటి ఆదేశాలు మాకు రాలేదు. రైతుల కోరిక మేరకు పంట నష్టపోయిన పొలాలను పరిశీలిస్తున్నాము.

రైతుల పట్ల చైర్మెన్, బ్యాంకర్లు తీరు బాధాకరం

నవతెలంగాణ-నర్మెట్ట




రైతుల పట్ల చైర్మెన్, బ్యాంకర్లు అనుసరిస్తున్న వ్యతిరేక వైఖరి చాలా బాధాకరం అని సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కమలాకర్ రెడ్డి అన్నారు. సోమవారం నర్మెట్ట మండల కేంద్రములోని పిఏసీఎస్ కోనుగోలు కేంద్రం ప్రారంభంనికి గైహాజరు కావడం పై మండల బీఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కమలాకర్ రెడ్డి మాట్లాడుతూ నర్మెట్ట మండల పీఏసీఎస్ చైర్మెన్‌గా కేసిరెడ్డి ఉపేందర్‌రెడ్డి ఎన్నికై దాదాపు 3 సంవత్సరాల 6 నెలలు కావొస్తున్న రైతుల పట్ల చైర్మెన్, బ్యాంకర్లు అనుసరిస్తున్న వ్యతిరేక వైఖరి చాలా బాధాకరమని, స్థానిక ప్రజాప్రతినిధులకు ఏ విషయంలోనూ సరైన సమాచారం ఇవ్వకపోవడం, చాలా సందర్భాల్లో వడ్ల కొనుగోళ్ళ విషయంలో రైతులు ఎన్ని అవస్థలు పడ్డా కూడా కనీసం సెంటర్ల వద్దకు రాకపోవడం, అదే విదంగా గతంలో ట్రాన్స్ పోర్ట్ విషయం రైతులు 2 నుండి 3 నెలలు వడ్లు తరలించడానికి సమయం పట్టి రైతులు నష్టపోయారని అన్నారు. ఈ విషయాన్ని పదే పదే గుర్తుచేసిన కూడా పట్టించుకోకపోవడం రైతులందరు అసహనానికి గురయ్యారు. ఆ సందర్భంలో స్థానిక సర్పంచ్‌గా వడ్లను తురుపాల బట్టే యంత్రాన్ని తెప్పించడం జరిగింది. మరియు ట్రాన్స్ పోర్ట్ విషయంలో కూడా స్థానిక గ్రామంలోని ట్రాక్టర్లను మాట్లాడి వడ్లను తరలించడం జరిగింది. కరోనా సమయంలో కనీసం సెంటర్లను కూడా ప్రారంభించడానికి రాని చైర్మెన్, రైతులు ఫోన్లు చేస్తే కనీసం లిఫ్ట్ చేయకపోవడం లాంటివి కూడా చాలా సార్లు జరిగాయి.ధరణి పాస్ బుక్ వున్న రైతులు బ్యాంకుకు వెళ్లి సంబంధిత పేపర్లు చూపించిన కూడా బ్యాంకు మేనేజర్,ఫీల్డ్ ఆఫీసర్ రైతులకు ఇంకా పేపర్లు కావాలని తరచూ తహసీల్దార్ ఆఫీస్ చుట్టూ తిప్పడం, తీరా ఆఫీస్‌కు వెళ్తే వున్న పేపర్లు సరిపోతాయాని అధికారులు చెప్పడం రైతులకు ఓపికను నశింపజేస్తున్నాయి. ఈ విషయాన్నీ చాలా సార్లు చైర్మెన్ ఉపేందర్ దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడం లేదని, బ్యాంకర్లు చైర్మెన్ వద్దకే వెళ్ళమనడడం రైతులకు పెద్ద తల నొప్పిగా మారింది.మండలంలోని రైతులు పడుతున్న ఇబ్బందుల విషయంలో ప్రతి సంవత్సరం మహాజన సభ ఏర్పాటు చేసి వాటి గురించి తెలుసుకోవడం జరుగుతుంది, కానీ ఇప్పటివరకు ఒక్క మహాజన సభను చైర్మెన్ నిర్వహించక పోగా కేవలం రిజిస్టర్లల్లో సంతకాలు మాత్రమే చేయిస్తున్నారు.ఏదైన కార్యక్రమం వున్న టైంకు రాకపోవడం, ప్రజాప్రతినిధులను గంటల తబడి చూసి నర్మెట్ట బీఆర్ఎస్ నాయకులు నర్మెట్ట, తరిగొప్పుల మండల కన్వీనర్ పెద్ది రాజిరెడ్డి, ఎంపీపీ గోవర్ధన్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సురేష్ వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారభించారు.

ప్రజావాణికి వినతులు వెల్లువ

నవతెలంగాణ-వరంగల్


బల్దియా ప్రధాన కార్యాలయం సమావేశం మందిరంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో బల్దియాకు చెందిన వివిధ విభాగాల ఉన్నతాధికారులు పాల్గొని ప్రజల నుండి వినతులు స్వీకరించారు. ప్రజావాణిలో మొత్తం వివిధ విభాగాలకు చెందిన 50 ఫిర్యాదులు అందాయి. విభాగాల వారీగా టౌన్ ప్లానింగ్ విభాగం 21, పన్నుల విభాగం 8, ఇంజనీరింగ్ విభాగం13, పబ్లిక్ హెల్త్, శానిటేషన్ విభాగం 5, వాటర్ సప్లయ్ విభాగం 2, ఉద్యాన వనవిభాగం 1 ఫిర్యాదులు వచ్చాయని అధికారులు తెలిపారు. వరంగల్ మహానగర సంస్థ పరిధిలోని 2వ డివిజన్ హన్మకొండ జిల్లా హసన్‌పర్తి మండలం వంగపహాడ్ గ్రామ రెవిన్యూ పరిధిలో గల (526 సర్వేనంబర్) చింతల్ చెరువు ఎఫ్టీఎల్ పరిధిలో వెలుస్తున్న అక్రమ కట్టడాలు,చెరువు మధ్యలో 8 ఎకరాల చుట్టూర ప్రహరీగోడలు నిర్మించినా పట్టించుకునే ప్రభుత్వ అధికారే కరువైన దీన పరిస్థితి నెలకొన్నదని పేర్కొంటూ పౌర స్పందన వేదిక ప్రతినిధులైన అధ్యక్షులు కరేటి శంకర్ రావు, నల్లెల్ల రాజయ్యలు డిప్యూటీ కమిషనర్ రవీందర్ యాదవ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్ రవీందర్ యాదవ్, డిప్యూటీ కమిషనర్లు అనిసుర్ రషీద్, జోనా, శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఈలు కృష్ణ రావు,ప్రవీణ్ చంద్ర, సిఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, సిటీప్లానర్ వెంకన్న, బయలజీస్ట్ మాధవరెడ్డి, డిఎఫ్ఓ శంకర్‌లింగం పాల్గొన్నారు.



పేదల సంక్షేమాన్ని విస్మరిస్తున్న ప్రభుత్వాలు

నవతెలంగాణ-వరంగల్


పేదల సంక్షేమాన్ని ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయని సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించిన అనంతరం కలెక్టర్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా నాయకులు చిర్ర సూరి మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని, సొంత జాగా ఉన్నవారికి ఇంటి నిర్మాణమునకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రూ.10 లక్షల ఇవ్వాలని, సొంత ఇంటి స్థలం లేని వారికి ప్రభుత్వ భూమిని కేటాయించాలని, తెల్లరేషన్ కార్డు లబ్ధి దారులకు 12 రకాల నిత్యవసర సరుకులు, 10 కేజీల సన్న బియ్యం రేషన్ షాపుల ద్వారా ఉచితంగా అందించాలని, కొత్తపెన్షన్స్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు పేదప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ పథకాలు అందే విధంగా చొరవ చూపాలని కోరారు. లేకపోతే పెద్దఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా వరంగల్ జిల్లా నాయకులు పసునూరిరాజు,పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు నరసింహారావు, సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా వరంగల్, నర్సంపేట డివిజన్ నాయ కులు అడ్డూరి రాజు, మైదం పాణి, సాబీరికాని మోహన్, కత్తుల కొమురన్నదార లింగన్న, అల్లం నారాయణ, జవహర్ లాల్, మనోహర చారి, రాజేందర్, ఎల్లయ్య, చిన్న స్వామి, వెంకటేష్, మల్లేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే తీరుపై కౌన్సిలర్ల నిరసన

ఏకపక్షంగా పనులు కేటాయిస్తున్నాడని ఆవేదన - కౌన్సిలర్ల హక్కులు కాపాడుకుంటాం - త్వరలో భవిష్యత్తు కార్యాచరణ

నవతెలంగాణ-మహబూబాబాద్



అభివృద్ధి పనుల కేటాయింపు నిధుల నిర్ణయాలపై మహబూబాబాద్ మున్సిపల్ కౌన్సిలర్లను ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ విస్మరించడం పై అధికార, ప్రతిపక్ష (బీఆర్ఎస్, సీపీఐ, సీపీఎం) కౌన్సిలర్లు సమావేశమై నిరసన తెలిపారు. ఎమ్మెల్యే శంకర్ నాయక్ కౌన్సిలర్లను పట్టించుకోకుండా ఏక పక్ష నిర్ణయాలు తీసుకుంటున్నారని కౌన్సిలర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఒక వైపు వార్డులకు 1 కోటీ రూపాయలు కేటాయించాలని కౌన్సిలర్లు అడుగుతుంటే ఎమ్మెల్యే శంకర్ నాయక్ వార్డులలో సంభందం లేని వ్యక్తులతో కలియ తిరుగుతూ ఏక పక్ష నిర్ణయాలుతీసుకుంటున్నారన్నారు. 14,15వ ఆర్థిక సంఘం నిధులు, పట్టణ ప్రగతి నిధులు వివిధ నిబంధనలతో 3 ఎండ్లుగా కౌన్సిల్‌లో (అన్ని పార్టీల) కౌన్సిలర్లు పలు సందర్భాల్లో కలెక్టర్, ఎమ్మెల్యే, ఎంపీ, ఎంఎల్సీ దృష్టికి తీసుక రావడం జరిగిందని, ఆ నిబంధనల వలన వార్డులకు నిధులు రాలేదు అన్నారు. ఇప్పుడు సీఎం కేసీఆర్ మహబూబాబాద్ మున్సిపాలిటీకి కేటాయించిన 50 కోట్ల నిధులను కలెక్టర్, మంత్రి, ఎమ్మెల్యే ఎంపీ, ఎంఎల్సీ కౌన్సిలర్లు సమన్వయంతో చేయాల్సి ఉండగా కేవలం ఎమ్మెల్యే ఒక్కడే ఈ నిధుల పనుల కేటాయింపు పై మహబూబాబాద్ మున్సిపాలిటీ వార్డులలో పర్యటించడం సమంజసం కాదన్నారు. 3 ఎండ్లుగా నిధులు లేక వార్డులలో అభివృద్ధి జరగక పోవటం వల్ల వార్డుల ప్రజలకు సమాధానం చెప్పా వచ్చిన కౌన్సిలర్లకు ఇప్పుడు ఏ రకంగా ఎమ్మెల్యే వ్యవహరిస్తున్న తీరు ఎంత వరకు సబబో చెప్పాలన్నారు. కౌన్సిలర్ల హక్కుల కోసం నిధులు కేటాయింపు కోసం భవిష్యత్తు కార్య చరణ చేపడతాం అని తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ వెన్నం లక్ష్మరెడ్డి, సీపీఎం ఫ్లోర్ లీడర్ సుర్ణపు సోమయ్య, సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్ సారధిరెడ్డి, బీఆర్ఎస్ కౌన్సిలర్ ఎడ్ల వేణు, సిపిఐ కౌన్సిలర్ బి.నీరజ రెడ్డి, కౌన్సిలర్లు భుజ్జి వెంకన్న, బానోత్ హరిసింగ్, అరెంపుల విజయమ్మ, పోతు రాజు, కోడి నాగ లక్ష్మి, భుఖ్య శ్రీను, బుక్య సునీత, రవి కుమార్, తాళ్ళ పల్లి జగన్, నిమ్మల శ్రీను పాల్గొన్నారు.

అత్యవసర సేవలపై అప్రమత్తంగా ఉండాలి

జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గుండాల మురళీధర్

నవతెలంగాణ-తొర్రూరు

గ్రామాల్లో ప్రజలకు అత్యవసర సేవలు అందించే క్రమంలో వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గుండాల మురళీధర్ అన్నారు. సోమవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా వర్కర్లకు ఇండక్షన్ ట్రైనింగ్ ప్రోగ్రామ్‌ను డాక్టర్ అంబరీషతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఆశలు వారి గ్రామాల్లో విధులు నిర్వర్తించే క్రమంలో కంటికి సంబంధిత వ్యాధులపై, చెవి, అత్యవసర సమయాల్లో తీసుకోవలసిన చర్యల గురించి అవగాహన కల్పించారు. అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఓఈఈఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మీరజ్, డాక్టర్. జ్వలిత ఇన్చార్జి డిపిహెచ్ఎస్ మంగమ్మ. సిహెచ్ఓ రుద్రపతి విజయ్ కుమార్, పీహెచ్ఎన్ మెరీనా, ట్యూటర్స్ రత్న కుమారి, హేమలత, అన్నమేరి, సబ్ యూనిట్ ఆఫీసర్ యాకయ్య, శ్రీనివాస్, సూపర్వైజర్ జయ మని, అనంత లక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో కాడెద్దు మృతి


నవతెలంగాణ- తొర్రూర్ రూరల్



విద్యుదాఘాతంతో కాడెద్దు మృతి చెందిన ఘటన సోమవారం మండలంలోని మడిపల్లి శివారు పీజీ తండాలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఆ తండాకు చెందిన ధరావత్ జవహర్లాల్‌కు చెందిన కాడెద్దు ధరావత్ తుకారాం వ్యవసాయ భూమిలో ఉన్న కరెంటు తీగలు ఆదివారం కురిసిన అకాల వర్షంతో పాటు గాలి దుమారానికి కరెంటు పోలు విరిగాయి. దీంతో కరెంటు తీగలు వేలాడుతుల క్రమంలో పశువులు మేత మేస్తుండగా ప్రమాదవశాత్తు తీగలు కాడెద్దుకు తగిలి మృతి చెందింది. కాడెద్దు విలువ 70 వేలు ఉంటుందని, ప్రభుత్వం తనను ఆదుకోవాలని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతోనే కాడెద్దు మృతి చెందిందని వాపోయాడు. ప్రభుత్వం స్పందించి తమకు నష్టపరిహారాన్ని అందించాలని కోరారు.

వడగళ్ల వానతో నేలమట్టమైన ఇండ్లు


నవతెలంగాణ-చెన్నారావుపేట



ఆదివారం రాత్రి ఈదురు గాలులు, కురిసిన అకాల వర్షంతో ఇండ్లు నేలమట్టమై మరికొన్నిచోట్ల పక్షికంగా దెబ్బతిన్నాయి. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని జోజిపేట గ్రామపంచాయతీ పరిధిలో అల్వాల ఆనందం అర్ధరాత్రి కుటుంబ సభ్యులు నిద్రిస్తున్న సమయంలో ఇంటి పక్కనే ఉన్న భారీ వృక్షం విరిగి ఒక్కసారిగా ఇంటిపై పడడంతో రేకులు, గోడ కూలి పెను ప్రమాదం తప్పింది.విషయం తెలుసుకున్న స్థానిక సర్పంచి బాలజోజి, మాజీ జెడ్పిటిసి జున్నుతుల రాంరెడ్డి, సోమవారం బాధితుల ఇండ్లలోకి వెళ్లి పరామర్శించి ధైర్యం చెప్పారు. ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి ప్రభుత్వం నుంచి మండల కేంద్రంలో ఇండ్లు కోల్పోయిన బాధితులందరికీ డబుల్ బెడ్ రూమ్, సహాయం అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. పరామర్శించి వారిలో చీర కుమార్ స్వామి, ఆరోగ్యం, జన్ను సాంబయ్య, జన్ను సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

కాకతీయ నగర్ పాఠశాల స్థలాన్ని రక్షించాలి

నవతెలంగాణ-నర్సంపేట



పట్టణంలోని కాకతీయనగర్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల స్థలాన్ని పరీక్షించాలని ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ కోరారు. సోమవారం జిల్లా కలెక్టర్ ప్రావీణ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ 9వార్డు (కాకతీయనగర్) పరిధిలో ఉన్న ప్రభుత్వ పాఠశాల మూతపడిందని, నిరుపయోగంగా ఉండడంతోదీని పరిధిలోని 20 గుంటల ఇట్టి స్థలాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. నర్సంపేట-నెక్కొండ ప్రధాన రహదారి పక్కన ఉన్న ఆ స్థలం ధర అతి విలువ పలుకుతుండడంతో కాలనీకి చెందిన ఓ వ్యక్తి తనకు పట్టా ఉందని కబ్జా చేయడానికి పూనుకుంటున్నాడన్నారు. వెంటనే స్థలాన్ని కాపాడి వచ్చే విద్యా సంవత్సరం నుంచి తిరిగి పాఠశాలను పునప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్, వినయ్, ప్రసాద్, రాజేందర్, మురళి, వంశీ, రవీందర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్‌లో ఏర్పాట్ల పరిశీలన

నవతెలంగాణ-నర్సంపేట



బీఆర్ఎస్ నర్సంపేట నియోజకవర్గ ప్లీనరీకి ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. ప్రధాన రహదారులన్ని గులాబీ మయమైయ్యాయి. వ్యవసాయ గ్రేన్ మార్కెట్‌లో నిర్వహించనున్న ప్లీనరీలో బీఆర్ఎస్ నియోజకవర్గ ముఖ్య శ్రేణి క్యాడర్, క్రియాశీలక సభ్యులు హాజరు కానున్నారు. వీరందరికీ ఎంట్రీ పాస్‌లు జారీ చేశారు. ఈ సభలో 15 తీర్మానాలను ప్రవేశపెట్టనున్నట్లు బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రకటించారు. సోమవారం ప్లీనరీ ఏర్పాట్లను పరిశీలించారు. ప్లీనరీ విజయవంతం చేయడానికి ఆయా మండలాల బీఆర్ఎస్ నాయకులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఎంట్రీ పాస్‌లు ఉన్న వారికే ప్లీనరీలో ప్రవేశం ఉంటుందని ఎట్టి పరిస్థితుల్లోనూ లోనికి ప్రవేశించడం కుదరదని నిర్వాహకులు ప్రకటించారు.

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి అన్నారు. సోమవారం చిల్పూర్ మండలం చిన్న పెండ్యాల, వెంకటాద్రి పేట, కొండా పూర్, నష్కల్, వంగాల పల్లి గ్రామాల్లో ఐకెపి మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎంపీపీ బొమ్మిశెట్టి సరితాబాలరాజుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతుల శ్రేయస్సు లక్ష్యంగా రైతు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రప్రభుత్వం తెలంగాణా అన్నారు. ఏ-గ్రేడ్ ధాన్యం ధర రూ.2060, సీ-గ్రేడ్ రూ.2040 చొప్పున ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. గ్రామాల్లో దళారులకు ధాన్యం విక్రయించి నష్టపోవద్దని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మామిడాల లింగారెడ్డి, ఎంపిటిసి తాళ్ళపల్లి ఉమాసమ్మయ్య, రైతు కో ఆర్డినేటర్ జనగాం యాదగిరి, డైరెక్టర్లు రాజన్ బాబు, రంగు హరీష్, ఏపీఎం రమేష్, మహిళా సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

స్ట్రీట్ వెండర్లపై పన్నుల భారం విరమించుకోవాలి

సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్




నవతెలంగాణ-మహబూబాబాద్

రోజంతా వీధుల్లో చిరు వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగించే స్ట్రీట్ వెండర్లపై మున్సిపాలిటీ పన్నుల భారం మోపడం తగదని వెంటనే పన్నుల భారాన్ని విరమించుకోవాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ డిమాండ్ చేశారు. సోమవారం పెరమాళ్ళ జగన్నాథం భవనంలో స్ట్రీట్ వెండర్స్ విస్తృత సమావేశం పులిగుజ్జు వెంకన్న అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగిస్తూ రోజంతా వీధుల్లో వ్యాపారం చేస్తూ సరైన గిరాకీలేక ఆర్థికంగా ఇబ్బందుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. చిరువ్యాపారాలు నిర్వహించుకొనుటకు పెట్టుబడులు పెట్టేందుకు డబ్బులు లేక అప్పుల పాలవుతున్నారని, ప్రభుత్వం స్పందించి స్ట్రీట్ వెండర్లకి వడ్డీ లేని రుణం ఒక లక్ష రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. స్ట్రీట్ వెండర్లందరికీ ఇంటి స్థలాలు ఇచ్చి, ఇంటి నిర్మాణానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి 15 లక్షలు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు, ఉపాధ్యక్షులు సమ్మెట రాజమౌళి, పట్టణ నాయకులు తోట శ్రీనివాస్ పాల్గొన్నారు. అనంతరం స్ట్రీట్ వెండర్స్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పులిగుజ్జు వెంకన్న, ఉపాధ్యక్షులుగా కొమ్ము శ్రీను, కవిత, ప్రధాన కార్యదర్శిగా తోట పుష్ప, సహాయ కార్యదర్శులుగా ఆనంద్, లక్ష్మణ్, కోశాధికారిగా షేర్ల శ్రీనులతోపాటు 23 మందితో కమిటీ ఎన్నికైంది.


ప్లీనరీ సమావేశాన్ని విజయవంతం చేయాలి : ఎమ్మెల్యే


నవతెలంగాణ-బయ్యారం



ఇల్లందు నియోజకవర్గ ప్లీనరీ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఇల్లందు ఎమ్మెల్యే భానోత్ హరిప్రియ నాయక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈ నెల 25 న ఇల్లందులో జరుగుతున్న బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ప్లీనరీ సమావేశానికి ముఖ్య నాయకులు పాల్గొనాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు తాతా గణేష్, సొసైటీ వైస్ చైర్మన్ గంగుల సత్యనారాయణ, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బత్తిని రామ్మూర్తి గౌడ్, మండల పార్టీ ఉపాధ్యక్షులు, సొసైటీ డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి, జిల్లా ఆత్మ కమిటీ సభ్యులు ఏనుగులు ఐలయ్య, బానోతు శ్రీను, మండల రైతుబంధు అధ్యక్షులు రేఖ ఉప్పలయ్య, ఎంపీటీసీ వజ్జా భద్రయ్య, మండల యూత్ అధ్యక్షులు బానోతు లక్ష్మణ్ నాయక్, మండల పార్టీ నాయకులు చెరుకుపల్లి రవి, చాపల వెంకన్న, తునికిపాటి నాగేందర్, తొట్టి కృష్ణ, బియ్యాని వెంకటజానయ్య, దారావత్ శివాజీ తదితరులు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
జనగామ, మహబూబాబాద్, వరంగల్
మంగళవారం 25.04.2023





స్వాగతం పలికిన మండల ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం



నవతెలంగాణ-సంగెం

నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి ఎం.వెంకటేశ్వరరావును సోమవారం మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ క్షేత్రస్థాయి పరిశీలకుల (ఫీల్డ్‌అసిస్టెంట్లు) సంఘం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నూతనంగా వచ్చిన ఎంపీడీఓ మాట్లాడుతూ ఉపాధి హామీలో అనుకున్న గమ్యాన్ని చేరుకోవాలంటే అందరూ కలిసికట్టుగా పనిచేసి, కూలీలకు పనిదినాలు పూర్తయ్యే విధంగా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చింతిరెడ్డి తిరుపతిరెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్లు రవి, శ్రీను, ఆకుల రాజు, అశోక్ ఉపేందర్, హరినాథ్, దేవ్ సింగ్, శ్రీదేవి, లలిత, రాజ్ కుమార్, లింగమూర్తి పాల్గొన్నారు.

అతివేగం ప్రమాదకరం : ఎస్సై సంతోష్ కుమార్



నవతెలంగాణ-చిన్నగూడూరు

అతివేగ ప్రయాణం ప్రమాదకరమని ఎస్సై సంతోష్ కుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జిల్లా కేంద్రానికి వెళ్లే రహదారిలో వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రయాణం చేసేటప్పుడు హెల్మెంట్ తప్పక ధరించాలని, సరైన ధృవపత్రాలు వెంట ఉంచుకోవాలి అని అన్నారు. రాత్రి సమయంలో జరిగే రోడ్డు ప్రమాదాలను నివారించడానికి వాహనాలకు రేడియం స్టిక్కర్లను అంటించారు. అతివేగంతో వెళ్లి ప్రమాదాల బారిన పడవద్దని, మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. రోడ్డు నియమ నిబంధనలను తప్పక పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది రాము ఉన్నారు.

క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడే నిందితుల అరెస్ట్

నాలుగు మొబైల్ ఫోన్స్ - 5.50 లక్షల నగదు స్వాధీనం



నవతెలంగాణ-మహబూబాబాద్

ఆర్గనైజర్ క్రికెట్ బెట్టింగ్ పాల్పడుతున్న నలుగురిని అరెస్ట్ చేసి నాలుగు ఫోన్లు ఐదు లక్షల 50 వేల నగదు స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్ ఫోర్స్ సీఐ శ్రీనివాస్ తెలిపారు.మహబూబాబాద్ టౌన్ పోలీసు వారు గత కొన్ని రోజులుగా క్రికెట్ బెట్టింగ్ పై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేశారు. సోమవారం నమ్మదగిన సమాచారంతో చట్టవిరుద్ధంగా క్రికెట్ బెట్టింగ్ నిర్వహించే వ్యక్తులపై మహబూబాబాద్ టాస్క్ ఫోర్స్ పోలీస్ మహబూబాబాద్ టౌన్ పోలీసు వారి ఆధ్వర్యంలో మహబూబాబాద్ టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో దాడులు నిర్వహించి క్రికెట్ బెట్టింగ్ నిర్వహించే నలుగురుని అరెస్టు చేసినట్లు సీఐ తెలిపారు. అరెస్ట్ అయిన వారిలో ఖమ్మంకు చెందిన తొట్టెంపూడి విక్రమ్, ఏలూరుకు చెందిన రామకృష్ణ, గుంటూరు ఆనంద్ కిరణ్, ఖమ్మం ముస్తఫా నగర్ చెందిన దార ప్రవీణ్ కుమార్ ఉన్నారు. బెట్టింగ్ రూపంలో దోపిడి చేస్తున్న వారిపై పిడి యాక్ట్ కూడా నమోదు చేస్తామని అన్నారు. ఈ కేసులో మహబూబాబాద్ టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్ఐ ఎస్‌బీ సంతోష్, రమేష్, వెంకన్న, కోటేశ్వరరావు, రామకృష్ణ, దిలీప్, వీరస్వామిలను అభినందించి రివార్డ్ అందజేయడం జరిగింది.

అక్రమార్కులకు అండగా ఎస్ఐ



నవతెలంగాణ-లింగాలఘనపురం

తమ వ్యవసాయ భూమిలో ఎస్ఐ ప్రవీణ్ కుమార్ దౌర్జన్యంగా హద్దురాళ్లు పాతడం కాకుండా నీ ఇష్టం వచ్చిన చోట చెప్పుకోపో అంటూ బెదిరింపులకు పాల్పడుతున్నాడని తాటిపాముల రామ నరసయ్య, శారద ఆరోపించారు. సోమవారం మండలంలోని కళ్లెం గ్రామంలో రెవెన్యూ రికార్డు ప్రకారం సర్వే నెంబర్లు 419, 420, 421, 422లో ఏడెకరాల భూమి ఉన్నది. ఇట్టి భూమిని తాటిపాముల రాంనర్సయ్య దగ్గర కొనుగోలు చేశామన్నారు. తమ భూమి వెనకాల తాటిపాముల శ్రీనివాస్ ఎకరం 30 గుంటల భూమిని జనగామ పట్టణానికి చెందిన డాక్టర్ వెంకటేశ్వర్లు కొనుగోలు చేసుకున్నారు.డాక్టర్ వెంకటేశ్వర్లుకు మద్దతుగా ఎస్ఐ ప్రవీణ్ దౌర్జన్యంగా తమ భూమిలోకి వచ్చి కణిలను దగ్గర ఉండి పాతి ఇచ్చారని తెలిపారు. భూముల విషయంలో పోలీసులు జోక్యం చేసుకోవద్దని ఉన్నప్పటికీ ఎస్సై తమ భూములపై వచ్చి ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరించడం సరికాదన్నారు.ప్రజలకు న్యాయం చేయాల్సిన పోలీసులేఇలా వ్యవహరిస్తే ఎట్లా అని ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంపై ఎస్సైని వివరణ కోసం ఫోన్ చేయగా బిజీగా వచ్చింది.

రజక వృత్తిదారులు ఉద్యమాలకు సిద్ధం కావాలి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

రజక వృత్తి దారులు హక్కుల్ని పరిరక్షించుకునేందుకు ఉద్యమాలకు సిద్ధం కావాలని ఆ సంఘం జిల్లా నాయకులు పొన్న బిక్షపతి పిలుపునిచ్చారు. సోమవారం మండలకేంద్రంలో ఆ సంఘం నాయకులతో కలిసి జిల్లా మహాసభల గోడ పత్రిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రజక వృత్తిదారుల సంఘం 23 సంవత్సరాలు పూర్తి చేసుకుని సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తున్నదని, వృత్తిని కాపాడే క్రమంలో అనేక పోరాటాలు నిర్వహించిన రజక సోదరులు, పోరాటాల గడ్డ ఐలమ్మ స్ఫూర్తితో అనేక పోరాటాలు జరిపామని తెలిపారు. జిల్లా కేంద్రంలో రజక వృత్తి దారుల సమస్యల పరిష్కారానికి సంఘటితమై సంఘం రాష్ట్ర మూడవ మహాసభలను ఈనెల 29,30న జిల్లా కేంద్రంలో వైష్ణవి గార్డెన్ నందు నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర మహాసభలకు పెద్ద ఎత్తున తరలి వచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఉపేందర్, రమేష్, రవి, మచ్చ బిక్షపతి, శ్రీనివాస్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

చరిత్ర, సైన్స్ పై కేంద్ర ప్రభుత్వ దాడిని ఖండిస్తున్నాం

టిఎస్ యూటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు మంగు జయప్రకాశ్

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

ఎన్‌సిఈఆర్టీ పాఠ్యాంశాల నుంచి జీవపరిణామ క్రమం, పునరుత్పత్తి పాఠ్యాంశాలను తొలగించటాన్ని, చరిత్రలో నుంచి మొఘలుల చరిత్ర, గాంధీ హత్య, గుజరాత్ అల్లర్లు తదితర పాఠ్యాంశాలను తొలగించటాన్ని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్ యూటీఎఫ్) జిల్లా ఉపాధ్యక్షుడు మంగు జయప్రకాశ్ తీవ్రంగా ఖండించారు. సోమవారం డివిజన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చరిత్ర, సైన్స్ పై మత శక్తుల దాడిగా పేర్కొంటూ, నూతన విద్యా విధానం పేరిట భారతీయ సమాజంపై కేంద్ర ప్రభుత్వ ధ్వంస రచన ప్రారంభమైందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా ఉన్న ఉన్నత శాస్త్ర సాంకేతిక విద్యా సంస్థలకు చెందిన 1800 మంది సైన్స్ అధ్యాపకులు, ఉపాధ్యాయులు, శాస్త్ర వేత్తలు ఎన్సీఈఆర్టీ చర్యలను తప్పుపడుతూ సంస్థ డైరెక్టర్ కు లేఖలు వ్రాశారని, అభ్యుదయ, ప్రజాస్వామిక వాదులు, సైన్స్ ప్రేమికులు అందరూ ఈ చర్యలను తీవ్రంగా ప్రతిఘటించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం విద్యను కాషాయీకరణం చేసే దిశగా తీసుకొచ్చిన నూతన విద్యా విధానంలో అశాస్త్రీయ భావనలను, పాఠ్యాంశాలను పొందుపరిచి మళ్లీ దేశాన్ని మధ్య యుగాల దిశగా తీసుకొని పోయి భావి భారత పౌరులుగా ఎదగాల్సిన నేటి పిల్లలను మూఢత్వంలో ముంచివేసే కుట్ర చేస్తోందన్నారు.కేంద్ర ప్రభుత్వం, ఎన్సీఈఆర్టీ తక్షణమే తమ నిర్ణయాలను ఉపసంహరించుకోవాలన డిమాండ్ చేశారు.

మిర్చి రైతుల నష్టపరిహారంలో చేతివాటం

పంట వేయని రైతులకు చెక్కులు - వేసిన రైతులకు పోలీసులచే దెబ్బలు



నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామ రైతు వేదికలో సోమవారం నాడు 2022లో వచ్చిన అకాల వర్షాలకు నష్టపోయిన మిర్చీ రైతులకు నష్టపరిహారం చెక్కులు పంచుతుండగా జల్లి గ్రామానికి చెందిన రైతు బోడ రవికి అమీనాబాద్ శివారులో భూమి ఉంది. ఆ భూమిలో మిర్చి పంట వేసి నష్టపోగా ఆ గ్రామ అమీనాబాద్ ఏఈఓ సంపత్‌ను తీసుకెళ్లి నష్టపోయిన మిర్చి పంటను చూపించగా తన పేరును నమోదు చేసుకున్నాడు. అమినాబాదులో అసలు మిర్చి పంట వేయని రైతులకు చెక్కులు పంచుతూ నా పంటను నష్టపోయిన విషయం చూపించాను కదా సారూ అంటూ ప్రాధేయపడుతుండగా పోలీసులను పిలిపించి తనను బలవంతంగా లాగేస్తూ దెబ్బలు కొట్టిస్తున్నారని ఆవేదన చెందుతూ అధికారులపై శాపనార్థాలు పెట్టాడు. ఈ విషయంలో అధికార పార్టీ నాయకుల కనుసన్నాల్లో కొంతమందికి మరికొంతమంది రైతుల వద్ద పర్సంటేజీలను మాట్లాడుకుని వారి పేర చెక్కులు రాస్తున్నారని ఈ విషయంలో వ్యవసాయ అధికారులపై సమగ్ర విచారణ జరిపి లక్షలాది రూపాయలు రైతుల ఖాతాల్లో కాకుండా వ్యవసాయ అధికారుల జేబుల్లోకి చేరుతున్నాయని రైతులు బాటంగానే విమర్శిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ జిల్లా ఉన్నతాధికారులు స్పందించి పార్టీలకు అతీతంగా పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందేలా చూడాలని మండల రైతాంగం కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో సూర్యపేట తండా సర్పంచ్ కిషన్, శంకరం తండా సర్పంచ్‌బద్రు, బాపునగర్ సర్పంచ్ మోహన్ వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

పెరిక కుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా మహేందర్

నవతెలంగాణ-పాలకుర్తి

పెరిక కుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా మండలంలోని వావిలాల గ్రామానికి చెందిన దొంగరి మహేందర్‌ను నియమిస్తూ సోమవారం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మద్ద లింగయ్య ఉత్తర్వులు జారీ చేశారు. జనగామలో జరిగిన జిల్లా కమిటీ ఎన్నిక సమావేశంలో మహేందర్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ సంఘ సేవలో సమయాన్ని కేటాయించి పేద కుటుంబాలకు సేవలందించి సంఘ అభివృద్ధికి పాటుపడతానని తెలిపారు. నా ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు మద్ద లింగయ్య, రాష్ట్ర ప్రధనకార్యదర్శి దొంగరి మనోహర్, దొంగరి సోమయ్య,ముతినేని కర్ణకర్, పెరం శ్రీనివాస్,శ్రీ రాం శ్రీనివాస్, నల్లపు రాజు తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజావాణి వినతులు పెండింగ్ లేకుండా చూడాలి : కలెక్టర్



నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రజా సమస్యలపై దరఖాస్తులు ఏవైనా ఉంటే వాటిని త్వరగా పరిష్కారం చేయాలని కలెక్టర్ అధికారులతో అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్లు అభిలాష అభినవ్, ఎం.డేవిడ్‌లతో కలిసి ప్రజల నుండి పలు సమస్యలపై దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా గార్ల మండలం జండా బజారు కాలనీవాసులు మిషన్ భగీరథ నీటి కొరకు పైపులైను వేసి ఇంతవరకు నీళ్ళ కనెక్షన్ ఇవ్వలేదని విచారించి మా యొక్క నీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. గార్ల మండలం గోపాలపురం గ్రామపంచాయతీకి చెందిన మాలోతు మాన్య ఉపాధి హామీ పథకం భూ అభివృద్ధి పథకంలో భావి మంజూరు కాగా 2011 సంవత్సరంలో ప్రారంభించి 25 ఫీట్లు తవ్విన తర్వాత రాయి రావడం వలన బ్లాస్టింగ్ కొరకు నా ఆర్థిక సమస్యల వలన అది పూర్తి చేయలేకపోయానని, నా ఆర్థిక ఇబ్బందుల దృష్ట్యా బ్లాస్టింగ్ ఖర్చులు, రాడ్ మెటీరియల్, సిమెంట్, క్రేన్ ఖర్చులు, ప్రభుత్వం ద్వారా ఇప్పించగలరని కోరారు.డోర్నకల్ మండలం ములకలపల్లి గ్రామానికి చెందిన రావూరి అనంతరావు ములకలపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలోని 82/ఏ, /2/1 సర్వే నెంబర్లో గల ఎకరం భూమిని కొనుగోలు చేసి అందులోని 20గుంటల భూమిని తన కూతురి పేర గిఫ్ట్ రిజిస్ట్రేషన్ చేసి పట్టా అయ్యాక ఇతర వ్యక్తులు అక్రమంగా తన కూతురి పేరుపై ఉన్న భూమిని అక్రమంగా అక్రమించుకున్నారని ఎంక్వైరీ చేసి తన కూతురు పేరుపై ఉన్న భూమికి పాస్ బుక్ ఇప్పించి తగు న్యాయం చేయాలని కోరారు.గార్ల మండలం తహసీల్దార్ బజార్‌కు చెందిన నాగటి మల్లమ్మ తను నిరుపేదని 20 సంవత్సరాలుగా ఇద్దరు పిల్లలతో ఒంటరిగా కూలిపని చేసుకుంటూ పిల్లల్ని పోషించుకుంటున్నానని, కిరాయి ఇంట్లో ఉంటున్నానని ఇప్పుడు కిరాయి కూడా కట్టలేని పరిస్థితిలో ఉన్నానని నాకు తహసిల్దార్ బజార్ ఉన్న 125 గజాల స్థలంలో ఇల్లు కట్టుకొనుటకు ప్రభుత్వం ద్వారా ఇల్లు మంజూరు చేయాలని కోరారు. మహబూబాబాద్ మండలంలోని బేథోల్ మాన్సింగ్ తండాకు చెందిన భూక్య చందా కురవి మండలంలోని సర్వే నెంబర్ 277లో తనకున్న 2 ఎకరాల 20 గుంటల భూమి అక్రమంగా తన పక్కన రైతు తన భూమిలోకి వస్తున్నాడని అందుకు సర్వే చేయించి హద్దులు పెట్టమని స్థానిక తహశీల్దార్ కార్యాలయానికి మీ సేవా ద్వారా దరఖాస్తు చేసుకుని చాలా రోజులైనప్పటికి ఇంతవరకు హద్దు రాళ్లను ఏర్పాటు చేయలేదని కావున ఇరువురి భూములకు వాటా ప్రకారంగా హద్దు రాళ్ళను నిర్ణయించి న్యాయం చేయాలనికోరారు. మాజీ కేంద్రమంత్రి పోరిక బలరాం నాయక్ నెల్లికుదురు మండలం మీటియాతండా గ్రామం పంతులు తండా నివాసం రైతుల భూ సమస్యలపై జిల్లా కలెక్టర్‌ని కలిసి సమస్యలను వివరించారు.ఈ రోజు నిర్వహించిన ప్రజావాణిలో వచ్చిన (98) దరఖాస్తులపరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ఏఐకేఎంఎస్ రెండవ మహాసభలను జయప్రదం చేయండి



నవతెలంగాణ-మట్టెవాడ

అఖిలభారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) తెలంగాణ రాష్ట్ర రెండవ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ సోమవారం నగరంలోని హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్లో సంఘం నాయకులు పోస్టర్ ఆవిష్కరన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు రాచర్ల బాలరాజు మాట్లాడుతూ యాదాద్రి జిల్లా ఆలేరులో సంఘం మహాసభలు ఈనెల 25,26,27 తేదీలలో జరుగుతాయని మొదటి రోజైన 25వ తేదీన మధ్యాహ్నం 12 గంటలకు మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణం నుండి రైతుకూలీ, ప్రదర్శన ప్రారంభమవుతుందని మధ్యాహ్నం రెండు గంటలకు బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు. ఈ సభకు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కే.అచ్యుత రామారావు అధ్యక్షత వహిస్తారని ప్రధానవక్తగా సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర సహాయ కార్యదర్శి ప్రసంగిస్తారని తెలిపారు.ఇతర వక్తలుగా ఏఐకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.రణధీర్, ఉపాధ్యక్షులు మామిడాల బిక్షపతి రాష్ట్ర సహాయ, కార్యదర్శులు గౌని ఐలయ్య, బి.భాస్కర్‌లతోపాటు యాదాద్రి జిల్లా సంఘం అధ్యక్షులు కళ్లెపు అడివయ్య, న్యూ డెమోక్రసీ పార్టీ ఆలేరు డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్‌లు ప్రసంగిస్తారని, అనంతరం అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య కళాకారులచే ప్రదర్శనలు ఉంటాయని వారు తెలిపారు. 25,26 తేదీలలో కామ్రేడ్ బేబక్కనగర్ కన్వెన్షన్ హాలులో ప్రతినిధుల సభ ఉంటుందన్నారు. ఏఐకేఎంఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి అశోక్ గాయల్, మహాసభలు ప్రారంభిస్తారని ముంచుకొస్తున్న ఫాసిజం అనే అంశంపై హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ ప్రమాదంలో వ్యవసాయ రంగం అను అంశంపై ఏఐకేఎంఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ చిట్టిపాటి వెంకటేశ్వర్ల, రైతు స్వరాజ్య వేదిక నాయకులు కన్నెగంటి రవి రైతుకు దక్కని మద్దతు ధర అనే అంశంపై ప్రసంగిస్తారని వారు తెలిపారు. ఈ మహాసభలలో సంఘం నాయకత్వన జరిగిన రైతాంగ ఉద్యమాల సమీక్షతోపాటు భవిష్యత్ కార్యాచరణ కూడా ఉంటుందని వారుతెలిపారు.మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా రైతాంగం నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో ఇనుముల కృష్ణ, ఎండి అక్బర్, పాపయ్య, అమర్, చేరాలు, కుమార్ స్వామిలు పాల్గొన్నారు.



ప్రైవేటు పాఠశాల మనుగడ కత్తి మీద సాములాంటిది

ట్రస్మా జిల్లా ప్రధాన కార్యదర్శి కాసంచంద్రారెడ్డి

నవతెలంగాణ-సంగెం

ప్రైవేటు పాఠశాలల నిర్వహణ గ్రామీణ ప్రాంతాల్లో కత్తి మీద సాము లాంటిదని ట్రస్మా జిల్లా ప్రధాన కార్యదర్శి కాసంచంద్రారెడ్డి అన్నారు. ఆదివారం రాత్రి రవిచంద్ర పాఠశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ క్రాంతి కుమార్ అధ్యక్షతన నిర్వహించిన అన్యువల్ డే సెలబ్రేషన్స్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రైవేటు పాఠశాలల నిర్వహణ చాలా కఠినతరమైనదని, మండలంలో పాఠశాలలు స్థాపించిన కొంతమంది ఉపాధ్యాయులు చివరి దశకు వచ్చే సమయానికి ఆర్థిక స్తోమత లేక అష్ట కష్టాలు పడుతున్నారని ఆయన ఉదాహరణతో వివరించారు. గత 35 సంవత్సరాలుగా మండల కేంద్రంలో రవిచంద్ర పాఠశాల నిర్వహణ కోసం ఆర్థిక భారాన్ని మోస్తూ, లాభాపేక్షన లేకుండా విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కందకట్ల కళావతి మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల్లో ప్రాథమిక విద్య బాగుంటుందని తల్లిదండ్రుల నమ్మకం అందుకే విద్యార్థులను మొదటగా ప్రైవేటు పాఠశాలలకు పంపడానికి మొగ్గు చూపుతారని అన్నారు. రాష్ట్ర ట్రస్మా బాధ్యులు మోతే సమ్మిరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల హావభావాలు, సాధారణంగా పిల్లలతో సహజంగా ఉండేలా చూసుకోవాలని హంగు, ఆర్భాటాలు ఉత్తమ ఉపాధ్యాయుని లక్షణం కాదన్నారు. అనంతరం పాఠశాలలో చదివి వివిధ రంగాల్లో ఉన్నత స్థానంలో ఉన్న విద్యార్థుల తల్లిదండ్రులను పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించారు.విద్యార్థినీ విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.ఈ కార్యక్రమంలో ట్రస్మా బాధ్యులు సుబ్బారావు, మండల రైతు సమన్వయ కమిటీ కన్వీనర్ కందగట్ల నరహరి,స్థానిక సర్పంచ్ గుండేటి బాబు, ఎంపిటిసి మల్లయ్య, కాట్రాపల్లి ఎంపీటీసీ గాయపు ప్రచారణ భాస్కర్ రెడ్డి,ట్రస్మా జిల్లా మీడియా కన్వీనర్ మచ్చిక వెంకటేశ్వర్లు, విధాత లక్ష్మణ్, పూర్వ పాఠశాల ఇంచార్జిలు సోమ సాంబయ్య,గాయపు రాజురెడ్డి,ఏలుకుర్తి రవి, పూర్వ విద్యార్థులు ఉమాశంకర్, సుధాకర్, శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయులు తిరుపతిరెడ్డి, సంగీత, రమ్య, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో ఒప్పంద కార్మికుడు మృతి



నవతెలంగాణ-గార్ల

మండలంలోని పోచారం-బాలాజీతండ పరిసర ప్రాంతాలలో విద్యుత్ మరమ్మత్తులు చేస్తున్న ఒప్పంద కార్మికుడు వాంకుడోత్ ఉపేందర్ (44) విద్యుత్ షాక్ కొట్టడంతో స్తంభం మీద నుండి పడి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన విషాద ఘటన సోమవారం చోటు చేసుకుంది. విద్యుత్ ఏఈ మహేందర్ బాబు తెలిపిన వివరాలు ప్రకారం మండల పరిధిలోని పినిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన ఉపేందర్ గత పదిహేను సంవత్సరాలుగా విద్యుత్ స్టేషన్ పరిధిలోని పోచారం ఏరియాలో ఒప్పంద కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్నాడు. రెండు రోజుల క్రితం వీచిన ఈదురుగాలులకు పోచారం మీదుగా బాలాజీ తండా ప్రాంతాలలో స్తంభాలు కూలీ పోవడం జరిగిందని తెలిపారు. సోమవారం మరమ్మత్తులలో చేస్తున్న సమయంలో 11 కెవి లైన్‌కు ఎల్‌సి తీసుకొని ఉపేందర్ మరమత్తుల పనులు చేపడుతుండగా పక్కనే ఉన్న మరో 11 కెవి పోల్ విరిగిపడి విద్యుత్ సరఫరా కావడంతో విద్యుత్ షాక్‌తో ఉపేందర్ ఒక్కసారిగాపోల్‌పై నుండి క్రింద పడిపోగాఅక్కడే ఉన్న తోటిసిబ్బంది క్షతగాత్రున్ని హుటాహుటిన ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు. పరిస్థితి విషమించడంతో హైదరాబాదుకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎఈ మహేందర్ తెలిపారు.మృతిడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.ఉపేందర్‌మృతితో గ్రామంలో విషాదఛాయలుఅలు ముకున్నాయి. ఉపేందర్ కుటుంబానికి 20 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా చెల్లించి కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

వృత్తి నైపుణ్యతను పెంపొందించుకోవాలి : ఎమ్మెల్యే

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

వృత్తి నైపుణ్యతలు కలిగి ఉంటేనే వృత్తి జీవనాన్ని ఎదుర్కొనగలమని వస్టేషన్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య అన్నారు. సోమవారం నియోజక వర్గ కేంద్రంలో తెలంగాణ సేవా టాక్సీ ఆల్ డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ రమేష్ అధ్యక్షతన డ్రైవర్లకు భీమా గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గమ్యం చేరే వరకు గ్యారెంటీ లేని వాడే డ్రైవరని, ఏపని చేసినా అందులో నిమగ్నమై ఉంటే, ఉన్నత స్థాయికి ఎదుగుతారని అన్నారు. అలసట పోయేందుకు డ్రింక్ చెయ్యొచ్చు కానీ, డ్రైవింగులో మాత్రం మద్యంసేవించడం మంచిది కాదన్నారు. ప్రభుత్వ పథకాల కేటాయింపులో అందరి డ్రైవర్లకు ప్రాధాన్యత కల్పిస్తానని అన్నారు. ఈకార్యక్రమంలో మేజర్ జీపీ సర్పంచ్ సురేష్ కుమార్, డ్రైవర్లు, తదితరులు పాల్గొన్నారు.

భద్రకాళీ కల్యాణోత్సవంలో పాల్గొన్న ముదిరాజులు



నవతెలంగాణ-మట్టెవాడ

శ్రీ భద్రకాళీ దేవస్థానంలో శ్రీ భద్రకాళీ భద్రేశ్వరుల శ్రీ కళ్యాణ బ్రహ్మోత్సవాలు మూడవ రోజుకు చేరుకున్నాయి. అమ్మవారికి నిత్యాహ్నికం నిర్వహించి తరువాత చతుస్థానార్చన జరిపి ఉదయం అమ్మవారిని మకర వాహనం పైన సాయంకాలం చంద్రప్రభ వాహనంపైన ఊరేగింపు నిర్వహించారు. అమ్మవారికి రోజుకు ఒక్కరు ఉభయ దాతలుగా వ్యవహరిస్తున్న కార్యక్రమంలో భాగంగా మూడవరోజు ఉభయదాతలుగా ముదిరాజు సంఘ నాయకులు వ్యవహరించగా తెలంగాణా రాష్ట్ర ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బండా ప్రకాష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయనతో పాటు ఆలయానికి విచ్చేసిన ముదిరాజ్ మహా సంఘం నాయకులకు ఆలయ ఈవో శేషుభారతి, అర్చకులు మేళతాలాలతో మంగళవాద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కల్పోక్త ప్రకారం అమ్మవారికి బ్రహ్మోత్సవ విశేష జపహోమార్చనాభిషేకాలు నిర్వహించి అమ్మవారికి వాహన సేవలు జరిపారు. అనంతరం అన్నదానం జరిపారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్ ముదిరాజ్, అర్బన్ జిల్లా అధ్యక్షులు బయ్యస్వామి, ప్రధానకార్యదర్శి పులి రజనీకాంత్, పర్కాల మార్కెట్ చైర్మన్ బండి సారంగపాణి, ధర్మసాగర్ జడ్‌పిటిసి పిట్టల శ్రీలత సత్యనారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండాల మదన్ కుమార్, మత్స్యశాఖ అధ్యక్షులు బుస్స మల్లేశం, కార్పోరేటర్ చింతాకుల అనిల్, సునీల్, ఎస్ఆర్ఐ రాజ్కుమార్, వరంగల్ జిల్లా అధ్యక్షులు పొన్నం మొగిలి తదితరులు పాల్గొన్నారు.

హమాలీ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి : యాదగిరి



నవతెలంగాణ-కాశిబుగ్గ

హమాలి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, హమాలీ కార్మికులందరికీ సంక్షేమ ఫలాలు అందించాలి తెలంగాణ ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు అనుబంధ) జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కెనపల్లి యాదగిరి అన్నారు. ఈనెల 29న హైదరాబాదులో జరుగుతున్న ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ రూపొందించిన వాల్ పోస్టర్‌ను సోమవారం వరంగల్ వ్యవసాయ మార్కెట్ వద్ద యాదగిరి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 50 కేజీలకు మించి బరువు నిషేధించాలని పని గంటలు, గుర్తింపు కార్డులు, కనీస వేతనాలు, పిఎఫ్, ఈఎస్ఐ, పెన్షన్ వంటి చట్టబద్ధ హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఐకెపి హమాలీ కార్మికులకు ప్రభుత్వమే బిల్లులు చెల్లించాలని, ప్రమాద బీమా, ఆరోగ్య బీమా సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ప్రభుత్వ గోదాంలలో పని చేస్తున్న హమాలీలను నాలుగవ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. హమాలి కార్మికులందరికీ ఇళ్లస్థలాలు, డబుల్ బెడ్రూమ్ ఇల్లు ఇవ్వాలని కోరారు. 55 సంవత్సరాలు నిండిన హమాలీలకు నెలకు రూ.6వేలు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో హమాలీ సంఘం జిల్లా నాయకులు కంది రవి, గొల్లపల్లి సురేష్, జనగాం నాగరాజు, సంపత్, గడ్డం రమేష్, శంకర్, బత్తుల అనిల్, తదితరులు పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టండి

సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య

నవతెలంగాణ మట్టెవాడ

బిజెపి అనుసరిస్తున్న కార్మిక వర్గ వ్యతిరేక విధానాలను రానున్న మే డే ఉత్సవాల సందర్భంగా వాడవాడనా ఎండగట్టాలని సీపీఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య పిలుపు నిచ్చారు. సోమవారం శివనగర్ రఘునాథ్ నగర్ భవన్ లో జిల్లా కమిటీ సమావేశం సింగారబాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రానున్న మేడే సవాళ్లు వీధివీధిన ఎర్రజెండా కార్మిక పండుగ ఘనంగా నిర్వహించాలని అన్నారు. కేంద్రంలోని బిజెపి అధికారం చేపట్టి తొమ్మిది సంవత్సరాలు గడుస్తున్న కార్మికులకు అన్యాయం చేస్తూనే ఉందని అన్నారు. ఎంతో కష్టపడి తెచ్చుకున్న కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ కొత్త విధానాలతో ఆర్డినెన్సు తీసుకొచ్చి కార్మికుల పొట్ట కొట్టాలని చేస్తుందని మండిపడ్డారు. కార్మిక విధులకు ఆటంకం కలిగిస్తు కార్మిక వ్యతిరేక విధానాలు బిజెపి అనుసరిస్తున్నదాని బిజెపి కార్మిక వ్యతిరేక విధానాలను మేడే ఉత్సవాలలో ఎండగట్టాలన్నారు. జిల్లా కార్యదర్శి చింతమల్ల రంగయ్య మాట్లాడుతూ కార్మికుల పొట్ట కొట్టే విధానాలను తీసుకొస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని తరిమి కొట్టాని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు జగదీష్, జిల్లా కార్యదర్శి రంగయ్య, రామస్వామి, సాగర్, యాదగిరి, బషీర్, శ్రీధర్, ఎస్.స్వామి, సాంబయ్య, వెంకన్న, ఆరూరి కుమార్, తదితరులు పాల్గొన్నారు.



బాధితులకు అండగా పోలీసులు : ఎస్పీ శరత్‌చంద్ర



నవతెలంగాణ-మహబూబాబాద్

శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి బాధితులకు అండగా ఉంటు ఫిర్యాదులపై వెంటనే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజావాణి సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వివిధ సమస్యల పై బాధితుల నుండి వచ్చిన అర్జిలను జిల్లా ఎస్పీ స్వీకరించారు. ఈ సందర్భంగా బాధితుల నుండి వచ్చిన ఫిర్యాదులపై ఆయా పోలీసు స్టేషన్ల అధికారులతో మాట్లాడుతూ పోలీసు పరిధిలోని ప్రతి అంశాన్ని చట్ట పరిదిలో పరిష్కరించడంలో, బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు. బాధితులకు ఖచ్చితంగా న్యాయం జరుగుతుందని భరోసా కల్పించారు. అలాగే చట్టవ్యతిరేకంగా వ్యవహరిస్తూ, శాంతిభద్రతల పరిస్థితులకు భంగం కలిగించేవారి పట్ల, మహిళలకూ వ్యతిరేకంగా జరిగేనేరాల పట్ల కఠినంగా వ్యవహరించాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు.

మహిళలు స్వశక్తితో ముందుకు పోవాలి

జెడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపెల్లి శ్రీనివాస్



నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్

మహిళలు స్వశక్తి ఆర్థిక స్వాలంబన కోసం ఉచిత పుట్టు మిషన్ ఉపయోగపడుతుందని మహిళలు స్వశక్తితో ముందుకు పోవాలని జడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపెల్లి శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండలంలోని నాంచారి మడూర్, అమ్మాపురం కానాపురం గ్రామాలలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణను ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా బలపడినప్పుడే కుటుంబం బాగుంటుందని ఉచిత కుట్టు మిషన్ కార్యక్రమాన్ని మహిళలకు ఉపాధి కోసం ప్రవేశపెట్టిందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డిఆర్‌డిఓ సెర్ప్ ఆధ్వర్యంలో ప్రవేశపెట్టిన శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మహిళలను కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచులు కడెం యాకయ్య, శెట్టిపల్లి ఉమా రాణి సోమయ్య, గుంటుక యాదలక్ష్మి డొనుక ఉప్పలయ్య, ముద్దం విక్రమ్ రెడ్డి, డిపిఎం నలిని నారాయణ, ఏపిమ్ ఉపేందర్, మండల పార్టీ అధ్యక్షులు సీతారాములు ,ఉపసర్పంచ్ చీకటి శ్రీధర్, మహిళలు పాల్గొన్నారు.

జూనియర్ పంచాయతీ కార్యదర్శులను క్రమబద్ధీకరించాలి

నవతెలంగాణ-పెద్దవంగర

జూనియర్ పంచాయతీ కార్యదర్శులను ప్రభుత్వం వెంటనే క్రమబద్ధీకరించాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బిర్రు పరమేశ్వర్ డిమాండ్ చేశారు. సోమవారం ఎంపీడీఓ కార్యాలయం ఎదుట జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రికి పోస్ట్ కార్డులు పంపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు కీలకపాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ సహకారం, తమ కృషితో రాష్ట్రానికి అనేక అవార్డులు వస్తున్నాయని, అలాంటి తమను నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు. పంచాయతీ కార్యదర్శుల ప్రొబేషనరీ కాలం పూర్తిఅయ్యి నాలుగేళ్లు అవుతున్నా, తమ ఉద్యోగాల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం జీవో జారీ చేయకుండా కాలయాపన చేస్తోందని మండిపడ్డారు. జీవో26 ప్రకారమే తమను రెగ్యులరైజ్ చేయకుండా తాత్సారం చేయడం తగదన్నారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి, తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరణ చేస్తూ, వెంటనే జీవోను విడుదల చేయాలన్నారు. లేనిపక్షంలో రాబోయే రోజుల్లో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మహేష్, ఉపాధ్యక్షురాలు పావని, జూనియర్ పంచాయతీ కార్యదర్శులు అశోక్, మురళి, రాజు, మణి కుమార్, భరత్, గీత, రమాదేవి, రజిత, హేమలత తదితరులు పాల్గొన్నారు.

నేడు నీటి సరఫరా బంద్

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ కీర్తి బార్ వద్ద పైప్‌లైన్ లీకేజీ మరమ్మతు పనులు కొనసాగుతున్నందున బల్దియా పరిధిలోని 32, 33,39 డివిజన్‌లలోని ప్రాంతాలైన భగత్ నగర్, జ్యోతి నగర్, కీర్తి బార్ వెనక వైపు ప్రాంతాలైన మేదరి వాడ,పెరుకవాడ, శాంతి నగర్, లక్ష్మినగర్, ఎస్ఆర్ఆర్ తోట పరిధిలో నేడు నీటి సరఫరా ఉండదని బల్దియా ఈఈ రామోజు శ్రీనివాస్ రావు నేడొక ప్రకటనలో తెలిపారు.

బీఆర్ఎస్ ప్లీనరీ ఐడి కార్డులు, జెండాల పంపిణీ



నవతెలంగాణ-పర్వతగిరి

ఈ నెల 25 (నేడు) వర్ధన్నపేటలో నిర్వహించనున్న బీఆర్ఎస్ ప్లీనరీ సమావేశంలో బాగంగా సోమవారం ఐనవోలు మండలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ఆధ్వర్యంలో ప్లీనరీ బాపతు ఐడీ కార్డులు, జండాలను ఎమ్మెల్యే రమేష్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మేడిశెట్టి రాములు, జడ్పీ కోఆప్టెడ్ సభ్యులు మహ్మద్ సర్వర్, మండల బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రంగు కుమార్, పర్వతగిరి, చౌటపల్లి సొసైటీ చైర్మన్ లు మనోజ్ కుమార్, గొర్రె దేవేందర్, సిప రాజు, కాట్రోజు రాజు తదితరులు పాల్గొన్నారు.

అగ్రీ లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రారంభం



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని ఏనుగల్లు రైతు వేదిక క్లస్టర్ లో సోమవారం జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ అండ్ సీనియర్ సివిల్ జడ్జి ఉపేందర్, అండ్ జేడీ ఉషలు అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో బాగంగా సీనియర్ జడ్జీ ఉపేందర్ మాట్లాడారు. ఒక పారా లీగల్ వాలంటీర్‌ని మండలంలో ఏర్పాటు చేసి, కోర్టుకు మరియు ప్రజల మధ్య సంధానకర్తగా ఉంచుతామని తెలిపారు. వ్యవసాయ మరియు భూములకు సంబంధించిన భిన్న ప్రాబ్లమ్స్‌ని వాలంటీర్ దృష్టికి తీసుకు వచ్చినట్లైతే తగిన సమాధానం దొరుకుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి జేడి ఉషా దయాళ్,స్థానిక సర్పంచ్ ధంశెట్టి సంధ్యారాణి, తూర్పు తండా, మాల్య తండా, భట్టు తండా, గుగులోత్ తండా సర్పంచ్‌లు ఎంపీటీసీలు కోల మల్లయ్య, భాస్కర్, ఆర్ఎస్ఎస్ గ్రామ ప్రెసిడెంట్ లింగమూర్తి, ఏఎంసి డైరెక్టర్ రతన్ రావు, స్థానిక రైతు తక్కలపల్లి భాస్కర్ రావు, ఏడి సురేష్, ఏఓ ప్రశాంత్ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారి ఎస్. రాకేష్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

రోడ్డు పోశారు.. క్యూరింగ్ మరిచారు

మట్టి రోడ్ల తలపిస్తున్న సీసీ రోడ్డు - ధుమ్ము, ధూళీతో సతమతం



నవతెలంగాణ-చెన్నారావుపేట

లక్షలాది రూపాయల నిధులతో నిర్మించిన సీసీ రోడ్డుకు నాణ్యత లోపంతో వాటర్ క్యూరింగ్ చేయక పోవడంతో పోసిన కొద్ది రోజులకే సీసీ రోడ్డుపై కంకర డస్ట్ ఏర్పడి దుమ్ము ధూళి ఏర్పడుతుంది, కొత్త రోడ్డుపై నడవకుండా సంబంధిత కాంట్రాక్టర్ ఎలాంటి ఏర్పాట్లు చేయకపోవడంతో ద్విచక్ర వాహనదారులు, పశువులు నడుస్తుండడంతో అచ్చులు ఏర్పడి కంకర తేలుతూ దుమ్ము దూళి ఏర్పడుతుంది. వివరాల్లోకి వెళితే మండల కేంద్రంలోని పాపయ్యపేట ఎస్సార్ ఈజీఎస్ నిధులతో లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టిన కొద్ది రోజులకైనా వాటర్ క్యూరింగ్ ఎలాంటి చర్యలు చేపట్టలేదు అసలే వేసవికాలం కావడంతో సీసీ రోడ్డు నీటి క్యూరింగ్‌లేక పగుళ్లు ఏర్పడి కంకర తేలి దుమ్ముధూళితో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సంబంధిత కాంట్రాక్టర్‌తో పోసిన రోడ్డుకు వాటర్ ప్యూరింగు చేపట్టి చర్యలు తీసుకొని ప్రజాధనాన్ని వృథా కాకుండా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.



స్థానికరాలు : రోడ్డు పోశారు కానీ ఇన్ని రోజులు అవుతున్న క్యూరింగ్ చేయక పోవడంతో సీసీ రోడ్డు కంకర తేలి, దుమ్ము దూళి ఇండ్లలోకి చేరి చాలా ఇబ్బందులు పడుతున్నారని స్థానికురాలు అంటున్నారు.

మామిడి తోటల నష్టాన్ని పరిశీలించిన అధికారులు



నవతెలంగాణ-బచ్చన్నపేట


మండలంలో గత రెండు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు సోమవారం రాష్ట్ర ప్రభుత్వం ఎమ్మెల్యే ముత్తి రెడ్డి ఆదేశాల మేరకు ఉద్యానవన శాఖ అధికారులు మండలంలోని తమ్మడపల్లి గ్రామసర్పంచ్ మేకల కవిత రాజు ఆధ్వర్యంలో అకాల వర్షానికి ఈదురు గాలులకు నెలరాలిన నష్టపోయిన మామిడి తోడల వివరాలను సేకరించారు. మామిడి తోటల యొక్క నష్టాన్ని అంచనా వేయడం జరిగింది. ఈ కార్యక్రములో ఉపసర్పంచ్ భైరగోని దామోదర్ బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు కాంసాని సిద్ధారెడ్డి ,కాంసాని కృష్ణారెడ్డి మూల రాజిరెడ్డి, నాగిళ్ళ తిరుమలరెడ్డి, ఎలుగల శ్రీనివాస్, మేకల మహేష్, కుడుదుల, ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు.




నవతెలంగాణ

జనగామ, మహబూబాబాద్, వరంగల్

మంగళవారం 25.04.2023





కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

ఇర్రి రమణారెడ్డి

నవతెలంగాణ-బచ్చన్నపేట

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి రైతులు లబ్ధి పొందాలని సోమవారం మండల కేంద్రంతోపాటు కొడవటూర్ గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో నెలకొల్పిన దాన్యం కొనుగోలు కేంద్రాలను ఇర్రి రమణారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తూ రైతుల బాగోగులు చూస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అన్నారు. ఎవరు కూడా దళారులకు ధాన్యాన్ని విక్రయించద్దని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భావన నాగజ్యోతి, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, నాయకులు రైతులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల పరిధిలోని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2020-21 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు.ఈ బ్యాచ్‌లో 66 మంది పదవ తరగతి విద్యార్థులు చదివారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ కరోనా కారణంగా పదోతరగతి తరగతులకు ప్రత్యక్షంగా పూర్తిగా రాలేకపోయినందున పాఠశాలలోని మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకునే ఉద్దేశంతో పాఠశాలలో గెట్ టుగెదర్ (ఆత్మీయ సమ్మేళనం) పేరుతో ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి జ్ఞాపకాలను పంచుకున్నారు. విద్యార్థులు తమకు విద్యాబోధనలు నేర్పిన గురువులను సన్మానించారు. విద్యార్థులు ఉన్నతమైన చదువులు చదివి, సన్మార్గంలో నడిచి, ఉత్తమమైనజీవనాన్ని గడపాలని హెచ్ఎం ఫ్లోరెన్స్ అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కొల్లూరు ఫ్లోరెన్స్ తో పాటు ఉపాధ్యాయులు జె.ఉమారాణి, పి.రమణారావు, జి.శ్రీనివాస్,కె.సంతోష్ కుమార్, పి.బాలాజీ రావు, ఏ.ఉదయ్ కుమార్, సిహెచ్. మాధవి, వి.మమత, ఏ.రవి కుమార్, కె.మాధవి, జి.సుందర్,టి.మురళి, బి.రవీందర్, ఏ.నీల, క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిర, జూనియర్ అసిస్టెంట్ జాహెద్‌లు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ చింతపట్ల మాలతి మహాత్మా గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు మాడుగుల రాజు, బోట్ల మహేంద్ర, ఉప సర్పంచ్ జనార్ధన్, వార్డు సభ్యులు నాగుల బాబు,పంచాయతీ కార్యదర్శి రఘు, శ్రావణ్, సుధాకర్, శ్రీను, వెంకట్రాజ్యం, కుమార్, శ్రీకాంత్,గ్రామ పంచాయతీ సిబ్బంది దిలీప్ కుమార్, కరుణాకర్ తదిరులు పాల్గొన్నారు.

ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-పెద్దవంగర

నేటి పోటీ ప్రపంచంలో మహిళలు ప్రభుత్వం కల్పిస్తున్న ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ ఈదురు రాజేశ్వరి ఐలయ్య, జెడ్పీటీసీ శ్రీరామ్ జ్యోతిర్మయి సుధీర్, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ అన్నారు. సోమవారం మండల కేంద్రంతో పాటుగా, చిట్యాల గ్రామాల్లోని రైతు వేదికలో సెర్ప్, శ్రీనిధి సహకారంతో ఏర్పాటు చేసిన 2వ విడుత ఉచిత కుట్టుమిషన్ శిక్షణ తరగతులను వారు ప్రారంభించి మాట్లాడారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నియోజకవర్గ వ్యాప్తంగా యువత, మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి కృషి చేస్తున్నాడని అన్నారు. ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిబిరం పైలెట్ ప్రాజెక్టును రాష్ట్రంలోనే పాలకుర్తి నియోజకవర్గంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టి మహిళలకు భరోసా కల్పిస్తుందన్నారు. మొదటి బ్యాచ్ ఇటీవల శిక్షణ పూర్తి చేసుకోగా, వారికి ఉచితంగా కుట్టు మిషన్ తో పాటుగా, సర్టిఫికెట్ అందజేసినట్లు తెలిపారు. మహిళలకు ఉచిత కుట్టు శిక్షణతో పాటుగా, బోజన సౌకర్యం కూడా ప్రభుత్వమే కల్పిస్తుందని పేర్కొన్నారు. అనంతరం చిట్యాల రైతు వేదికలో ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ రావుల శ్రీనివాస్ రెడ్డి, మండల ఎంపీటీసీల ఫోరం కన్వీనర్ ఏదునూరి శ్రీనివాస్, ఏపీఎం నరేంద్ర కుమార్, ఉపసర్పంచ్ శ్రీరాం రాము, బోనగిరి లింగమూర్తి, పంచాయతీ కార్యదర్శి వెంకన్న, రాజు, ఆవుల సోమన్న, వసంత, హరీష్, సీసీలు సుధాకర్, పద్మ, సుజాత, నూకల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి : ఎంపీపీ



నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తొర్రూరు ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య కోరారు. మండలంలోని పోలేపల్లి గ్రామంలో సోమవారం సర్పంచ్ పందుల యాకయ్యతో కలిసి కంటి వెలుగు కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి వెలుగు పరీక్ష నిర్వహణలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని వైద్య సిబ్బందికి సూచించారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సహకారంతో కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేస్తామని, బాధితులకు కంటి పరీక్షలు నిర్వహించిన అనంతరం అక్కడే కళ్ళ జోడును అందించడమే కాకుండా అవసరమైన వారికి కంటి ఆపరేషన్లకు సిఫారసు చేసి వారికి సంబంధిత ఆస్పత్రుల్లో పంపించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఇట్టే శ్యాంసుందర్ రెడ్డి, మండల కో-ఆప్షన్ సభ్యుడు షేక్ అంకూస్,డాక్టరు ఫతిమ్మ, పంచాయతీ కార్యదర్శి నాగర్జున, పులి వెంకటేశ్వర్లు,పెద్దబోయిన రామూర్తి,పయ్యావుల రామ్మూర్తి,పులి సోమయ్య, ఎస్ఎంసి చైర్మన్ ధరావత్ భాస్కర్, దారవత్ రవి,పులి రఘుపతి,పి సోమ లింగం, కొండ రామస్వామి,పందుల మహేష్, ఏఎన్ఎంలు చెంద్రకళ,జ్యోతి,జి సరిత, మణికంఠ,అంగన్ వాడి వర్కర్లు పి.దేవేంద్ర,నిర్మల,ఆశ వర్కర్లు లలిత, కవిత తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్ పై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

అమ్మపురం గ్రామపంచాయతీ సిబ్బందిని పార్టీ పనులు చేయిస్తున్న గ్రామ సర్పంచ్ పై చర్యలు తీసుకోవాలని సీపీఎం అమ్మాపురం గ్రామ శాఖ కార్యదర్శి డొనుక దర్గయ్య డిమాండ్ చేశారు. సోమవారం గ్రామపంచాయతీ సిబ్బందిని అధికార భారత రాష్ట్ర సమితి పార్టీ జెండా గద్దెల నిర్మాణం చేయడం కోసం గ్రామ పంచాయతీ సిబ్బందితో ఇటికలు మోయిస్తూ అధిక పని భారం మోపుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా అధికారం చేతిలో ఉంది కదా అని అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న గ్రామ సర్పంచ్ నిర్వాకంపై తొర్రూరు మండల జిల్లా ఉన్నతాధికారులు స్పందించి విచారణ చేసి చర్యలు తీసుకోవాలని అన్నారు. భారత రాష్ట్ర సమితి పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జెండా గద్దెల నిర్మాణాలు జిపి సిబ్బందితో చేయించడం ఏమిటని ప్రశ్నించారు. ప్రైవేటు వర్కర్లతో పార్టీ పనులు చేయించుకోవాలని అన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర : ఎంపీపీ

నవతెలంగాణ-పాలకుర్తి

రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభిస్తున్న కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యానికి మద్దతు ధర ఉంటుందని ఎంపీపీ నల్ల నాగిరెడ్డి అన్నారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు మండలంలోని తొర్రూరు సొసైటీ ఆధ్వర్యంలో తిరుమలగిరి, కోతులబాధ గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహసీల్దార్ భూక్య పాల్ సింగ్ నాయక్, ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కు రాంబాబు, తొర్రూర్ సొసైటీ చైర్మన్ గోనె మైసిరెడ్డి, రైతుబంధు సమితి జిల్లా డైరెక్టర్ జరుపుల బాలు నాయక్‌తో కలిసి ఎంపీపీ నాగిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ దళారుల చేతుల్లో రైతు మోసపోకూడదనే లక్ష్యంతో ప్రతి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని తెలిపారు. ధాన్యం తేమ లేకుండా ఆరబెట్టాలని 17 శాతం లోపు తేమ ఉండాలని సూచించారు. ఏ గ్రేడ్ ధాన్యానికి 2060, బి గ్రేడ్ ధాన్యానికి 2040 ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ బానోతు రామ్ ధన్ నాయక్, ఆయా గ్రామాల సర్పంచులు బిక్క పుల్లయ్య, గాదరి యాదమ్మ సోమయ్య, ఎంపిటిసి కొడిశాల యాదగిరి, సొసైటీ సీఈవో మాసంపల్లి రణధీర్, తొర్రూర్ సొసైటీ డైరెక్టర్ ఈర్ల రాజు, తిరుమలగిరి ఉప సర్పంచ్ బిక్క నాగరాజు, కోతుల బాద్ రైతు కోఆర్డినేటర్ ఏనుగు అంజిరెడ్డి, ఏపీఎం రాచకొండ రమణాచారిలతోపాటు రైతులు పాల్గొన్నారు.

వరుస వడగండ్ల వర్షం... ఆగని రైతు కష్టం...

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

నైసర్గికంగా ఉన్న శాపమో, ప్రకృతి పగ పట్టిందో, సముద్ర మట్టానికి అత్యంత ఎత్తున ఉండడమో అంతుబట్టడం లేదు కాని ఎప్పుడు ఒకే ప్రాంతంపై వడగళ్ళ వర్షం కురుస్తుంది. వరుస రాళ్ళ వానతో ఆకాశంలో మబ్బులు కమ్మితే చాలు ప్రజలు బెంబేలెత్తుతున్నారు.అకాలవర్షాలకు ఆరుగాలం చేసిన కష్టం అక్కరకు రాకుండా పోతుందనేది రైతన్నల బాధ. కూరగాయల పంటలకు, మామిడి రైతులకు తీరని శోకం మిగులుతోంది. ఎన్ని ప్రభుత్వాలు ఆదుకున్నా కంటి తుడుపు చర్యగానే మిగిలిపోతోంది. ఎంత మంది ప్రజా ప్రతి నిధులు ఓదార్చినా తీరని కష్టం రైతన్నది. ఏప్రిల్, మే నెలల్లో మేఘావృతమైతే చాలు రైతుల గుండెల్లో రైళ్ళు పరుగెడుతాయి. ఇలా సంవత్సరాలుగా జరుగుతూనే ఉంది. కాకపోతే జరుగుతున్న నష్టంలో ఎక్కువ, తక్కువ అంతే తేడా.జనగామ, బచ్చన్నపేట, చేర్యాల, మద్దూరు, కొమురవెల్లి (ప్రస్తుతం సిద్ధిపేట జిల్లా) మండలాలతో పాటు పరిసరాల్లోని కొన్ని ప్రాంతాల్లో వరుస ప్రకృతి వైపరిత్యాలతో రైతన్నలు కుదేలవు తున్నారు. ప్రస్తుతం సాగు నీరు పుష్కలంగా లభిస్తుండడంతో వరి పంటను రైతులు ఈ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున సాగు చేస్తున్నారు. వరి పొలాలు నిండుగా కోతకు సిద్ధంగా ఉన్నాయి. అప్పటి వరకు ప్రశాంతంగా ఉన్న వాతావరణంఒక్క సారిగా మారిపోయి బీభత్సం సృష్టించి చేతికందిన పంటలను తుడిచి పెట్టుకుపోతే రైతన్న కష్టం ఎవరు తీర్చగలరు. ఏమిచ్చినా, ఎంతిచ్చినా ఆ కష్టం తీరుతుందా. మొన్నటికి మొన్న గాలి వాన రైతులకు భయంకరమైన అనుభవాన్ని మిగిల్చి పోయే.

ప్రతీసారీ అంతే...

జనగామ జిల్లాలోని రఘునాథపల్లి మండలంలోని సమీప గ్రామాలతో పాటు జనగామ మండలం లోని షామీర్‌పేట, పసరమడ్ల, ఓబుల్‌కేశ్వాపూర్, సిద్దెంకి, పెద్దరాంచర్ల, వడ్లకొండ, గానుగుపహాడ్, పెద్దపహాడ్, గోపి రాజుపల్లి తదితర గ్రామాల్లో, అలాగే బచ్చన్నపేట మండలం కేసిరెడ్డిపల్లి, కొడవటూరు, కట్కూర్, బచ్చన్నపేట, కొన్నె, లింగంపల్లి, సాల్వాపూర్, నాగిరెడ్డిపల్లి, రాంచంద్రాపురం గ్రామాల్లో ప్రతి సంవత్సరం ఈ సీజన్‌లో కురిసే వడగళ్ళ వాన బాధిత గ్రామాలే. అలాగే చేర్యాల మండలం, కొమురవెల్లి మండలాలు కూడా వడగళ్ళతో అతలాకుతలం కావడం అందరికి తెలిసిందే. అకాల వర్షాలకు, గాలి వానలకు నష్టపోవడం రైతులకు, ప్రజలు వారి వారి జీవితాల్లో భాగమై అలవాటుగా మారిపోయింది. జనగామ మండలంలో పెద్దపహాడ్ గ్రామంలో మిగతా గ్రామాలకంటే వరి పంటను ఎక్కువగా సాగు చేయడమే కాకుండా రికార్డు స్థాయిలో దిగుబడిని సాధిస్తుంటారు. కాని ప్రతి సారి వారిపై వడగళ్ళ వాన రూపంలో ప్రకృతి కన్నెర్ర చేస్తోంది. ఈ సారి కూడా భారీ నష్టమే జరిగింది.

సాల్వాపూర్ ఘటన ఇప్పటికీ చరిత్రే...

2002లో ఇదే నెలలో కురిసిన భారీ వడగళ్ళ వర్షం మిగిల్చిన విషాదాన్ని ఇప్పటికీ బచ్చన్నపేట ప్రాంతంలో కథలు కథలుగా చెప్పుకుంటారు. చరిత్రలో ఒక పేజీగా మారిపోయిన సంఘటన అది. సాల్వాపూర్ గ్రామంలో భారీ వడగళ్ళు కురిసాయి.వడగళ్ళు ఏస్థాయిలో ఉన్నాయంటే ఆరాళ్ళు రోజుల తరబడి కరిగిపోలేదు. కనీల సైజుల్లో, భారీ భారీ బండ రాళ్ళ పరిమాణంతో బీభత్సాన్ని సృష్టించాయి. ఇది అతిశయోక్తిగా అనిపించినా నమ్మక తప్పని చరిత్ర. గ్రామంలో తుమ్మ, వేప చెట్లకు సైతం ఒక్క ఆకు మిగులలేదు. ఏ ఇంటిపై కప్పు లేదు. వందల సంఖ్యలో పశువులు చనిపోయాయి. చెట్లపై ఉన్న గూళ్ళు కకలావికలం కావడంతో వేల సంఖ్యలో పక్షులు మరణించాయి. వరుసగా ఒకే సమయానికి మూడు రోజుల ఇదే పరిస్థితి. ఆ గ్రామం తేరుకోవడానికి నెలల సమయం పట్టింది. రాళ్ళు కరిగాయా లేదా అని తెలుసుకోవడానికి అప్పటి (హన్మకొండ) లోక్ సభ సభ్యులు చాడా సురేష్ రెడ్డి తరుచుగా గ్రామాన్ని సందర్శించేవాడు.

సముద్రమట్టానికి 500 మీటర్ల ఎత్తు...

జనగామ జిల్లా సముద్ర మట్టానికి అత్యంత ఎత్తున ఉండడమే ప్రధానంగా ఈ వడగళ్ళ బాధిత ప్రాంతంగా నిలుస్తుందని భౌగోళిక శాస్త్రవేత్తలు తేల్చారు. 2003 సంవత్సరంలో ఆ శాస్త్రవేత్తలు జరిపిన సర్వే సందర్భంగా ఈ విషయం వెలుగులోకొచ్చింది. బచ్చన్నపేట మండలం (కట్కూరు క్రాస్ రోడ్డు ఉన్న ప్రాంతం) సోలామైల్ (ఈ ప్రాంతం నుండి అటు సిద్దిపేట, ఇటు జనగామ 16 మైళ్ళు ఉండడంతో ఆ పేరు వచ్చిందని చెబుతుంటారు) కట్కూరు గ్రామం వైపు కురిసిన వర్షం నీరు గోదావరి నదిలోకి, వివిఎస్‌ఆర్ (వంగ సుదర్శన్‌రెడ్డి) నగర్ వైపు కురిసిన వర్షం నీరు కృష్ణా నదిలోకి చేరుతుందనే నివేదికను అప్పట్లో ప్రభుత్వానికి అందజేశారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో అనూహ్య మార్పులు చోటు చేసుకుంటూ నూతన ఆవిష్కరణల నేపథ్యంలో ప్రకృతి వైపరీత్యాలను తట్టుకొనే నూతన పద్ధతులు రావాలని ఇక్కడి రైతులు, ప్రజలు కోరుకుంటున్నారు.

క్షేత్ర స్థాయిలో పంట నష్టం నివేదిక సిద్ధం చేయండి

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదేశం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ఇటీవల కురిసిన వడగళ్ళ వాననేపథ్యంలో జిల్లాలో ప్రస్తుతం ఉన్న పరిస్థితులను, పంట నష్టం వివరాలను క్షేత్ర స్థాయిలో సేకరించి నివేదికను సిద్ధం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంత కుమారి ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుండి ఆమె జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్సను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బ తిన్న మామిడి, వరి, ఇతర పంటల వివరానలు క్షేత్ర స్థాయిలో వ్యవసాయ, రెవెన్యూ శాఖ అధికారులు సర్వే నిర్వహించి నివేదికను తయారు చేసి మే 2 తారీఖులోపు పంపించాలని ఆదేశించారు.



నివేదికను తయారు చేస్తున్నాం : కలెక్టర్

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్‌తో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య మాట్లాడుతూ జిల్లాలో బచ్చన్నపేట, రఘునాథపల్లి, జనగామ మూడు మండలాల్లో అధిక ప్రభావం ఉందని, ఎక్కువ శాతం వరి పంటకు నష్టం జరిగిందని వివరించారు. వెంటనే సంబంధిత సిబ్బందిని రంగంలోకి దింపి నష్టపోయిన రైతుల వివరాలను సేకరించడానికి, బాధితులకు మనో ధైర్యం కల్పించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. క్షేత్ర స్థాయిలో సర్వే నిర్వహించి నిర్ణీత సమయంలోపు నివేదికను సిద్ధం చేస్తామని తెలిపారు. అనంతరం జిల్లా అధికారులతో మాట్లాడి ధాన్యం వెంటనే కొనుగోలు చేసి తరలించాలని, కొనుగోలు చేసేందుకు నియమించిన అధికారులు ప్రతి రోజు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి నివేదికలను సమర్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి వినోద్‌కుమార్, డిసిఎస్‌ఒ రోజా రాణి, డిఎం సివిల్ సప్లై సంధ్యారాణి, సిపిఒ ఇస్మాయిల్, ఎన్‌పిడిసిఎల్ ఎస్ఇ వేణుమాధవ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి రవీందర్ గౌడ్, జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ మనోహర్, జిల్లా సహకార శాఖ అధికారి కిరణ్‌కుమార్, కలెక్టరేట్ ఎఒ మన్సూరి, ఎపిడి నూరొద్దీన్, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

ఐకేపీ వీవోఏల న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

ఐకెపి విఒఏల న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలని బిఎస్పీ కార్మిక విభాగం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు ఐనాల పరశురాములు డిమాండ్ చేశారు. సోమవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఐకెపి విఒఏల మహబూబాబాద్ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షురాలు ఎస్ కృష్ణవేణి అధ్యక్షతన జరిగింది. గత ఎనమిది రోజులుగా చేస్తున్న దీక్ష శిబిరాన్ని సందర్శించి ఐనాల పరశురాములు మాట్లాడుతూ నిత్యం మహిళ సంఘాలకు, ఐకెపి పై అధికారులకు, బ్యాంకర్స్‌కి అనుసందనంగా ఉండి పనిచేస్తున్నారని, తక్షణమే ప్రభుత్వం స్పందించి సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగభద్రత కల్పించి కనీస వేతనం 26వేల రూపాయల వేతనం ఇచ్చి తదితర తొమ్మిది రకాల డిమాండ్‌లను పరిష్కరించాలని లేని పక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో విఒఏల మండల నాయకులు జి.పవన్ కుమార్, బి.లలిత, ఎస్ రోజా, ఎండి అక్బర్ పాల్గొన్నారు.

నెల్లికుదురు : ఐకెపిలో పనిచేస్తున్న కార్మిక చట్టం ప్రకారం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు వివోఏలకు కనీస వేతన 26 వేల రూపాయలు తక్షణమే ఇవ్వాలని ఆ సంఘ జిల్లా కన్వీనర్ చింత మౌనిక సిఐటియు మండల కార్యదర్శి ఈసంపల్లి సైదులు ప్రభుత్వ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో వివోఎల సమ్మె సోమవారం రోజుకి 8 రోజులుగా నిరవధిక సమ్మె నిర్వహిస్తుండగా సంఘీభావం తెలిపారు. ఈరోజు ఒంటి కాలు పై నిలబడి నిరసన తెలిపారు. రేపటినుండి రోజు ఒక వారీగా నిరసన కార్యక్రమాలు తెలియజేస్తామని అనంతరం అందరం కలిసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.





సీపీఐ సంపూర్ణ మద్దతు...

సీఐటీయూ ఆధ్వర్యంలో విఓఏల సమ్మెకు సీపీఐ మండల కార్యదర్శి వరిపల్లి వెంకన్న, చిర్ర సత్యనారాయణ, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు గార అనిల్ సంఘీభావ తెలిపారు. ఈ కార్యక్రమంలో బొల్లంఎల్లయ్య, సంఘ గౌరవ అధ్యక్షుడు బిద్రు యాకయ్య మండల అధ్యక్షుడు గుగులోత్ హనుమంతు,సమ్మె ఇన్చార్జి నిమ్మకంటి ఇందిర,విఓఏలు బానోత్ రమేష్,గడ్డల అశోక్, రాము, మంజుల, హైమవతి, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఐయ్యారం : మండల కేంద్రంలో గత 8 రోజులుగా వివోఏలు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెకు సోమవారం బీఎస్పీ ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జి బాదావత్ ప్రతాప్ తమ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాలు నుండి వివోఏలు గ్రామంలో రాత్రి సమయంలో మహిళల సంఘాలను కూడగట్టుకొని సమావేశాలు పెట్టి సంఘాలు ఏర్పాటు చేసి పొదుపు కట్టించి లోన్లు ఇప్పించి బ్యాంకులోను శ్రీనిధిలోను గ్రామ సంఘం నుండి లోన్లు ఇలా అనేక రకాల ప్రభుత్వం నుండి సర్వేలు ప్రభుత్వం పథకాలన్నీ కూడా గ్రామాలలో మహిళలకు చేర్చడం కీలకపాత్ర వహిస్తున్నారని అన్నారు. వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వారు తలుచుకుంటే ప్రభుత్వాన్ని గద్దెదింపే సామర్థ్యం వారికి గ్రామాల్లో ఉంటాయన్నారు. వారిని తక్కువ అంజన వేయకూడదన్నారు. వారి పక్షాన బీఎస్పీ పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి లేతాకుల కాంతారావు, జీవన్, దళపతి, వివోఏ మండల కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుల వసంత, ఉపాధ్యక్షులు మహేశ్వరి, ప్రధాన కార్యదర్శి సుజాత, కార్యదర్శి కుమారి, కోశాధికారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

వేసవి సెలవులు వచ్చాయ్... ఓచ్...

తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలి

నవతెలంగాణ-చిన్నగూడూరు

రాష్ట్ర ప్రభుత్వం వేసవి సెలవులను ఒకటవ తంగతి నుండి తొమ్మిదవ తరగతి విద్యార్థులకు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు ఏప్రిల్ 25 నుండి జూన్ 11 వరకు వేసవి సెలవులను ప్రకటించింది. ప్రతిరోజు పాఠశాలకు వెళ్లి అలసిపోయిన విద్యార్థులు 48 రోజులపాటు ఇంటి వద్ద, వివిధ బంధువుల ఊళ్ళ ప్రాయాణాలతో విశ్రాంతి తీసుకోనున్నారు. పాఠశాల పునః ప్రారంభం జూన్ 12వ తేదీన తెరవనున్నాయి. ప్రతి రోజు ఉదయాన్నే తమ పిల్లలను పాఠశాలకు పంపేందుకు తల్లిదండ్రులు పడే ఆరటానికి సెలవులు దొరికాయి. చాలామంది విద్యార్థులు సెలవులు వచ్చాయంటే అమ్మమ్మ వాళ్ళ ఊరుకి వెళ్లేందుకు ఉత్సాహపడతారు. పిల్లలు ఇంటి వద్ద ఉండకుండా బయట తిరిగేందుకు ఇష్టపడతారు. పిల్లలు ఉదయం, సాయంత్రం పూటనే బయట ఆడుకునే విధంగా తల్లి దండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి. అన్ని పాఠశాలలో ఎస్ఎంసి సమావేశం ఏర్పాటు చేసి తల్లిదండ్రుల సమక్షంలో విద్యార్థుల ప్రోగ్రెస్ చదివి వినిపించారు. వేసవి సెలవులలో పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని ఉపాధ్యాయులు సూచనలు చేశారు.

పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలి : ఎస్సై

ఇంతకుముందు కంటే ఇప్పుడు చెరువులు, కుంటలు, బావులు నీటితో నిండుకుండలా మారాయి. దీంతో పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా పిల్లలు, యువకులు వాటి వైపు పరుగులు పెడుతున్నారు. పాఠశాలలకు సెలవులు రావడంతో విద్యార్థులు ఆటపాటలతో ఈత ఓ భాగం అయిపోయింది. ఈత కొడుతూ కేరింతలు కొడుతారు. 15 ఏళ్ల లోపు వయసు వారిని ఒంటరిగా ఈతకు వెళ్లకుండా చూసుకోవాలి. ఈత నేర్చుకోవాలంటే తల్లిదండ్రులు, పెద్దల సమక్షంలోనే ఈతకు వెళ్లాలి. ఈత నేర్చుకునే సమయాల్లో గాలిట్యూబులు ఇతర రక్షణ కవచాలను నడుముకు హ్యాండ్ ట్యూబులను కట్టుకోవాలి. నదులు, కాలువల్లో ఈతకు వెళ్ళవద్దు. ఎలాంటి ప్రమాదాలు జరిగిన పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు.

పిల్లలపై తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలి

ఐయ్యారం : వేసవి సెలవుల్లో పిల్లలపై తల్లి దండ్రులు పూర్తి శ్రద్ధ వహించాలని కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జడ్పీహెచ్‌ఎస్ గర్ల్స్ హైస్కూల్ నందు ఎస్ఎంసి ఛైర్మెన్ నాయిని శ్రీనివాస్ రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు విజయ కుమారి అధ్యక్షతన స్కూల్ ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడుతూ వేసవిలో పిల్లలపై తల్లితండ్రులు శ్రద్ధ తీసుకొవాలని పిల్లలకు మంచి నడవడిక నేర్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్, విద్యా కమిటి వైస్ ఛైర్మెన్ శ్రీదేవి, రమణ, గాయిత్రి, మంగమ్మ, మంగయ్య, జ్యోతి, అరుణాదేవి పద్మ పాల్గొన్నారు.

చదువుతోనే బంగారు భవిష్యత్తు

జనగామ ఏసీపీ దేవేందర్ రెడ్డి

నవతెలంగాణ-బచ్చన్నపేట

బచ్చన్నపేట మండలంలోని బండనాగారం గ్రామంలో యంపియుపిఎస్ పాఠశాలలో స్కూల్ డే ప్రోగ్రాం పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మలయ్య అధ్యక్షత ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా జనగామ జిల్లా ఏసిపి దేవేందర్ రెడ్డి హాజరై మాట్లాడుతు ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే శిక్షణ పొందిన అనుభవజ్ఞులయిన ఉపాధ్యాయులు ఉంటారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువు పిస్తున్న ఈ గ్రామ ప్రథమ పౌరురాలు అయిన సర్పంచ్ కవిత రాజనర్సును ప్రత్యేకంగా అభినందించారు.అలాగే వేసవి సెలవులలో విద్యార్థులను, జాగ్రత్తగా చూసుకోవలాన్నారు. చెరువుల్లోకి ఈతలకు చెట్ల పుట్టల వెంబడి వెళ్ళనివ్వద్దని తల్లిదండులకు కోరారు. యువత చెడు మర్గాల్లో వెళ్ళుతు జీవితాలను ఆగం చేసుకుంటున్నారని జాగ్రతగా కాపాడు కోవాలన్నారు. పిల్లలు బాగా కష్ట పడి చదువాలి అని తల్లి దండ్రులకు మంచి పేరు తేవాలన్నారు. గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే మన పిల్లలను చేర్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో విద్యా కమిటి చైర్మన్నే పల్లలావణ్య, మాజీ దేవస్థాన చైర్మన్ చల్ల సురేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు సిద్దయ్య, వెంకటేశ్, అంగన్వాడి టీచర్ రజిత సీనియర్ నాయకులు ఆరేళ్ల భాస్కర్, అటెండర్ సిద్దిని నరసింహులు, సుజత, గ్రామస్తులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎఫ్‌సీఐ ద్వారా కేంద్రం కొనుగోలు చేస్తుంది

బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి

నవతెలంగాణ-నెల్లికుదురు

తెలంగాణ రాష్ట్రంలో రైతంగం పండించిన వరి ధాన్యాన్ని ప్రతి గింజను ఎఫ్‌సిఐ ద్వారా కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని బిజెపి కిషన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు వద్దిరాజు రామచంద్రరావు అన్నారు. నెల్లికుదురు మండలంలోని శ్రీరామగిరి పిఎసిఎస్ పరిధిలోని మునిగిలవీడు పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం సందర్శించి రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో వరి ధాన్యం మేమే కొనుగోలు చేస్తున్నామని చెప్పుకోవడం సరైనది కాదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎఫ్‌సిఐ ద్వారా కొనుగోలు చేపిస్తున్నామని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నారు కానీ కాంటాలు నిర్వహించడం లేదన్నారు. కాంటాలు నిర్వహించడంలో లేటు చేసి ఉండడంతో రైతులు ప్రైవేట్ వ్యక్తులకు ధాన్యపు గింజలను అమ్ముకునే పరిస్థితి నెలకొన్నదన్నారు. మిల్లర్లతో ప్రభుత్వం కుమ్ముక్కయిందని దీంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. చాలాచోట్ల ధాన్యాన్ని తీసుకువచ్చి కొనుగోలు కేంద్రాల్లో పోసి 15 రోజులు దాటినప్పటికీ కాంటాలు నిర్వహించకపోవడం బాధాకరమన్నారు. వెంటనే కాంటానిర్వహించి మద్దతు ధర పెట్టి మిల్లర్లకు వెంటనే తరలించే కార్యక్రమాన్ని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మునిగిల వీడు ఎంపీటీసీ నల్లని శోభారాణి, జిల్లా ఉపాధ్యక్షులు నల్లని పాపారావు, నెల్లికుదురు మండల అధ్యక్షులు చందురాజ్ కుమార్ యాదవ్, మండల ఉపాధ్యక్షులు జాటోత్ యుగంధర్, యువ మోర్చా మండల అధ్యక్షులు కందుకూరి నరేష్, ఎస్టీ మోర్చా మండల అధ్యక్షులు గుగులోత్ సుందర్,యువమోర్చా మండలం ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల శివ సాయి, జిల్లా యువ మోర్చా ప్రధాన కార్యదర్శి శంకరబోయిన సురేందర్, మునిగలవీడు గ్రామ కిసాన్ మోర్చా కోఆర్డినేటర్ తూము శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

వడగండ్ల వానతో రైతుల కడగండ్లు

నవతెలంగాణ-చెన్నారావుపేట

పంట చేతికి వచ్చే సమయంలో వాన దెబ్బకు అన్నదాత నష్టపోయాడు. మండలంలో ఆదివారం వడగండ్ల వర్షాలు 8.6 మిల్లీమీటర్ల సగటు వర్షపాతం నమోదైంది. మండలంలో 24550 ఎకరాల వ్యవసాయ భూమి ఉండగా 9 ఎకరాల పత్తి, 12 వేల ఎకరాల వరి పంటలు వేశారు. రెండువేల ఎకరాల మామిడి, మొక్కజొన్న, కూరగాయలు ఇతర పంటలు వేశారు. రాత్రి కురిసిన భారీ వర్షానికి పంటలు పూర్తిగా నీలమట్టమయ్యాయి. కొన్ని చోట్ల కోసిన వరి, మక్కా ధాన్యం తడిసి ముద్దయింది. పెట్టిన పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి కనబడలేదు. ఇప్పటికైనా అధికారులు సర్వే చేసి అన్నదాతలను ఆదుకో వాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

నిలిచిన విద్యుత్ సరఫరా...

ఆదివారం కురిసిన వర్షాలకు పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. పెద్ద పెద్ద చెట్లు విరిగి విద్యుత్ స్తంభాల పై పడటంతో విద్యుత్ అధికారులు రాత్రులు పగలు కష్టపడ్డా పునరుద్ధించలేకపోయారు. మండలంలో సాధారణ వర్షపాతం కంటే అత్యధికంగా వర్షపాతం నమోదయింది. సగటున 15.1 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాగా అకాల వర్షాలతో పంటలు తీవ్ర నష్టం జరగడంతో స్థానిక సర్పంచ్ బాల జోజి, మాజీ జెడ్పిసి రామ్ రెడ్డి, పంటలను పరిశీలించారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సహాయ సహకారాలతో ప్రభుత్వం నుండి రైతన్నలకు పంట నష్టాలు అందేలా కృషి చేస్తామన్నారు.

రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా దేశగాని కృష్ణ

నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా దేశగాని కృష్ణ నియామకమయ్యారు. ఆదివారం రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ ప్రకటించారు. మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు మండల కేంద్రానికి చెందిన దేశగాని కృష్ణ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడిగా గత కొన్ని సంవత్సరాల నుండి తెలంగాణ బీసీ సంక్షేమ సంఘంలో పనిచేస్తుండగా ఆయన సేవలను గుర్తించి తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ రాష్ట్ర కార్యవర్గంలో దేశగాని కృష్ణకు అవకాశం ఇచ్చి రాష్ట్రఆర్గనైజింగ్ సెక్రటరీగా నియామకం చేశారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ తన నియామకానికి కృషి చేసిన రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శిలు, కార్యవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. సంఘ బలోపేతానికి కృషి చేస్తానని బీసీల సమస్యలపై పోరాటం చేస్తానని వారు తెలిపారు.

సీపీఆర్ పై పోలీసులు అవగాహన కలిగి ఉండాలి

ఎస్పీ శరత్ చంద్ర పవార్

నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రాణ రక్షణ ప్రక్రియలో భాగంగా చేపట్టాల్సిన సీపీఆర్ పై ప్రతి పోలీస్ అధికారికి అవగాహన కలిగి ఉండాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ పోలీసు సిబ్బందికి సూచించారు.మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన సీపీఆర్ శిక్షణా కార్యక్రమానికి జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఇటీవల కాలంలో కార్డియాక్ అరెస్టు కారణంగా మరణాల సంఖ్య పెరిగిపోవడంతో దీనిపై స్పందించి సీపీఆర్ పై తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో శిక్షణ అందజేయడం జరుగుతోందన్నారు. పోలీసులకు ఈ సీపీఆర్ ప్రక్రియ తెలియడం ద్వారా కార్డియా అరెస్ట్‌కు గురైన వ్యక్తిని కాపాడడం ద్వారా వారి కుటుంబాని మేలు చేసివాళ్ళమవుతామన్నారు.

నేటి భద్రకాళి కల్యాణోత్సవంలో ఆర్యవైశ్యులు పాల్గొనాలి

నవతెలంగాణ-మట్టెవాడ

భద్రకాళి భద్రేశ్వర్ల కళ్యాణ బ్రహ్మోత్సవాలలో భాగంగామంగళవారం గ్రేటర్ వరంగల్ ఆర్య వైశ్యులచే అమ్మవారికి సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 28వ డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన నవీన్ తెలియజేశారు. ఈ మేరకు సోమవారం పిన్నవారి స్ట్రీట్‌లోని కార్పొరేటర్ కార్యాలయంలో ఆర్యవైశ్యులతో కలసి కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంగళవారం ఉదయం నుండి ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో భద్రకాళి అమ్మవార్లకు విశేష పూజలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అభిషేకం, కుంకుమ పూజలు, పల్లకి సేవ తదనంతరం మహా అన్న ప్రసాద వితరణ జరుగుతుందని, గ్రేటర్ వరంగల్‌లో ఉన్న ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉభయ దాతలు గందె నవీన్, మాజీ కౌన్సిలర్ బుద్ధ జగన్, మాజీ స్టాండింగ్ కౌన్సిల్ చైర్మన్ తోట నవీన్, పాత నమశ్శివాయ, తాటికొండ రాముదేవ అరవింద్ , ప్రోగ్రాం కన్వీనర్ దాచేపల్లి సీతారాం తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణికి 55 ఫిర్యాదులు

నవతెలంగాణ-వరంగల్

ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా సదూర ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుండి దరఖా స్తులను కలెక్టర్ పి. ప్రావీణ్య స్వీకరించి సంబంధిత అధికారులకు ఎండార్స్మెంట్ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు అందించిన దరఖాస్తులను నిబంధనల మేరకు పరిష్కరించాలని ఏ ఒక్క దరఖాస్తు కూడా పెండింగ్‌లో పెట్టకూడదన్నారు. అనంతరం జిల్లా అధికారులకు పలు సూచనలు చేస్తూ వరంగల్‌జిల్లాకు సంబందించిన నియో జకవర్గాల వారీగా 2014 నుండి 2022 వరకు వివిధ శాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల సమాచారం ఫోటోలతో పాటు సాఫ్ట్‌కాపీ, హార్డ్‌కాపీ తెలుగులో సమాచారం కావాలన్నారు.ప్రజావాణిలో 55 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని చెప్పారు. భూ సమస్యలు-16,ఆర్డీవో వరంగల్ 3,డిఆర్‌డిఓ-4,ఈ సెక్షన్ కలెక్టరేట్-3,ఈడిఎస్‌సి కార్పొరేషన్, జీడబ్ల్యూఎంసి-2,మున్సిపాలిటీ నర్సంపేట-1, డిడబ్ల్యుఓ-1,డిపిఓ.01,డిసిఎస్ఓ-1,ఎల్‌డియం వరంగల్-1,డి సెక్షన్ సూపరిండెంట్-01,ఆర్డీవో నర్సంపేట-1,ఏది ల్యాండ్ సర్వే-1,ఎంజీఎం-1,ప్రభుత్వ ఆసుపత్రి నర్సంపేట-1, ఇతర సమస్యలు-3 వచ్చాయని అధికారులు తెలిపారు.ఈ కార్య క్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీ అశ్విని తానాజీ వాకాడే, అదనపు కలెక్టర్ రెవిన్యూ శ్రీవత్సవ కోట, నర్సంపేట ఆర్డీవో శ్రీనివాసులు సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

రైతుల న్యాయ సలహాల కోసం అగ్రి లీగల్ క్లినిక్

నవతెలంగాణ-సంగెం

రైతులకు కావాల్సిన న్యాయ సలహాల కోసం అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్ లను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా జడ్జి ఉపేందర్ రావు అన్నారు.సోమవారం గవిచర్ల గ్రామంలోని రైతువేదికలో అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్ సెంటర్‌ను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ సెంటర్‌లో ఒక న్యాయ సలహాదారున్ని నియమించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దోనికిల రమా శ్రీనివాస్,ఎంపీపీ కందగట్ల కళావతి, జెడ్పిటిసి గూడ సుదర్శన్ రెడ్డి, స్థానిక ఎంపీటీసీ గూడ సంపత్ రెడ్డి,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉషాదయాల్, ఏడిఏ సురేష్ కుమార్, ఏఓ యాకయ్య, ఏఈఓలు సాగర్, గీత, అడ్వకేట్ రజిని, సురేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

అనునిత్యం ప్రజాపక్షం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక



చెల్పూర్ ఎస్సీ మాల కాలనీలో హెల్త్ క్యాంప్

నవతెలంగాణ-గణపురం

మండలంలోని చెల్పూర్ గ్రామంలోని మూడవ వార్డు ఎస్సి మాల కాలనీలో సోమవారం హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేశారు. డాక్టర్ గ్యార స్వాతి ఆదేశాల మేరకు హెల్త్ సూపర్వైజర్ వై హేమలత. ఆధ్వ ర్యంలో హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిటిసి చెన్నూరి రమాదేవి మధుకర్ మాట్లాడుతూ ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రజలు ఉదయం ఐదు గంటల నుండి 10 గంటల లోపు పనులు చేసుకోవాలని సాయంత్రం ఐదు తర్వాత బయటికి వెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో చెల్పూర్ ఏఎన్ఎం యం అనసూయ, ఆశవర్కర్లు రజిత, జరిన, కవిత, సుధ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



కోటగుళ్ళు గోశాలకు దాన వితరణ

నవతెలంగాణ-గణపురం

కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ల గోశాల గోమాతలకు గణపురం మండలం పరశురాం పల్లి గ్రామానికి చెందిన ఉడుత లక్ష్మి తిరుపతి దంపతులు లక్ష్మి తండ్రి గొర్రె లింగయ్య వర్ధంతి సందర్భంగా రూ.3 వేలతో సోమవారం దానా బస్తాలను అందజేశారు. వారికి కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.



ఆలయ ఆవరణలో చలివేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండలం కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానం కాళేశ్వరంలో పనకంటి దత్తాత్రేయులు, అంకయ్య జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు ఆలయ ఆవరణలో భక్తులకోసం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సోమవారం ఆలయ కార్య నిర్వహణాధికారి చైర్మన్ ధర్మకర్తలు కాళేశ్వరం గ్రామ సర్పంచ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్ మహేష్, చైర్మన్ లింగంపల్లి శ్రీనివాసరావు. కాళేశ్వరం సర్పంచ్ వెన్నపురెడ్డి వసంత మోహన్‌రెడ్డి, ఆలయ ధర్మకర్తలు అడప సమ్మయ్య, కామిడి రామ్ రెడ్డి సిద్ధాంతి భాను ప్రకాష్, శ్యామ్ సుందర్, దేవా ప్రశాంత్ రెడ్డి, రాజయ్య, సిరుప రాజయ్య, కుంభం పద్మ కలికోట దేవేందర్ ఎంపిటిసి భర్త నాగరాజు పాల్గొన్నారు.



సీఎం రిలీఫ్ చెక్కు అందజేత

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని ఇప్పలపల్లి గ్రామపచాయతీ పరిధిలోని కేశారంపల్లికి చెందిన గంట కొమురక్క ఇటీవల అనారోగ్యంతో ప్రయివేటు ఆసుపత్రిలో చేరి ఖర్చులపాలయింది. ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ.18 వేల చెక్కును మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు సోమవారం ఉపసర్పంచ్ శనిగల శ్రావణ్‌కుమార్, కాంగ్రెస్ నాయకుడు కోడారి చిన మల్లయ్య బాధితురాలుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బండి మల్లేష్, పోచంపల్లి రవి, బొల్లం సమ్మయ్య, మెట్ల శంకరయ్య, కోడారి మల్లేష్, వెంకన్న, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



నష్టపరిహార చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-దామెర

దామెర మండలం పసరగొండ గ్రామంలో గత సంవత్సరము 2021 జనవరిలో అకాల వడగండ్ల వర్షానికి మిరప, మొక్కజొన్న పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహార చెక్కులను ఎంపీపీ కాగితాల శంకర్‌తో కలిసి గ్రామ సర్పంచ్ మేడిపల్లి సాంబయ్య నష్టపరిహార చెక్కులను గ్రామ రైతులకు అందించారు. ఈ సందర్భంగా ఎంపీపీ కాగితాల శంకర్ మాట్లాడుతూ పరకాల శాసనసభ్యులు చల్ల ధర్మారెడ్డి చొరవతో పంటలు నష్టపోయిన రైతులకు చెక్కులను అందిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవసాయ రంగాన్ని పండుగలా చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గండు రామకృష్ణ,ఏఎంసి వైస్ చైర్మన్ గజ్జవిష్ణు, తదితర నాయకులు, కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

'రైతులకు పరిహారం చెల్లించాలి'

నవతెలంగాణ - శాయంపేట

మండల పరిధిలోని గ్రామాలలో ఇటీవల కురిసిన ఈదురు గాలులతో కూడిన అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని తెలంగాణ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా హనుమకొండ జిల్లా కార్యదర్శి వంగరి సాంబయ్య సోమవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. రైతులు ఆరుగాలం శ్రమించి పంట సాగు చేయగా, పంటలు చేతికి అందుకే వచ్చే తరుణంలో అకాల వడగళ్ళ వర్షంతో మొక్కజొన్న, అరటి, పుచ్చ, మామిడి పంటలకు పూర్తిగా నష్టం వాటిల్లినట్లు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వ్యవసాయ, రెవెన్యూ అధికారులతో సమగ్ర సర్వే చేపట్టి పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.40,000 చొప్పున పరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరారు.

రేపు ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం రేపు(26న) ఉదయం 11 గంటలకు ఏర్పాటు చేసినట్టు ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ బెల్లంకొండ సురేష్ ప్రకటనలో పేర్కొన్నారు. 50 రోజుల కార్యాచరణ భాగంగా సుదీర్ఘంగా చర్చించడానికి విచ్చేస్తున్న రాష్ట్ర అధ్యక్షులు గోవింద్ నరేష్ మాదిగ. రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్రి సతీష్ మాదిగ, జిల్లా కన్వీనర్ బట్టు విజయ్ మాదిగ హాజరవుతారాన్నరు. కార్యకర్తలు, గ్రామ అధ్యక్షులు వారి వారి టీమ్‌లను తరలివచ్చే విధంగా చూడాల్సిన బాధ్యత గ్రామ శాఖ అధ్యక్షులపై ఉందని అన్నారు. కార్యకర్తలు సకాలంలో హాజరై ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

కోతలు మొదలు...కొనుగోళ్లు ఎప్పుడు ?

- మండలంలో మొదలైన వరి కోతలు
- ప్రారంభం కానీ కొనుగోలు కేంద్రాలు
- వెంటాడుతున్న ఈదురు గాలులు
- ఆందోళనలో రైతులు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలో వరి కోతలు మొదలు ప్రారంభమయ్యాయి. కానీ, ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించలేదు. దీంతో రైతులు ధాన్యాన్ని ఎక్కడ పోయాలో తెలియక పొలాల వద్దనే పోస్తున్నారు. పొద్దంతా అరబోసినా.. ఒకవేళ అకాల గాలివాన బీభత్సం సష్టిస్తే తడవకుండా టార్పాలిన్ కవర్లతో కప్పి ఉంచుతున్నారు. మండలంలో యసంగిలో 8,960 ఎకరాలు సాగు చేసినట్లుగా వ్యవసాయ అధికారులు అంచనా వేశారు. మండలంలో అన్ని గ్రామాల్లో పిఏసీఎస్, డిసిఎంఎస్ ఆధ్వర్యంలో 15 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. అయితే ఇప్పటివరకు మండలంలో అధికారులు, ప్రజాప్రతినిధులు ఒక్క కేంద్రాన్ని కూడా ప్రారంభించకపోవడం గమనార్హం.

ఆయా శాఖల ఆధ్వర్యంలో...

మండలంలో 15 గ్రామాల్లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘము, డిసిఎంఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ప్రారబించేందుకు అధికారులు సన్నద్ధమైనట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ఇటీవల నిర్వహించిన సర్వ





సభ్య సమావేశంలో ఎంపిపి చింతలపల్లి మల్హర్ రావు ఐకెపి ఆధ్వర్యంలో కూడా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు సిద్ధం కావాలని, ఇందుకు సంబంధించిన ఉన్నతాధికారులతో మాట్లాడటం జరుగుతుందని ఏపిఎం కమలను ఆదేశించారు.

అకాల భయం...

మండలంలో ఇంకా కొనుగోలు కేంద్రాలు ప్రారబించకపోవడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. అకాల వర్షాలు కురిస్తే తమ పరిస్థితి ఏమిటని మదన పడుతున్నారు. ఇదే అదునుగా భావిస్తున్న కొందరు వ్యాపారులు క్వింటాలు రూ.1,790 నుంచి రూ.1,950 మధ్య కొనేందుకు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే తాడిచెర్ల, కొయ్యుర్, నాచారం గ్రామాల్లో వరి కోతలు మొదలయ్యాయి.

డీసీఎంఎస్ కొనుగోలు కేంద్రాలు రద్దు చేయాలి

మండలంలో ఏర్పాటు చేయనున్న డిసిఎంఎస్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రద్దు చేయాలి.పిఏసిఎస్, ఐకెపి సొసైటీల అభివద్ధికి ప్రోత్సహించాలి.ప్రతి సంవత్సరం డిసిఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తరుగు పేరుతో అధిక ధాన్యం తూకం వేస్తూ నిరుపేద రైతులను నిలువునా ముంచుతూ అందినకాడికి దోచుకుంటున్నారు.

-దేవర్నేని రాజేశ్వర్‌రావు, మంథని మార్కెట్ డైరెక్టర్

ప్రపోజల్ పంపాం...

తాడిచెర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘము ఆధ్వర్యంలో ఈ రబీ సీజన్ 12 కొనుగోలు కేంద్రాల ప్రారంభం కోసం ప్రపోజల్ పంపాము.ప్రపోజల్ వచ్చాక కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తాం.

- సంతోష్, తాడిచెర్ల పీఏసీఎస్ కార్యనిర్వహణాధికారి

పేదింటి బిడ్డకు పెద్ద కష్టం

- లివర్ సమస్యతో ఆసుపత్రిలో చేరిన చిన్నారి
- అపన్నహస్తం ఎదురుచూపులు



నవతెలంగాణ-మల్హర్‌రావు

పేదింటి బిడ్డకు పెద్ద కష్టం వచ్చింది. రోజు స్నేహితులతో ఆడుతూ పాడుతూ తిరిగే చిన్నారికి ఊహించని లివర్ సమస్య వచ్చింది. వైద్యం చేయాలంటే రూ.25 లక్షల ఖర్చువుతుందని వైద్యులు సూచించడంతో చిన్నారి తల్లిదండ్రుల వద్ద చిల్లి గవ్వ లేకపోవడంతో ఆపన్నహస్తం ఎదురుచూస్తున్నారు. పూర్తి వివరాల ప్రకారం మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామానికి చెందిన గాధనవేని రమ-తిరుపతి యాదవ్ దంపతులు నిరుపేద కుటుంబానికి చెందినవారు.నిత్యం హమాలి, కూలి పనులు చేసుకొని జీవిస్తున్న వీరి జీవితంలో ఊహించని కష్టం వచ్చింది. రమ-తిరుపతి దంపతులకు కుమారుడు, కూతురు ఉన్నారు. ఆరేళ్ళ సాహితీకి వారం రోజుల క్రితం తీవ్రమైన కడుపునొప్పి రావడంతో తల్లిదండ్రులు కరీంనగర్ లోని ఓ ప్రయివేటు ఆసుపత్రిలో చేర్పించారు.మూడు రోజుల చికిత్స అనంతరం వైద్యులు మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ లోని రెయిన్ బో చిల్డ్రన్ ఆసుపత్రికి తరలించారు.చిన్నారిని పరీక్షించిన వైద్యులు సాహితికి లివర్ పూర్తిగా చెడిపోయిందని,మార్పిడి చేయాలని, అందుకు రూ.25 లక్షలు ఖర్చువుతుందని వైద్యులు సూచించినట్లుగా కుటుంబ సభ్యులు తెలిపారు.హమాలి, కూలి పనులు చేసుకుంటున్న తిరుపతి పరిస్థితి అంతంత మాత్రమే కావడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్నారు.వైద్య ఖర్చులకు డబ్బులు లేక, మరోపక్క చిన్నారి పరిస్థితి చూడలేక ఆ నిరుపేద దంపతులు ఆందోళన చెందుతున్నారు.ఆపన్న హస్తం కోసం దయనియులైనా దాతలు ముందుకు వచ్చి ఆదుకోవాలని వేడుకుంటున్నారు. దాతలు 8374056115లో సంప్రదించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

రోడ్డు పనులు వేగవంతంగా చేయాలి

నవతెలంగాణ - శాయంపేట

శాయంపేట ఆత్మకూరు మండల కేంద్రాల మధ్య చేపడుతున్న రోడ్డు విస్తరణ పనులు శాయంపేట గ్రామంలో నిలిచిపోయాయని, ఏండ్లు గడుస్తున్న నిర్మాణం పూర్తి కావడం లేదని, వెంటనే వేగవంతంగా పనులు పూర్తి చేయాలని బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నరహరిశెట్టి రామకష్ణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి, వరంగల్ జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని రోడ్డు పనులను పూర్తి చేయించాలని తెలిపారు. రోడ్డు విస్తరణలో ఇండ్లు కోల్పోయిన బాధితులకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని, రోడ్డు పక్కన ఇరువైపులా డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలని తెలిపారు. లేనిపక్షంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.



అందరి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందాం : సర్పంచ్ శ్రీపతిబాపు

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో సర్పంచ్ శ్రీపతిబాపు అధ్యక్షతన సోమవారం జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక గ్రామ సభ నిర్వహించారు. జడ్పీటీసీ గుడాల అరుణ హాజరయ్యారు. ప్రజాప్రతినిధులు,అధికారులు,నాయకులు,ప్రజలందరి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందామని సర్పంచ్ శ్రీపతిబాపు అన్నారు .గ్రామ పంచాయతీ ని అభివృధిపథంలో ఉంచాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు. జాతీయ స్థాయిలో ఉత్తమ గ్రామ పంచాయతీలకు ఇచ్చే అవార్డులలో తెలంగాణకే ఎక్కువగా వచ్చాయని అన్నారు. తొమ్మిది అంశాల్లో పారిశుధ్యం,డ్రైనేజీల నిర్వహణ,చెత్త సేకరణలో మనమే ముందున్నామని,రెండు అంశాల్లో ఉత్తమ గ్రామ పంచాయతీగా అవార్డులు పొందామన్నారు. గ్రామానికి అవసరమైన పార్క్ లు,వైకుంఠ ధామం(స్మశాన వాటిక), సెగ్రిగేషన్ షెడ్,డంపింగ్ యార్డ్ లాంటివి నాలుగేండ్లలో పూర్తి చేసుకున్నామన్నారు. పారిశుధ్యం,పరిశుభ్రత,పచ్చదనం మరియు త్రాగునీరు వంటి నాలుగు అంశాలపై సంవత్సర కాలం లక్ష్యంగా గ్రామ సభలో ప్రవేశపెట్టిన లక్ష్యం చేర్చుదామని గ్రామ కార్యదర్శి రజనీకాంత్ రెడ్డి అన్నారు. ప్రజలభాగస్వామ్యంతో మరింత అభివృద్ధి చేయచ్చని జడ్పీటీసీ గుడాల అరుణ అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ పారిశుధ్య స్థాయి సంఘం కన్వీనర్ లింగాల రామయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ వెన్నంపల్లి మహేష్,నాయకులు మెరుగు లక్ష్మణ్, శేఖర్, చిలుక రమేష్,రెవెల్లి రాజశేఖర్,కొరిశెట్టి పవన్,శీలం లక్ష్మణ్,ఆశా వర్కర్లు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ పోరాటాల ఫలితంగానే తాగునీటి బోరు మంజూరు

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని రమణక్కపేట గ్రామంలో తాగునీటికి ప్రజలు పడుతున్న ఇబ్బందులను ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఎప్పటికప్పుడు ఉద్యమించినందునే అధికారులు గ్రామంలో తాగునీటి బోరు మంజూరీ చేశారని జిల్లా కమిటీ అధ్యక్షుడు తోకల రవి, ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు పూస అరవింద్ తెలిపారు. పేద మధ్యతరగతి ప్రజల ఇబ్బందులను గుర్తించిన అధికారులు సమస్య పరిష్కరించారని వారికి అభినందనలు తెలిపారు. వారి వెంట ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు మేరాజ్, మురళి, రఘు, వెంకటేష్ పాల్గొన్నారు

పంచాయతీరాజ్ దినోత్సవం పురస్కరించుకొని సన్మానం

నవతెలంగాణ- కాటారం



కాటారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం పురస్కరించుకొని జిల్లా పరిషత్ ఉపకార్య నిర్వహణ అధికారి రఘువరన్‌ను కాటారం ఎంపీపీ పంతకాని సమ్మయ్య సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శంకర నాయక్, ఎంపీటీసీ రవీందర్ రావు, ఏపీవో వెంకన్న, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుంభం స్వప్న రమేష్ రెడ్డి, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పంచాయతీరాజ్ దినోత్సవం

నవతెలంగాణ-మహదేవపూర్



మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయితీ రాజ్ దినోత్సవం పురస్కరి0చుకొని ఎంపీపీ రాణిబాయి రామారావు ఆధ్వర్యంలో సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో కేక్ కట్ చేశారు. అనంతరం రాణిబాయి రామారావు అధ్యక్షతన పలిమెల, మహదేవపూర్ పంచాయితి కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. జడ్‌పిటిసి గుడాల అరుణ డిప్యుటి సీఈవో రఘువరణ్‌తో కలిసి ఎంపీపీ పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు పల్లెప్రగతి పథకాన్ని ప్రారంభించారని అన్నారు. ప్రతిగ్రామంలో నర్సరీల ఏర్పాటు, ట్రాక్టర్లు-ట్రాలీల కొనుగోలు, హరితహారం మొక్కలు నాటడం, వైకుంఠధామాలు, డంపింగ్ యార్డులు, పల్లెపకతి వనాలు, రైతు వేదికలు, ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణాలను శుభ్రంచేయడం వంటి కార్యక్రమాలు అమలు చేసి పల్లెల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమములో మహదేవపూర్ ఎంపీడీఓ రవీంద్రనాథ, పలిమెల ఎంపీడీఓ ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు.

వాహనాల తనిఖీలు

నవతెలంగాణ-మహదేవపూర్



మహదేవపూర్ మండల కేంద్రంలో మాజీ స్పీకర్ శ్రీపాద విగ్రహం వద్ద సోమవారం ఎస్ఐఎన్ రాజ్‌కుమార్ ఆధ్వర్యంలోవాహనాల తనిఖీలు చేపట్టారు సరైన ధ్రువీకరణబ పత్రాలు లేని వాహనదారులకు జరిమాన విధించి అనుమాని తులను ప్రశ్నించి వదిలిపెట్టారు. వివాహనాల తనిఖీల్లో స్థానిక సివిల్ పోలీసులు సిఆర్పిఎఫ్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

తోటి స్నేహితుడికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-మహదేవపూర్



మహదే వపూర్ మండలంలోని సూరారం గ్రామంలోఇటీవల చనిపోయిన తన క్లాస్మెంటు కండల సమ్మయ్య కుటుంబాన్ని తోటి మిత్రులు సోమవారం పరామర్శించి రూ.5000 ఆర్థిక సాయం చేశారు. ఈ ఈ కార్యక్రమంలో తోటిమిత్రులు ఆకుల కోటేష్, సల్ల రవి, సల్ల రమేష్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, సంపత్ రెడ్డి, బట్టి తిరుపతి, వనితరామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు ఆర్థిక సహాయం

నవతెలంగాణ-మంగపేట



మండలం లోని రాజుపేట, చెరువల్లి గ్రామాలకు చెందిన కానూరి అలివేలమ్మ, కూనరపు నర్సయ్యలు ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాలను శ్రీరామకృష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్ బాడిశ నాగ రమేష్ ట్రస్ట్ సభ్యులు సోమవారం వారి కుటుంబాలను పరామర్శించి నగదుతోపాటు బియ్యం,నిత్యావసరాలను అందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు పోలిన హరిబాబు, మల్లికంటి శంకర్, సీనియర్ నాయకులు బండ్ల మధు ప్రసాద్, యూత్ అధ్యక్షులు గుమ్మల వీరస్వామి, వణుకూరి పేరయ్య చదలవాడ సాంబశివరావు, నిమ్మగడ్డ ప్రవీణ్, కర్రి శ్రీను, ఎస్డి హుస్సేన్, రాయ సాహెబ్, శానం నరేందర్, ఎగ్గడి అర్జున్, ఆక ఓంకార్, బోడ శ్రీను, రాజేష్, విజయ్, చిట్టీమల్ల బాలకృష్ణ, ట్రస్ట్ సభ్యులు ఇందారపు రమేష్, మహేష్, ఆదినారాయణ, గంగెర్ల నాగరాజు, డీజే వెంకట్, కనుకుంట్ల నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

వేలం వాయిదా

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని మల్లూరు శ్రీహేమాచల లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో సోమవారం రెండవ సారి నిర్వహించిన వేలం పాటలు మళ్లీ వాయిదా పడ్డట్లు ఆలయ ఈఓ శ్రవణం సత్యనారాయన తెలిపారు. కొబ్బరి కాయలు పూజా సామాగ్రి అమ్ముకునే హక్కు 2 లక్షల 85 వేల 5 వందలకు దోబార్ పై పుట్టు వెంట్రుకలు పోగు చేసుకునే హక్కు 4 లక్షలకు దో బార్ పై వాయిదా పడగా కొబ్బరి ముక్కలు పోగు చేసుకునే హక్కు పాటలో ఎవరూ పాల్గొనలేదని తెలిపారు. వవేలం పాటులు ఈ నెల 26న మూడో సారి నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో చైర్మన్ నూతులకంటి ముకుందం, దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిశీలకులు అనిల్, అర్చకులు పాల్గొన్నారు.



'దళితబంధులో దళిత జర్నలిస్టులకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలి'

నవతెలంగాణ-ఆత్మకూర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళిత బందులో దళిత జర్నలిస్టులకు తొలి ప్రాధాన్యత ఇచ్చి జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు,పక్కా గృహాలు నిర్మించాలని మీడియా అకాడమీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ చైర్మన్ ఇసంపెల్లి వేణు,హైకోర్టు అడ్వకేట్ మేడ శ్రీనివాస్ రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ వి సదానంద రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం మండలంలోని ఎస్ఎస్ఆర్ హొటల్లో జరిగిన తెలంగాణ జర్నలిస్టుల ప్రథమ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు అపరాతి నాంపల్లి యాదవ్ అధ్యక్షతన జరగగా ముఖ్య అతిథులుగా పలువురు పాల్గొని పలు తీర్మానాలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం జర్నలిస్టుల శ్రమను గుర్తించి ఆర్థిక ఇబ్బందులను పరిగణలోకి తీసుకొని వారి కుటుంబాలకు తోడ్పాటుగా జర్నలిస్టుబందు ప్రవేశపెట్టాలని కోరారు. జర్నలిస్టులపై జరుగుతున్న దాడుల నుండి ఆత్మరక్షణ కోసం లైసెన్స్ గన్నులు జర్నలిస్టులకు ఇచ్చే విధంగా జీవో విడుదల చేసి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. మీడియా సంస్థల నుంచి కనీస జీతబత్యాలు లేనప్పటికీ సామాజిక సేవా దకృథంతో ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ అంకితభావంతో పనిచేస్తున్నారని జర్నలిస్టుల సేవలను కొనియాడారు. జర్నలిస్టుల పిల్లలకు కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్యను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మీడియా అకాడమీ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ బింగి సుధాకర్, మహిళా విభాగం జన్ను ప్రమీల,క్రమశిక్షణ కమిటీ చైర్మన్ తాళ్లపల్లి రమేష్, రాష్ట్ర మీడియా అకాడమి గౌరవ అధ్యక్షులు సదానందం రెడ్డి, అధ్యక్షులు అపరాతి నాంపల్లి యాదవ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పెండ్యాల సుమన్, వైస్ ప్రెసిడెంట్ కోలగానే సురేష్,శ్యామ్, సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.



'రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించని ప్రభుత్వం'

నవతెలంగాణ - శాయంపేట

రాష్ట్ర ప్రభుత్వం రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల పరిష్కారంలో దాటవేత ధోరణి అవలంబిస్తూ, కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న కమిషన్‌ను కూడా ఇవ్వకుండా సవతి తల్లి ప్రేమను చూపుతూ, రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించడం లేదని రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం హనుమకొండ జిల్లా కార్యనిర్వాక అధ్యక్షులు, మండల అధ్యక్షులు సామల మల్లయ్య ప్రభుత్వాన్ని విమర్శించారు. మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో సోమవారం మండల రేషన్ డీలర్ల సమావేశం జరగగా ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నామమాత్రపు కమిషన్ల స్థానంలో గౌరవ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ, రాష్ట్ర రేషన్ డీలర్ల జేఏసీ జూన్ నుండి నిరవధిక సమ్మె కు పిలుపునిచ్చిన క్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా రేషన్ డీలర్లను సమాయాత్తం చేయడానికి ఈనెల 25న హనుమకొండలో గౌరవ వేతనం సాధన సభ నిర్వహిస్తున్నామని, మండల రేషన్ డీలర్లు కుటుంబ సభ్యులతో సహా హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సభకు రాష్ట్ర జేఏసీ ప్రతినిధులు హాజరవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల రేషన్ డీలర్లు అమ్మ అశోక్, కుసుమ మల్లయ్య, కంబత్తుల ప్రకాశం, చరణ్, శంకర్ పాల్గొన్నారు.

108 అంబులెన్స్ సౌకర్యం కల్పించడంలో పాలకులు విఫలం : వైయస్సార్ టీపీ

నవతెలంగాణ - శాయంపేట

శాయంపేట మండలానికి 108 అంబులెన్స్ సౌకర్యం కల్పించడంలో పాలకులు పూర్తిగా విఫలం చెందారని వైఎస్ఆర్ టిపి మండల అధ్యక్షులు మారపల్లి సుధాకర్ విమర్శించారు. మండల కేంద్రంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ శాయంపేట మండలానికి 108 సౌకర్యం కల్పించాలని పలుమార్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతికి వినతి పత్రం సమర్పించిన పట్టించుకున్న పాపాన పోలేదని మండిపడ్డారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు 108 అంబులెన్స్ సౌకర్యం లేక ప్రైవేటు వాహనాలను ఆశ్రయించాల్సి వస్తుందని, పక్క మండలాలైన పరకాల, ఆత్మకూరు మండలాల నుండి 108 రావాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ఇప్పటికైనా గండ్ర దంపతులు స్పందించి 108 సౌకర్యం కల్పించాలని, లేదంటే రాబోయే రోజుల్లో ప్రజలే తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవి కిరణ్, వెంకన్న పాల్గొన్నారు.



విద్యార్థుల ఆన్లైన్ ప్రగతి పత్రాలు పంపిణీ

నవతెలంగాణ - ఐనవోలు

ఉడుతగూడెం పాఠశాలలో ప్రభుత్వాదేశానుసారం తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం సోమవారం ప్రధానోపాధ్యాయులు చుంచుకాల లింగారావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. పాఠశాలలో అమలవుతున్న తొలి మెట్టు(ఎఫ్ ఎల్ ఎన్) కార్యక్రమం గురించి, ఈ నెలలో నిర్వహించిన ఎస్ఏ -2 మార్కుల గురించి తెలియజేశారు. అలాగే విద్యార్థుల ఆన్లైన్ ప్రగతి పత్రాలను పంపిణీ చేయడం జరిగింది. సర్పంచ్ బరిగెల ఆరోగ్యం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం నేటితో పూర్తయిందని, వచ్చే విద్యా సంవత్సరం ఎక్కువ మంది విద్యార్థులు పాఠశాలలో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇందుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. తల్లిదండ్రులు మాట్లాడుతూ ప్రతినెల సమావేశం నిర్వహించి విద్యార్థుల ప్రగతిని తెలియజేయడం సంతోషించదగ్గ విషయమని పేర్కొన్నారు. మా పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడంలో కషి చేసిన ఉపాధ్యాయ వర్గానికి మా తరపున అభినందనలు తెలియజేస్తున్నట్లు సమత, బరిగల రాధిక పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు ప్రతికంఠం ఉమాదేవి, పంచాయతీ సెక్రెటరీ దీపిక,అంగన్వాడి టీచర్ కొండేటి ప్రణీత, గ్రామస్తులు రాజిరెడ్డి, వార్డు మెంబర్ చిదురాల మమత, తల్లిదండ్రులు ఆకుల పెళ్లి రజిత, మిద్దెపాక అనిత,ఇల్లందుల భారతి, యాకర ప్రియాంక,తాటికాయల బిందు, ఇల్లందుల రాజు, ఆకులపల్లి రవి పాల్గొన్నారు.

పాఠశాలలకు సెలవులు

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని అన్ని పాఠశాలలకు మంగళవారం నుండి వేసవి సెలవులను ప్రభుత్వం ప్రకటించినట్లు ఎంఈఓ రాజేష్ కుమార్ తెలిపారు. పాఠశాలలకు 2023 ఏప్రిల్ 25 నుండి జూన్ 11వ వరకు వేసవి సెలవులను ఇవ్వనున్నట్లు తెలిపారు. అన్నియాజమాన్య పాఠశాలలకు చివరి పని దినముగా పరిగణించబడుతుందన్నారు. తిరిగి పాఠశాలలు పున: ప్రారంభం 12 జూన్ 2023న ఉంటుందన్నారు.



అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక



7 జయశంకర్-భూపాలపల్లి, ములుగు, హనుమకొండ

మంగళవారం 25 ఏప్రిల్ 2023

కాళేశ్వరంలో చలివేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండలంలోనికాళేశ్వరం కాళేశ్వరం దేవస్థానం సిబ్బంది నాగేష్ శర్మ, మహేష్ ఆధ్వర్యంలో కాళేశ్వరం దేవస్థానం ఆవరణలో చలివేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. భక్తులకు కాళేశ్వరం దేవస్థానం చైర్మన్ లింగంపల్లి శ్రీనివాసరావు మజ్జిగ పంపిణీ చేశారు. సర్పంచ్ వెన్నపురెడ్డి వసంత మోహన్ రెడ్డి, ఎంపీటీసీ రేవెల్లి మమత నాగరాజు, ఈఓ మహేష్ , ధర్మకర్తలు సిద్ధాంతి బాను ప్రకాష్, కలికోట దేవేందర్ కుంభం పద్మ అడుప సమ్మయ్య కామెడీ రామ్ రెడ్డి దేవుడా శ్యాంసుందర్ ప్రశాంత్ రెడ్డి, సిర్ప రాజయ్య బి రాజయ్య ఇంజనీరింగ్ అధికారులు డి ఈ సాయిలు, ఏఈలు అశోక్ , రవీందర్, నాయకులు రెవెల్లి నాగరాజు పాల్గొన్నారు.

'అన్న దాతకు అండగా బీఆర్ఎస్'

నవతెలంగాణ-నడికూడ

అన్న దాతకు అండగా బీఆర్ఎస్ ఉంటుందని సర్పంచ్ బొట్ల సంధ్యరవి, గ్రామ రైతు కో ఆర్డినేటర్ ఇంగ్లీ కండెరావు అన్నారు. సోమవారం పంట నష్టపోయిన ముస్త్యాలపల్లి గ్రామ రైతులకు నష్టపరిహారం చెక్కులు అందజేశారు. ఉపసర్పంచ్ బెజ్జంకి రఘునా చారి, వార్డ్ సభ్యులు, ఏఈఓ, బిఆర్ఎస్ మండల ఆర్గనైజేషన్ సెక్రటరీ బొట్ల శ్రీనివాస్, బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు మేక మల్ల వెంకటేష్, కో ఆప్షన్ సభ్యులు తిప్పారపు వీరేశం, మేకమల్ల కృష్ణమూర్తి, బొట్ల లావణ్యరాజేందర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కాకర్ల సమ్మయ్య, దోమ మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

'నేడు బీఆర్ఎస్ ప్లీనరీ'

నవతెలంగాణ-కాజీపేట

బిఆర్ఎస్ ప్లీనరీని విజయవంతం చేయాలని గ్రేటర్ వరంగల్ కాజీపేట మండల పరిధిలోని 45, 46, 64 డివిజన్లో అధ్యక్షులు దువ్వ శ్రీకాంత్, బొల్లికొండ వినోద్ కుమార్, మెరుగు రమేష్ లు అన్నారు. ప్లీనరీని విజయవంతం చేయాలని కోరుతూ సోమవారం మడికొండలు ఏర్పాటు చేసిన సమావేశంలో వారు హాజరై మాట్లాడారు. ఈ నెల 25న వర్ధన్నపేట పట్టణ ప్రాంగణంలోనీ లక్ష్మీ గార్డెన్స్ నిర్వహించనున్న బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ స్థాయి ప్లీనరీని విజయవంతం చేయాలన్నారు. పార్టీ జాతీయస్థాయిలో తెలంగాణ మోడల్‌గా దేశమంతా సంక్షేమ అభివద్ధి ఫలాలు అందాలని, ప్రభుత్వపరంగా సంక్షేమ పథకాల ద్వారా లబ్దిపొందిన ప్రజలతో పాటు పార్టీకి చెందిన అన్ని విభాగాల నేతలను, కార్యకర్తలు భాగ స్వాములు కావాలన్నారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

ప్రగతి పత్రాలు పంపిణి...

నవతెలంగాణ-వాజేడు

ములుగు జిల్లా వాజేడు మండలం వాజేడు ఉన్నత పాఠశాల లో ప్రగతి పత్రాలు పంపిణి చేయడం జరిగింది. క్వాలిటి కో ఆర్డినేటర్ బుద్ధం సుదర్శన్ రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వరూప్ సింగ్ పాల్గొన్నారు.

అంబేద్కర్ యువజన సంఘం కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-వెంకటాపూర్

మండలంలోని నరసాపురం గ్రామంలో సోమవారం గ్రామ పెద్దల సమీక్షంలో అంబేద్కర్ యువజన సంఘం ఎన్నుకున్నట్లు తెలిపారు. అధ్యక్షునిగా మైస సురేష్, ఉపాధ్యక్షులుగా కడప నవీన్ కళ్లెపు సతీష్, కార్యనిర్వాహక అధ్యక్షులుగా ప్రశాంత్, ప్రధాన కార్యదర్శిగా సుమన్, కార్యదర్శులు, కోశాధికారిగా కపాల్, ప్రచార కార్యదర్శిగా నవీన్, క్రీడా సాంస్కృతిక విభాగ స్టాలిన్ బిక్షపతి, సతీష్ ప్రభాకర్, రాకేష్, శ్రీకాంత్‌ను ఎన్నుకున్నట్లు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత ఒకరిపై కేసు

నవతెలంగాణ-చిట్యాల

అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ను పట్టుకొని ఒకరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కృష్ణ ప్రసాద్ తెలిపారు. సోమవారం మండలంలోని గిద్ద ముత్తారం గ్రామ శివారులో పోలీసులు వాహన తనిఖీ చేపట్టారు. ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా మానేరు వాగు నుండి రేగొండ మండలానికి చెందిన పట్టం శంకర్ డ్రైవర్ కం ఓనర్‌ను అక్రమంగా ఇసుక తరలిస్తున్నాడని అదుపులోకి తీసుకొని ట్రాక్టర్లు స్వాధీన పరుచుకున్నారు. అతనిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అక్రమ ఇసుక తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

నవతెలంగాణ - నడికూడ

మండలంలోని నార్లాపూర్, చౌటుపర్తి,రాయపర్తి, రామకృష్ణపూర్ గ్రామాలలో సోమవారం నడికుడ మండల ఎంపీపీ మచ్చ అనసూర్య రవీందర్ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతులకు అందుబాటులో ఉండే విధంగా ఐకెపి కేంద్రాల ద్వారా వడ్ల కొనుగోలు చేస్తుందని తెలిపారు. జడ్పిటిసి కోడెపాక సుమలత కరుణాకర్, వైస్ ఎంపీపీ చంద కుమారస్వామి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దూరిశెట్టి చంద్రమౌళి, నడికుడ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు తిప్పర్తి సాంబశివరెడ్డి, చౌటుపర్తి సర్పంచ్ గూడెం కష్ణమూర్తి, జిల్లా రైతు కోఆర్డినేటర్ బొల్లె బిక్షపతి, నాగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

విధుల్లో చేరిన దామరకుంట సర్పంచ్ రఘువీర్

నవతెలంగాణ- కాటారం



కాటారం మండలం దామరకుంట గ్రామపంచాయతీ సర్పంచ్ బాసాని రఘువీర్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఫిబ్రవరి 13న జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా విధుల నుంచి తొలగిస్తున్నట్లు ఉత్తర్వుల్లో జారీ చేశారు. దామరకుంట గ్రామపంచాయతీ సర్పంచ్‌గా ఉన్న రఘువీర్ నిధుల దుర్వినియోగంపై వార్డ్ మెంబర్‌లు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదులపై విచారణ చేసిన జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా సంబంధిత శాఖ పంచాయతీరాజ్ ద్వారా షోకాజ్ నోటీసులు జారీ చేశారు. సర్పంచ్ సంతృప్తి కర వివరణ సమర్పించకపోవడం తో జిల్లా కలెక్టర్ బాసాని రఘువీర్‌ను చట్టం ప్రకారం సర్పంచ్ పదవి నుంచి తొలగించారు. రఘువీర్ 30 రోజుల్లో పంచాయతీ ట్రిబ్యునల్ లో సర్పంచ్ అప్పీల్ చేసుకున్నారు. హైకోర్టు ఆదేశాల మేరకు పునర్ నియమకం చేస్తూ జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా ఈనెల 19న ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో తిరిగి రఘువీర్ సోమవారం సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టారు.



నారాయణ రెడ్డి సేవలు మరువలేనివి

నవతెలంగాణ- కాజీపేట

మంతెన నారాయణరెడ్డి పార్టీ, ప్రజల కొరకు చేసిన సేవలు మరువలేనివని సీపీఐ(ఎం) కాజీపేట మండల కార్యదర్శి తొట్ల మల్లేశం యాదవ్ అన్నారు.కాజీపేట మండలం మడికొండ గ్రామం లోని మంతెన నారాయణరెడ్డి నగర్‌లో నారాయణ రెడ్డి 29వ వర్ధంతి సందర్భంగా కాలనీవాసులతో ఘనంగా వర్ధంతి కార్యక్రమం నిర్వహించి నారాయణరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మల్లేశం యాదవ్ మాట్లాడుతూ నారా యణరెడ్డి జనగామ జిల్లా గణపురం నియోజకవర్గం ఇప్పగూడెం గ్రామానికి చెందిన నాయకులు పార్టీ కోసం అహర్నిశలు కషి చేశాడన్నారు. జనగామ జిల్లాలో పార్టీ అభివద్ధికి ఎనలేని కృషి చేసి, గ్రామాన్నే సీపీఐ(ఎం) గ్రామంగా తీర్చిదిద్దారన్నారు. నారా యణరెడ్డి ఆశయ సాధన కోసం పార్టీని ముందుకు తీసుకుపోతామ న్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ నాయకులు చంటి రవి, ఎండి హాలీ, పౌలు, దశరథం, ఐద్వా మండల కార్యదర్శి లలిత కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను మోసం చేస్తున్న ప్రభుత్వాలు

- పరిశ్రమలు సాధించేంతవరకు పోరాటం

నవతెలంగాణ-కాజీపేట



హైదరాబాద్ నగరం తర్వాత అభివృద్ధి చెందుతుం దని చెబుతున్న వరంగల్ నగరం ట్రైసిటీలో భాగమైన కాజీపేట ప్రాంత ప్రజలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మోసం చేస్తున్నాయని, కాజీపేట ప్రాంతానికి రైల్వే పరంగా తీరని అన్యాయం చేస్తూ సమస్యలను పక్కదారి పట్టిస్తూ బీజేపీ, బిఆర్ఎస్ ఒకరిపై ఒకరు మాటలను కోవడం నీచమైన చర్య అని మాజీ డిసిసిబి చైర్మన్ జంగా రాఘవరెడ్డి అన్నారు. సోమవారం ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాజీపేట రైల్వే వ్యాగన్, మరమ్మత్తుల వర్క్‌షాప్ శంకుస్థా పనకై నిర్వహించిన ధర్మదీక్ష పోరాటం దీక్షలో రైల్వే ఉద్యోగస్తులు అన్ని వ్యాపార సంఘాలు, రాజకీయ పార్టీ లను ఆహ్వానించడం జరిగిందన్నారు. బిజెపి నాయకులు గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మేమే ఇస్తామని చెబుతూ దీక్షను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. మరో పక్క కేంద్ర బిజెపి నాయకులు ఇది సాధ్యం కాదని చెబుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ నాయకులు భూమి ఇచ్చామని బిజెపి నాయకులు ఇవ్వలేదని ఇలా ఒకరిపై ఒకరు విమర్శలు చేస్తూ కాలయాపన చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్ మొత్తం భూమి ఇచ్చామని చెబుతూ 150 ఎక రాలు మాత్రమే కేటాయించి ఇంకో 10 ఎకరాలు కేటా యించకుండా తాత్సారం చేస్తున్నారన్నారు. కాజీపేట ప్రజలు, వ్యాపారస్తులు రైల్వే వ్యాగన్ మరమ్మత్తుల వర్క్ షాప్ ఏర్పాటయితే ప్రాంత ప్రజలకు ఉద్యోగాలు వస్తాయనిఅన్నారు. చిన్న సన్నకారు వ్యాపారస్తులకు ఉపాధి దొరుకుతుందని అన్నారు. కాజీపేట చుట్టుపక్కల గ్రామాల అభివద్ధి చెందుతాయని అన్నారు. మద్దతు ఇవ్వడానికి వచ్చిన స్థానిక వ్యాపారస్తులు కాంగ్రెస్ నాయకులను మద్దతు తెలుపని వ్వకుండా బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు యత్నించారని అన్నారు. తెలంగాణ విభజన చట్టంలో ఇచ్చిన హామీలను రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, వ్యాగన్ ఫ్యాక్టరీ సాధించే వరకు పోరాటం ఆగదన్నారు. ధర్మదీక్ష పోరాటంలో రైల్వే ఉద్యోగస్తులు, వ్యాపార సంఘాలు, రాజకీయ పార్టీపార్టీలను ఆహ్వానించామన్నారు. కాగా నాయకులను మాట్లాడనివ్వకుండా సమస్యను పక్కదోవ పట్టించి దీక్షకు భగ్నం కలిగించారన్నారు. ప్రజలందరినీ ఏకం చేసి ప్రభుత్వాలకు తగిన బుద్ధి చెబుతామని అన్నారు.

డెస్క్ జర్నలిస్టులకు సహకరిస్తాం : గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్

నవతెలంగాణ-హనుమకొండ



డెస్క్ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తానని, వారికి పూర్తిగా సహకరిస్తామని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు అన్నారు. గ్రేటర్ ఓరుగల్లు డెస్క్ జర్నలిస్ట్స్ మ్యూచ్ వల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ పేరుతో ఏర్పాటు కాగా ఆవిర్భావ సభ గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో సోమవారం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు మాట్లాడారు. ప్రెస్ క్లబ్ ఎన్నికల్లో తమ గెలుపు కోసం కషి చేసిన డెస్క్ జర్నలిస్టులకు తమ సహకారం ఉంటుందన్నారు. ఇళ్ల స్థలాలు, స్కూల్ ఫీజులు, వాహనాలకు చలాన్లు, ఇతర విషయాలపై ప్రెస్ క్లబ్ సభ్యుల సమగ్ర సమాచారంతో దరఖాస్తుల స్వీకరణ కొనసాగుతోందని, ఈ ప్రక్రియ తర్వాత చర్చించి నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుం దని చెప్పారు. ప్రధాన కార్యదర్శి సదయ్య మాట్లాడుతూ సభ్యుల సమస్యలను పరిష్కరించే దిశగా ప్రెస్ క్లబ్ కృషి చేస్తుందని తెలిపారు. సీనియర్ జర్నలిస్టు, వరంగల్ వాయిస్ ఎడిటర్ గడ్డం కేశవమూర్తి మాట్లాడుతూ డెస్క్ జర్నలిస్టులు కొత్త సొసైటీని ఏర్పాటు చేసుకోవడంపై అభినందించారు. సొసైటీని అందరి భాగస్వామ్యంతో ఐక్యంగా కొనసాగించాలని సూచించారు. వివాద రహితు లకు సభ్యత్వాలు ఇచ్చి సొసైటీని బలోపేతం చేసుకో వాలని సూచించారు. కొత్త సొసైటీ అధ్యక్షుడిగా ఎన్నికైన చేర్ల సోమనర్సయ్య మాట్లాడుతూ చాలామంది డెస్క్ జర్నలిస్టుల అభీష్టం మేరకే కొత్త సొసైటీ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. సొసైటీని పూర్తి పారదర్శకతతో, కార్యవర్గం, సభ్యుల భాగస్వామ్యంతో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు.

డెస్క్ జర్నలిస్టుల కొత్త సొసైటీ అధ్యక్షుడిగా సోమనర్సయ్య

గ్రేటర్ ఓరుగల్లు డెస్క్ జర్నలిస్ట్స్ మ్యూచ్ వల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చేర్ల సోమనర్సయ్య, ఉపాధ్యక్షులుగా చేలిక రాజేంద్ర ప్రసాద్, లోకుల రఘుపతి, ప్రధాన కార్యదర్శిగా పల్లెబోయిన నాగ రాజు, సహాయ కార్యదర్శులుగా రాచర్ల ఓంకార్, సామల సూర్యప్రకాశ్, సీహెచ్. మురళి, కోశాధికారిగా బండి రాజు, కార్యవర్గ సభ్యులుగా కసరబోయిన మాణిక్ యాదవ్, దెంచినాల రాజు, పంబిడి దేవేందర్ రావు, వనం శ్రీకాంత్, గౌరవ సలహాదారులుగా వర్దెల్లి లింగయ్య, వేముల నాగరాజు, గడ్డం కేశవమూర్తిని ఎన్నుకున్నారు.

వర్గీకరణ సాధించడమే మన ముందున్న లక్ష్యం

- ఎంఎస్‌పీ ఉమ్మడి వరంగల్లు జిల్లా ఇన్చార్జ్ మంద కుమార్

నవతెలంగాణ-గోవిందరావుపేట



ఎస్సీ వర్గీకరణ సాధించడమే మన ముందున్న ఏకైక లక్ష్యం అని భజన సోషలిస్టు పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంద కుమార్ అన్నారు. సోమవారం మండలంలోని పసర గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి కార్యాలయంలో అత్యవసర సమావేశం ములుగు జిల్లా ఇన్చార్జి ఇరుగుపైడి అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా మంద కుమార్ హాజరై మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ సాధించడమే లక్ష్యంగా ప్రతి మాదిగ పల్లెలో దండోరా జెండా ఎగిరే మేయడమే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉద్యమాన్ని పునర్ నిర్మించాలని అన్నారు. అనంతరం రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్రి సతీష్ మాట్లాడుతూ ప్రతి ఎస్సీ విద్యార్థి పునర్నిర్మాణంలో భాగస్వామి కావాలని స్పష్టం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జన్ను రవి, నెమలి నరసయ్య, వావిలాల స్వామి, మడిపల్లి శ్యాంబాబు గజ్జల ప్రసాద్, స్టూడెంట్ ఫెడరేషన్ ములుగు జిల్లా కన్వీనర్ వాసంపల్లి చైతన్య వావిలాల సాంబశివరావు, మరాటి రవీందర్ తోకల రాంబాబు, స్టూడెంట్ ఫెడరేషన్ ములుగు జిల్లా సీనియర్ నాయకులు బలరాం, తదితరులు పాల్గొన్నారు.

ఈటల రాజేందర్ క్షమాపణ చెప్పాలి

నవతెలంగాణ-దెస్క్

గత ఎనిమిదేళ్లుగా కేసీఆర్ప్రభుత్వంపై అలుపెరుగని పోరాటం చేస్తున్న తమ నాయకుడు రేవంత్ రెడ్డిపై భాజపా నాయకుడు ఈటెల రాజేందర్ తప్పుడు ఆరోపణలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఈటల రాజేందర్ కాంగ్రెస్ పార్టీకి,రేవంత్ రెడ్డికి క్షమాపణలు చెప్పాలని మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తనుగుల సందీప్ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో సందీప్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి వంటి నిజాయతీపరుణ్ని డబ్బుతో ఎవరూ కొనలేరన్నారు.ప్రజా పోరాటాల ద్వారానే కాంగ్రెస్ విజయం సాధిస్తుందని సందీప్ తెలిపారు. తెలంగాణలో బీఆర్ఎస్, బీజేపీ పార్టీలను తరిమికొట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. రానున్న ఎన్నికల్లో రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో శ్రీశైలం,రేగుల రాజు,శీలం నరేష్,ఇమ్మడి పవన్,మడిపెల్లి రాజు,రమేష్,వల్లె చింటూ,సాయి తదితరులు పాల్గొన్నారు.

నష్టపరిహారం చెల్లించాలి : బీజేపీ

నవతెలంగాణ-రేగొండ



రెండు రోజులుగా వడగాలి వర్షంతో కురవడంతో రేగొండ మండలంలోని పలు గ్రామాల్లో చేతి కందిన వరి మొక్కజొన్న మిరప పంటలు ధ్వంసం కావడంతో సోమవారం భూపాలపల్లి బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ కీర్తి రెడ్డి మండలం లో గూడపల్లి కోడవటంచ గ్రామంలో పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కీర్తి రెడ్డి మాట్లాడుతూ వడగాలి వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు చేస్తున్న అన్యాయాన్ని ఖండించారు. నష్టపరిహారం పంపిణీ చేస్తామంటూ మాయమాటలతో మభ్యపెడుతున్న కేసిఆర్‌కు బుద్ధి చెప్పేలన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు పోలసాని తిరుపతిరావు కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు గన్ రెడ్డి లింగారెడ్డి భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు దాసరి తిరుపతి రెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు మోత్కూపల్లి బుచ్చిరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు గైని విజేందర్, కోడవటంచ గ్రామ బుత్ అధ్యక్షులు నరేంద్రుల రజనీకాంత్, రాజన్న వీరన్న, కర్ణకర్ నరేష్, రంజిత్ పాల్గొన్నారు.

అమర వీరుల స్ఫూర్తితో ఉద్యమించాలి

- ఎంసిపిఐ (యు)పోలిటి బ్యూరో సభ్యులు వల్లేపు ఉపేందర్ రెడ్డి

నవతెలంగాణ- హన్మకొండ

అమరవీరుల స్ఫూర్తితో ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమాలు చేపటా లని ఎంసిపిఐయు పోలిట్ బ్యూరో సభ్యులు వల్లేపు ఉపేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు.సోమవారం హన్మకొండ ఏకశిల పార్కులో అమరజీవి పోగుల ఆగయ్య, మద్దికాయల లక్ష్మమ్మ వర్ధంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఉపెందర్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి కమ్యూనిస్టు ఉద్యమం నుంచి నేటి వరకు, ఎర్రజెండా నీడన అమరులైన వీరులను స్మరిస్తూ వారి ఆశయ సాధనలో ముందుకు సాగుదాం అని అన్నారు. భూస్వామ్య గుండాలు, పీపుల్స్ వార్ దళాలు కక్ష్య కట్టి 1 వరంగల్ జిల్లా చార్బౌళి వద్ద హోటల్‌లో పోగుల ఆగయ్యను దారుణంగా కాల్చి చంపారని అన్నారు. అనేక పోరాటాల లో విరోచిత పాత్ర నిర్వహించి అమరత్వం పొందిన మద్దికాయల లక్ష్మక్క అనారోగ్యంతో మరణించిందన్నారు. ఈ ఏప్రిల్ 24 నుంచి అమరవీరుల, అమరజీవుల సంస్మరణ వారోత్సవాలు ఏటా మే 1 వరకు ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి ఎన్ రెడ్డి హంస రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు నీల రవిందర్, క్రర రాజిరెడ్డి పరికిరాల భూమయ్య గడ్డం నాగార్జున, పార్టీ సభ్యులు చందా యాకమ్మా గాయి రామ్మోహన్ ఖాజా పాషా, కల్యాణి,సదానందం, లావణ్య, కోమల, అనూష, శిరీష, రమ, రాజేందర్, మొగిలి, ఇందు, తదితరులు పాల్గొన్నారు.



ఇండ్ల స్థలాలు ఇప్పించాలని కలెక్టర్‌కు వినతి

నవతెలంగాణ-మహాదేవపూర్

కొన్ని సంవత్సరాలుగా వర్షాకాలంలో భారీ వర్షాల వల్ల గోదావరి ఉప్పొంగి మెడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్ బ్యాక్ వాటర్ వల్ల వరదనీరు ఇండ్లలోకి చేరుతోందని, ఆస్తినష్టం తో పాటు నిరాశ్రాయులంఅవుతున్నామని, తమకు ఇండ్ల స్థలాలు ఇప్పించాలని కుదురుపల్లి గ్రామస్తులు కోరారు. సోమవారం జిల్లా కలెక్టర్‌కు వినతపత్రం అందజేసి వారు మాట్లాడారు. కుదురుపల్లి గ్రామం గోదావరి పరివాహక ప్రాంతం అన్నారు. ముంపు గ్రామంగా ప్రభుత్వ అధికారులు ప్రకటిస్తూనే ఉన్నారే తప్ప సురక్షిత ప్రాంతానికి తరలించడం లేదన్నారు. వరద భయందోళనకు పునరావాసం కోసం తమ గ్రామ సమీపంలోన ఎత్తయినా ఎర్రమ్మల బోరు ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 108లో గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్నామన్నారు. ఆ గుడిసెలను ఫారెస్ట్ అధికారులు దౌర్జన్యంగా తొలగించాలంటూ కేసులు నమోదు చేస్తున్నారన్నారు. సర్వే నెంబర్ 108లో న ప్రభుత్వ భూమిని తమకు కేటాయించాలని వేడుకున్నారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

పంట నష్టాన్ని అంచనా వేయాలి : కాంగ్రెస్

నవతెలంగాణ - ములుగు



అకాల వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలను అధికారులు పంట నష్టాన్ని అంచనా వేసి నష్ట పోయిన ప్రతి రైతుకూ ఎకరాకు 50 వేల ఆర్థిక సాయం అందించాలి కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ కోఆర్డినేటర్ గొల్లపల్లి రాజేందర్ గౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం మల్లంపల్లి,శ్రీ నగర్ గ్రామాల్లో వడగండ్ల వాన గాలి దుమారం వలన పంట నష్టం వాటిల్లిన పంటలను కాంగ్రెస్ పార్టీ బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు గాలి దుమారనికి ములుగు నియోజక వర్గం లో వందలాది ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని అన్నారు. పంట నష్టాన్ని అంచనా వేసి ఎకరాకు రూ.,50 వేల నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్, మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఆకుతోట చంద్రమౌళి, నల్లేల భరత్ కుమార్, రాష్ట్ర ఫిషర్ మ్యాన్ గోల్కొండ రవి, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు వాకిటి రామ కష్ణ రెడ్డి,మల్లంపల్లి ఉపసర్పంచి చెరుకుపల్లి శ్రీకాంత్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు చంద రాము, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వార్డు సభ్యులు, సొసైటీ డైరెక్టర్,సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

ప్లీనరీ సమావేశానికి వేలాదిగా తరలి రావాలి

- ములుగు మండల అధ్యక్షుడు బాదం ప్రవీణ్

నవతెలంగాణ - ములుగు



బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని పార్టీ నియోజకవర్గ స్థాయి ప్రతినిధుల ప్లినరి సమావేశం నేడు నిర్వహించ తలపెట్టిన సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్ పిలుపునిచ్చారు. సోమవారం ములుగు లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం లోని అన్ని గ్రామాలలో గ్రామ శాఖల ఆధ్వర్యంలో డప్పు వాయిద్యాలతో కార్యకర్తల సంభూరాల నడుమ జెండా ఆవిష్కరణ జరగాలి అన్నారు. తదుపరి ప్రతి గ్రామం నుండి వేలాదిగా కార్యకర్తలు ములుగు పట్టణ శివారు లోని ఘట్టమ్మ ఆలయం వద్దకు చేరుకోవాలన్నారు. అక్కడనుండి జరిగే బైక్ ర్యాలీలో ప్రతి గ్రామం నుండి బైక్ తో కార్యకర్తలు పాల్గొనాలన్నారు. అక్కడనుండి నేరుగా ములుగు పట్టణం లోని లీల గార్డెన్స్ లో ములుగు జిల్లా అధ్యక్షుడు, నియోజకవర్గ ఇన్చార్జ్ కుసుమ జగదీష్ నియోజకవర్గ ప్రతినిధుల నడుమ గులాబీ జెండా ఎగరేస్తారన్నారు. అనంతరం నియోజకవర్గ స్థాయి ప్లీనరీ సమావేశంలో పలు తీర్మానాలు ప్రవేశపెట్టనున్నారన్నారు. సభకు అతిథులుగా మంత్రి, జిల్లా ఇన్చార్జి సత్యవతి రాథోడ్ , ములుగు ఆత్మ సమ్మేళనాల ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సిరెడ్డి పాల్గొంటారనీ తెలిపారు. అందరూ పెద్దఎత్తున మండలానికి 400 మందితో హాజరై విజయవంతం చేయాలని కోరారు.



నాట్య, నృత్య కళాకారులకు పుట్టినిల్లు ఓరుగల్లు

- ఘనంగా మయూరి 16వ వార్షికోత్సవం

నవతెలంగాణ- హన్మకొండ

తెలుగు రాష్ట్రాల్లోని అన్ని జిల్లాల్లో కెల్లా వరంగల్ ఉమ్మడి జిల్లా నాట్య, నత్య కళా రంగంలో అనేకమంది కళాకారులతో విరాజిల్లుతూ ప్రథమ స్థానంలో ఉందని కూచిపూడికి చెందిన లివింగ్ లెజెండ్ ఆఫ్ కూచిపూడి నాట్యాచార్యులు వేదాంతం రాధే శ్యామ్ అన్నారు. సోమవారం హనుమకొండ లోని మయూరి నాట్య కళాక్షేత్రం 16వ వార్షికోత్సవ వేడుకలను కళాక్షేత్రం వ్యవస్థాపకులు కుండే అరుణ్ కుమార్ అధ్యక్షతన జరిగింది. చక్రవర్తి హాస్పిటల్స్ ఎండి, ప్రముఖ వైద్యులు తరుణ్ రెడ్డి, డాక్టర్ ఏ చంద్రిక రెడ్డి హాజరై జ్యోతి వెలిగించి ప్రారం భించారు. ఈ సందర్భంగా రాధే శ్యామ్ మాట్లాడుతూ మూడున్నర దశాబ్దా లుగా వరంగల్ లో కూచిపూడి నృత్య రంగంలో వందలాది కళాకారులు ఎదిగి జాతీయస్థాయిలో గొప్ప పేరు ప్రఖ్యాతలు సాధించారని అన్నారు. వరంగల్ ను కళల నగరంగా సార్థకం చేయడానికి కృషి చేస్తున్న మయూరి సంస్థ నిర్వా హకులు అరుణ రాజ్‌కుమార్‌ను అభినందించారు. ప్రముఖ సంగీత విద్వాం సులు ఆచార్య టి తిరుపతయ్య మాట్లాడుతూ విద్యార్థులను కలల పట్ల ప్రోత్స హిస్తున్న తల్లిదండ్రులను అభినందించారు. అర్చక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు గంగు ఉపేంద్ర శర్మ మాట్లాడుతూ.. ప్రతిభావంతులైన కళాకారులకు అవకా శాలు ఇస్తున్న మయూరి సంస్థను అభినందించారు. వేయి స్తంభాల ఆలయంలో జరిగే వేడుకల్లో విద్యార్థులకు అవకాశం కల్పించామని అన్నారు. ఈ సమావేశంలో ప్రముఖ సినీ రంగస్థల నటుడు బూర విద్యాసాగర్ గౌడ్, జాతీయ వ్యాఖ్యాత సయ్యద్ మగ్దుం, తిరునగరి నరేందర్ పెరుమాండ్ల వెంకటేశ్వర్లు లయన్ పద్మజాదేవి రోజరీ కరస్పాండెంట్ అల్లం సునీల్ రెడ్డి ప్రముఖ చార్టెడ్ రఘువీర్, తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ పిఆర్ఓగా ఆదిత్య సాయి

నవతెలంగాణ- హన్మకొండ




ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ పిఆర్ఓ గా హనుమకొండ న్యూ శాయంపేటకు చెందిన యువ న్యాయవాది ఆదిత్య సాయి ఎంపిక అయ్యాడు. ఈ సందర్భంగా ఆదిత్య సాయి మాట్లాడుతూ చట్టంపై అవగాహన ప్రజాస్వామ్య పరిరక్షణ, ఇంటింటికి రాజ్యాంగం పంపిణీ చేయడం, ఓటు విలువను ప్రతి ఒక్కరికి తెలియజేయడం కోసం అనేక సెమినార్లను నెలకొల్పడం, అభాగ్యులకు అనాథలకు దిక్కులేని వారికి న్యాయ సహాయం కోసం వేచి చూస్తున్న ప్రతి ఒక్కరికి రాజ్యాంగఫలాలను అందించడమే తమ లక్ష్యం అన్నారు. హైదరాబాదులో జరిగిన ఈ సమావేశంలో సార్క్ నేషన్స్ ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ నేషనల్ ప్రెసిడెంట్ హైకోర్టు న్యాయవాది హాజరై మాట్లాడుతూ వరంగల్ జిల్లా హంటర్ రోడ్డు ప్రాంతానికి చెందిన యువ న్యాయవాది సామాజిక స్పృహ గల బహుముఖ ప్రజ్ఞాశాలి కొల్లూరి ఆదిత్య సాయిని సార్క్ నేషన్ ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ అసోసి యేషన్ తెలంగాణ రాష్ట్ర పబ్లిక్యులేషన్ ఆఫీసర్ పీఆర్ఓగా నియమించి నందుకు సంతోషిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ చీర భరత్ కుమార్, తెలంగాణ కన్వీనర్ రాజేందర్, రీజనల్ చైర్మన్ కొంగర అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత సమాజం నిర్మించాలి

- ప్రేరణ ఫౌండేషన్ అధ్యక్షులు పెండ్లి ఉపేందర్‌రెడ్డి

నవతెలంగాణ- హనుమకొండ



ప్లాస్టిక్ రహిత సమాజం నిర్మించడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ప్రేరణ ఫౌండేషన్ అధ్యక్షులు పెండ్లి ఉపేందర్‌రెడ్డి అన్నారు. సోమ వారం హనుమకొండ మచిలీ బజార్లో ఏకశిలా మహిళ పొదుపు సమాఖ్య పొదుపు సంఘాల సమావేశంలో పంచ ధరిత్రి భూమాత వారోత్సవాలు సామాజిక అంశాల పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రేరణ ఫౌండేషన్ తరపున పెండ్లి ఉపేందర్ రెడ్డి, కుసుమ కవిత, కొండ్రెడ్డి మల్లారెడ్డి హాజరై పర్యావరణ కాలుష్యం, ప్లాస్టిక్ రహిత సమాజం, తదితర విష యాలపై అవగాహన కల్పించారు. అన్ని ప్రభుత్వ కార్యక్రమాలకు. చెట్లు నాటడం, పర్యావరణం, ఆరోగ్యం, విద్య, హరిత హారం, కంటి వెలుగు, ప్రభుత్వ కార్యక్ర మాలు ముందుండి విజయవంతం చేయడంలో పొదుపు సంఘాల పాత్ర కీలకమైనది అన్నారు. ప్రేరణ ఫౌండేషన్ సభ్యులు, కాకతీయ మహిళా చైతన్య సంఘాన్ని అభినందించారు. మల్లారెడ్డి మాట్లాడుతూ... కుటుంబీకులు, బంధువులతో ఐక్యంగా ఉండాలన్నారు. తల్లిదండ్రులను తప్పక పోషించా లన్నారు. అనంతరం అవయవదానంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మెప్మా కోఆర్డినేటర్ ఈ నాగరాజు సీఈవో , సఫియాస్ సుల్తానా, సీఈవో మెప్మా జీ డబ్ల్యుఎంసి, జ్యోతి పాల్గొన్నారు.

జేపీఎస్‌లను రెగ్యులరైజ్ చేయాలి

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండల కేంద్రమైన తాడిచెర్ల లో సోమవారం జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సమావేశమై మాట్లాడారు జూనియర్ పంచాయితీ కార్యదర్శు లుగా విధులు చేస్తున్న వారందరినీ వెంటనే రెగ్యులర్ చేయాలి కోరారు. మండలంలో ఓపిఎస్ గా విధులు నిర్వహిస్తున్న వారిని జేపీఎస్ గా మార్చాలని డిమాండ్ చేశారు. జూనియర్ పంచాయితీ కార్యదర్శుల రెగ్యులరైజేషన్ గురించి విన్నవిస్తూ సీఎం కేసీఆర్ కు పోస్ట్ కార్డులు పోస్ట్ చేయడం జరిగిందిన్నారు.నేటి నుండి డిఎస్ఆర్ అప్ బహిష్కరణలో భాగంగా ప్రతి ఒక్కరూ డిఎస్ఆర్ అప్ ను ఆన్ ఇనిస్టాల్ చేయటం జరిగిందన్నారు. అదేవిధంగా 28 వ తేదీ నుండి సమ్మెకు వెళ్తున్నందున దానికి సన్నద్ధం కొరకై మండల స్థాయి సమావేశం ఏర్పాటు చేసుకుని, అందరూ ఏకగ్రీవంగా సమ్మెకు సమ్మతి తెలుపుతూ తీర్మానాలు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మండలంలోని జూనియర్, ఒపిఎస్ కార్యదర్శులు పాల్గొన్నారు.

'గణిత శాస్త్రం అతి పురాతనమైనది'

నవతెలంగాణ-కాజీపేట



గణితశాస్త్రం అతి పురాతనమైనదని గణితంలో భారతీయులు అగ్రగామిగా ఉన్నారని రిటైర్డ్ ఐఏఎస్ డాక్టర్ ఎస్ కె జోషి అన్నారు. పొందాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో మ్యాథమెటిషన్ ఆఫ్ ద ఇయర్ అవార్డు ప్రధాన ఉత్సవ కార్యక్రమాన్ని జాతీయ సాంకేతిక విద్యాలయం నిట్ వరంగల్ అంబేద్కర్ లర్నింగ్ సెంటర్‌లో సోమవారం నిర్వహించిన కార్యక్రమంను జోషి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం పొన్నాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఖరగపూర్ ఐఐటి,మ్యాథమెటిక్స్ ప్రొఫెసర్ జీపి రాజశేఖర్ కి మ్యాథమెటిషన్ అఫ్ ది ఇయర్ 2023 అవార్డు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా జోషి మాట్లాడుతూ గణితం లేకుండా ఇతర శాఖల ఉనికిని ఆలోచించలే మన్నారు. ఆధునిక మానవుడు సాధించిన అన్ని శాస్త్రీయ సాంకే తిక పురోగతి అత్యధికంగా గణితంపై ఆధారపడి ఉందన్నారు. మానసిక నైపుణ్యాలను చెక్కుచెదరకుండా ఉంచడమే నిజమైన గణితం అన్నారు. పొన్నాల ఫౌండేషన్ చైర్మన్, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య మాట్లాడుతూ గణితం సర్వయంతర్యామని, దాదాపు అన్ని శాస్త్రాలు గణితంతో ముడిపడి ఉంటదన్నారు. మ్యూజిక్ రాగం తాళం లోను గణితం ఉందని గుర్తు చేసారు. ప్రతిభ ఎవరికీ వారసత్వంగ రాదని కష్టపడి జ్ఞానాన్ని పెంచుకోవాలన్నారు. గణితం మీద మక్కువతో నాసా పలు సంస్థలలో తాను పని చేశానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఐటి డైరెక్టర్ ఎన్ వి రమణ రావు, రిజిస్ట్రార్ ఎస్ గోవర్ధన్ రావు, డీన్ వైఎస్ రెడ్డి, రాగ సుధా , పొన్నాల ఫౌండేషన్ సభ్యులు పొన్నాల అరుంధతి, పొన్నాల సుభోదన, ఈవి శ్రీనివాస్ రావు, రిటైర్డ్ ప్రొఫెసర్ పాండు రంగారావు తదితరులు పాల్గొన్నారు.